RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

12 మార్చ్ 2025 బుధవారం | హైదరాబాద్ | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:20 | సంచిక:241



# మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత: మంత్రి శ్రీధర్ బాబు

## రూ. 41.19 కోట్ల విలువ గల వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి శ్రీధర్ బాబు

**ఉప్పల్ ప్రజాబలం ప్రతినిధి:** హైదరాబాద్, మార్చి 11: మౌలిక వసతుల కల్పనకు ప్రజాపాలన ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. మంగళవారం ఎల్బీనగర్ జోన్ ఉప్పల్ సర్కిల్ లో రూ. 4119. లక్షల విలువ గల వివిధ అభివృద్ధి పనులకు ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డిలతో కలిసి మంత్రి శ్రీధర్ బాబు శంకుస్థాపన చేశారు.





రామంతపూర్ వార్డు ఇందిరా నగర్ మెట్ల గల్లి లో రూ. 88.80 లక్షల వ్యయంతో చేపట్టనున్న సివరేజ్, సి సి రోడ్డు పనులకు, కోటి రూపాయల వ్యయంతో రామంతపూర్ రజక సేవా సంఘం, అంబేద్కర్ సేవా సంఘం మొదటి అంతస్తు భవన నిర్మాణ పనులకు, బాలకృష్ణ నగర్, కె.టి.ఆర్ నగర్ లలో కోటి 20 లక్షల వ్యయంతో450/300 దయా సీవరేజ్ పైప్ లైన్ నిర్మాణ పనులకు, ఉప్పల్ భగాయత్ ఫేస్ 1 లో నీటి సరఫరా వ్యవస్థ, సీవరేజ్ సిస్టం పటిష్టత, మౌలిక వసతుల అభివృద్ధికి రూ. 25.43 కోట్ల వ్యయంతో చేపట్టనున్నపనులకు శంకుస్థాపన చేశారు.




రూ. 6.26 కోట్ల వ్యయంతో సూర్య నగర్, శ్రీరామ కాలనీ, లక్ష్మారెడ్డి కాలనీ, శేష సాయి నగర్, సౌత్ స్వరూప్ నగర్, స్వరూప్ నగర్, సత్య నగర్, టి.వి కాలనీ లలోసిసి రోడ్డు, రిటైనింగ్‌వాల్ నిర్మాణ పనులకు, ఉప్పల్ సర్కిల్ భరత్ నగర్ రామాలయం కాలనీ వద్ద రూ.1.52 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న సీవరేజ్ రీమోడలింగ్, స్ట్రామ్ వాటర్ డ్రైన్, సి సి రోడ్డు పనులకు, ఉప్పల్ సర్కిల్ డివిజన్ 14 లోని పద్మావతి కాలనీ, ఆనంద్ నగర్, సౌత్ స్వరూప్ నగర్, 7హిల్స్ కాలనీ, వెంకటేశ్వర కాలనీలో రూ. 4.88 కోట్ల వ్యయంతో ప్రస్తుత సీవరేజ్ లైన్లను రీమోడలింగ్ చేసేందుకు మంత్రి శ్రీధర్ బాబు శంకుస్థాపన లు చేశారు.



ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ఉప్పల్ - నారపల్లిఫ్లైఓవర్ పనులు త్వరితగతిన పూర్తి చేస్తామని, ఉప్పల్ నుండి ఘట్కేసర్ వరకు కొత్తగా ఐటీ కారిడార్ ఏర్పాటు చేస్తామని, హైదరాబాద్ నలుమూలలా మెట్రో రైలు, తీసుకువస్తామని, కాలుష్యం లేని బస్సులనుతీసుకువస్తామని మంత్రి తెలిపారు. మూసీ నది ప్రక్షాళన చేయడంతో పాటు మూసీ పరివాహక ప్రాంత ప్రజల సమస్యలు తీరుస్తామన్నారు. దేశంలో ఎక్కడాలేనివిధంగా యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ని ఏర్పాటు చేస్తున్నామని మంత్రి తెలిపారు.

ఈ కార్యక్రమంలో మేడ్చల్-మల్కాజ్ గిరి జిల్లా కలెక్టర్‌గౌతం పొత్రు, ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్, స్థానిక కార్పొరేటర్లు రజిత, బండారు శ్రీవాణి, బొంతు శ్రీదేవి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచే అసెంబ్లీ



## 17న లేదా 19న బడ్జెట్

### హైదరాబాద్ తొలిరోజు ఉభయ సభలనుద్దేశించి గవర్నర్ స్పీచ్

### 14న హోలీ హాలిడే 17న లేదా 19న బడ్జెట్

### సభ ముందుకు రానున్న 42% బీసీ రిజర్వేషన్ల బిల్లులు, ఎస్సీ వర్గీకరణ బిల్లు

**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు నేటినుంచి మొదలు కానున్నాయి. 2025-26 ఆర్థిక సంవత్సరం బడ్జెట్తో పాటు కీలక బిల్లులను ప్రభుత్వం ప్రవేశ పెట్టనుంది. బీసీల 42 శాతం రిజర్వేషన్ల బిల్లులు, ఎస్సీ వర్గీకరణ బిల్లుకు సభ ఆమోదం తీసుకోనున్నారు. నేడు తొలి రోజు ఉభయ సభలను ఉద్దేశించి..గవర్నర్ ప్రసంగం ఉంటుంది. గవర్నర్ ప్రసంగం పై మరుసటిరోజు ధన్యవాద తీర్మానం ఉంటుంది. 14న హోలీ కావడంతో సభ జరగదు. ఒకవేళ ధన్యవాద తీర్మానం చర్చ కౌన్సిల్లో పూర్తి కాకపోతే 15న కూడా దానిపై చర్చించే చాన్స్ ఉంది. 17న ఎస్సీ వర్గీకరణ బిల్లుపై, 18న బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లులపై అసెంబ్లీలో చర్చించి ఆమోదం తీసుకుంటారని సమాచారం. ఈ నెల 19న రాష్ట్ర బడ్జెట్ను ప్రవేశపె ట్టనున్నట్లు తెలుస్తున్నది. ఆ తర్వాత పద్దులపై చర్చించనున్నారు. నెలఖారు వరకు బడ్జెట్ సమావేశాలు కొనసాగించనున్నట్లు సమాచారం. ఒకవేళ రాష్ట్ర బడ్జెట్ను 17న పెడితే చివరలో బీసీ రిజర్వేషన్, ఎస్సీ వర్గీకరణ బిల్లులు పెట్టే అవకాశం ఉంటుంది. బీఏసీ సమావేశంలో చర్చించిన తరువాత సభ నిర్వహించే రోజులపై పూర్తి క్లారిటీ రానుంది.

**బీసీ, ఎస్సీ ఎజెండాతో ప్రభుత్వం ప్రజా సమస్యలపై ప్రతిపక్షాలు**

బడ్జెట్ సమావేశాలు ఈసారి గరం గరంగా సాగనున్నట్లు తెలుస్తున్నది. మాజీ సీఎం, ప్రధాన ప్రతిపక్ష నేత కేసీఆర్ కూడా సభకు హాజరవుతానని సంకేతాలు పంపించారు. దీంతో మొత్తం బడ్జెట్ సమావేశాలు పూర్తయ్యే వరకు రోజూ ఆయన వస్తారా లేక ఒకటి, రెండు రోజులు మాత్రమే వస్తారా? అనేదానిపై క్లారిటీ లేదు. ప్రతిష్టాత్మకమైన 42శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లులతో పాటు ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించనుండటంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికతో సభలో వ్యవహరించ`నున్న ట్లు తెలుస్తున్నది. ఇందుకోసం గత ప్రభుత్వం పదేండ్లలో బీసీలు, ఎస్సీలకు ఏం చేసిందనే దానిపై బీఆర్ఎస్ ను ఎండగట్టనుంది. దేశవ్యాప్తంగా కులగణన చేసి బీసీలకు తగిన విధంగా రిజర్వేషన్లు కల్పించాలని బీజేపీ ని కార్నర్ చేయనుంది.సాగు, తాగునీటితో పాటు రుణమాఫీ, రైతు భరోసా, గురుకులాలు, గ్యారంటీలఅమలుపైఅధికారపక్షాన్ని ప్రతిపక్షాలు ఇరుకున పెట్టేందుకు సిద్ధమవుతున్నాయి.

**అన్ని ప్రశ్నలకు అధికారులు పూర్తి సమాధానాలు పంపాలి: సీఎస్**

అసెంబ్లీ, కౌన్సిల్ సమావేశాలకు సంబంధించి ఉన్నతాధికారులతో సీఎస్ శాంతికుమారి సమీక్ష నిర్వహించారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు లేవనెత్తిన అన్ని ప్రశ్నలకు త్వరితగతిన పూర్తి సమాచారంతో సమాధానాలు పంపాలని అసెంబ్లీ అధికారులతో సమన్వయం చేసుకోవాలని ఆఫీసర్లకు ఆమె సూచించారు. బడ్జెట్ సెషన్‌లో సరైన సమాచారం అందించేందుకు సంబంధిత కార్యదర్శులు తప్పనిసరిగా హాజరుకావాలని, శాఖల వారీగా నోడల్ అధికారులను కూడా నియమించు కోవాలన్నారు. తదుపరి రోజుల్లో వివిధ శాఖల డిమాండ్లపై చర్చ జరగనున్నందున, వివిధ శాఖల వారీగా పూర్తి వివరాలతో అధికారులు సన్నద్ధం కావాలని సీఎస్ స్పష్టంచేశారు.

# పాకిస్థాన్‌లో మరోసారి చెలరేగిపోయిన ఉగ్రవాదులు

## జాఫర్ ఎక్స్‌ప్రెస్ రైలును హైజాక్

## ముందుగా ట్రాక్‌ను పేల్చేసిన ఉగ్రవాదులు..ఆ తర్వాత రైలుపై కాల్పులు

## ఈ దాడిలో ఆరుగురు మిలిటరీ సిబ్బంది మృతి




బలోచిస్థాన్ మార్చి 11 పాకిస్థాన్‌లో ఉగ్రవాదులు మరోసారి చెలరేగిపోయారు. బలోచిస్థాన్‌లోని క్వెట్టా నుంచి ఖైబర్ పఖ్తుంఖ్వాలోని పెషావర్‌కి వెళ్తున్న జాఫర్ ఎక్స్‌ప్రెస్ రైలును హైజాక్ చేశారు. హైజాక్ చేసిన సమయంలో రైలులో 400 మంది ప్రయాణికులు ఉన్నారు. ఈ దాడికి వేర్పాటువాద సంస్థ బలోచ్ లిబరేషన్ ఆర్మీ(బిఎల్ఎ) బాధ్యత తీసుకుంది.ముందుగా ట్రాక్‌ను పేల్చేసిన ఉగ్రవాదులు ఆ తర్వాత రైలుపై కాల్పులు జరిపారు. ఈ దాడిలో ఆరుగురు మిలిటరీ సిబ్బంది ప్రాణాలు కోల్పోయినట్లు బిఎల్ఎ వెల్లడించింది. ఆ తర్వాత రైలును తమ నియంత్రణలోకి తీసుకుంది. ప్రయాణికులతో పాటు కొందరు భద్రతా సిబ్బంది కూడా రైలులో ఉగ్రవాదుల చెరలో బందీలుగా ఉన్నారు. ఎలాంటి మిలిటరీ ఆపరేషన్‌కు ప్రయత్నించినా.. అందరిని చంపేస్తామని ఉగ్రవాదులు హెచ్చరించారు. సహాయక, భద్రతా సిబ్బంది ఘటనాస్థలికి చేరుకున్నారు. ఈ ఘటనకు సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

# వైరా నియోజకవర్గానికి కోటా కంటే ఎక్కువ ఇళ్ళు మంత్రి పొంగులేటి



**ఖమ్మం వైరా మార్చి 11 (ప్రజాబలం బ్యూరో)** రాష్ట్ర వ్యాప్తంగా ఒక్కో నియోజక వర్గానికి 3,500 చొప్పున ఇందిరమ్మ ఇళ్లు ఇస్తే స్థానిక ఎమ్మెల్యే రాందాస్ నాయక్ విజ్ఞప్తి మేరకు గిరిజనులు ఎక్కువగా ఉన్న ఈ నియోజక వర్గానికి కోటా కంటే ఎక్కువ ఇళ్లు ఇస్తానని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. వైరా నియోజకవర్గ పర్యటనలో భాగంగా స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్, కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో అనంతరం పుణ్యపురం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లకు మంగళవారం స్థానిక ఎమ్మెల్యే రాందాస్ నాయక్ తో కలిసి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయా కార్యక్రమాలను ఉద్దేశించి మంత్రి పొంగులేటి మాట్లాడుతూ గత ప్రభుత్వం చేసిన అప్పులను ప్రతి నెలా రూ.6,500కోట్లు చొప్పున చెల్లిస్తూనే రాష్ట్ర ప్రజలకు కావాల్సిన అన్ని మౌలిక అవసరాలను తీరుస్తున్నామన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ కాస్త ఆలస్యమైనా నెరవేరుస్తూ వస్తున్నామన్నారు. ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు, పేద మధ్య తరగతి కుటుంబాలకు ఉచిత విద్యుత్, రైతు భరోసా, రైతు రుణమాఫీతో పాటు దేశ చరిత్రలో ఒకే ఏడాదిలో 56వేల ఉద్యోగాలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ దేనన్నారు. ఈ వారం చివరిలోగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని నియోజకవర్గ గ్రామాల్లోని అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చే ప్రక్రియ పూర్తి చేస్తామని తెలిపారు. ఎవరూ అధైర్యపడొద్దని రాబోయే మూడు, నాలుగేళ్లల్లో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పేదలందరికీ ఇళ్లు ఇస్తామని హామీ ఇచ్చారు.



ఈ కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, సీపీ సునీల్ దత్ రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరు బ్రహ్మయ్య, రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, సూతగాని జైపాల్ గుమ్మా రోశయ్య, సీతారాములు నర్సిరెడ్డి, గోసు మధు, వెంకట కృష్ణ తదితరులు పాల్గొన్నారు

ప్రజాబలం

12 మార్చ్ 2025 బుధవారం

# అమరావతి నిర్మాణానికి 64,721 కోట్లు

## మూడేళ్లలో రాజధాని నిర్మాణం పూర్తి

## మంత్రి నారాయణ

అమరావతి..అమరావతి నిర్మాణానికి 64,721 కోట్లు ఖర్చవుతుందని మంత్రి నారాయణ ప్రకటించారు...మూడేళ్లలో రాజధాని నిర్మాణం పూర్తి చేస్తామని స్పష్టం చేసారు...అమరావతి నిర్మాణానికి 30 వేల ఎకరాలు కావాలని అసెంబ్లీ సాక్షిగా చెప్పిన మాజీ సీఎం జగన్....ఆ తర్వాత ప్లేట్ ఫిరాయించారని ఎద్దేవా చేసారు..రాజధాని నిర్మాణం కోసం బహుళ పక్ష ఏజెన్సీలు,భూములు అమ్మడం,లీజుల ద్వారా నిధులు సేకరిస్తామన్నారు...అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల్లో బీజేపీ ఎమ్మెల్యే సుజనా చౌదరి అడిగిన ప్రశ్నకు మంత్రి నారాయణ సమాధానమిచ్చారు.

అమరావతి గవర్నమెంట్ కాంప్లెక్స్(ఏజీసీ)లో ఇళ్లు,భవన నిర్మాణాలు,ట్రంక్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్,ఎల్పీఎస్ మౌళిక సదుపాయాల అభివృద్ధి కోసం 64,721.48 కోట్లు ఖర్చవుతుందన్నారు మంత్రి..ఈ నిధులను వివిధ రూపాల్లో సేకరించి అమరావతి నిర్మాణం చేపడుతున్నాం.బహుళ పక్ష ఏజెన్సీలు,బ్యాంకుల నుండి లోన్ లు,కేంద్ర ప్రభుత్వం నుండి గ్రాంటులను పొందడం ద్వారా నిధుల సేకరిస్తున్నాం...రైతులకు అభివృద్ధి చేసిన ప్లాట్లను దశల వారీగా మూడేళ్లలో అప్పగించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది.2019-24 మధ్య విధానపరమైన అనిశ్చితుల కారణంగా ఈ ప్రక్రియలో జాప్యం జరిగిందన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు గారి మీద నమ్మకంతో 58 రోజుల్లోనే 34 వేల ఎకరాలు రైతులు ప్రభుత్వానికి ఇచ్చారని...ప్రపంచంలోనే టాప్ 5 రాజధానిగా అమరావతి ఉండాలని ముఖ్యమంత్రి గారు ఈ ప్రాజెక్ట్ డిజైన్ చేసారని చెప్పారు.రాజధాని నిర్మాణానికి అయ్యే ఖర్చుఏలో ప్రపంచ బ్యాంకు,ఏడీబీ కలిసి 13,400 కోట్లు రుణం ఇస్తున్నాయని చెప్పారు.ఐఈచి బ్యాంకు 5 వేల కోట్లు లోన్ ఇస్తుంది...హడ్కో నుంచి 11000 కోట్లు రుణం రెండు మూడు రోజుల్లో వస్తుంది..కేంద్రం గ్రాంట్ కింద మరో 1560 కోట్లు ఇస్తుంది.అమరావతి లోపల భూములు అమ్మడం,లీజు ద్వారా అలాగే జాతీయ,అంతర్జాతీయ మార్కెట్ లో తక్కువ వడ్డీకి లోన్ తీసుకోవడం ద్వారా మిగిలిన నిధులు సమీకరిస్తామని మంత్రి నారాయణ అసెంబ్లీలో తెలిపారు....

అమరావతిలో 106 ప్రభుత్వ,ప్రభుత్వేతర రంగ సంస్థలు తమ కార్యాలయాలు ఏర్పాటుచేసేందుకు సిద్దంగా ఉన్నాయన్నారు.

టెండర్ల ప్రక్రియ పూర్తయి పనులు ప్రారంభించేందుకు లెటర్ ఆఫ్ అగ్రిమెంట్ లు ఇచ్చేందుకు అథారిటీ అనుమతి తీసుకుంటున్నట్లు మంత్రి నారాయణ చెప్పారు.అమరావతిలో ట్రంక్ రోడ్లు(మెయిన్ రోడ్లు) 165 అడుగులు,185 అడుగులతో రెండేళ్లలో పూర్తి చేస్తాం...ఎల్పీఎస్ రోడ్లు మూడేళ్లలో పూర్తి చేస్తాం.సగానికి పైగా నిర్మాణం జరిగిన అధికారుల భవనాలు ఏడాదిన్నరలో...మిగతావి రెండేళ్లు ,,అసెంబ్లీ,సెక్రటేరియట్,హైకోర్టు నిర్మాణాలను మూడేళ్లలో పూర్తి చేస్తామని మంత్రి నారాయణ చెప్పారు..2014-19 మధ్యలో అమరావతిలో 131 సంస్థలకు 1277 ఎకరాలు కేటాయించగా....గత ఐదేళ్లలో జరిగిన పరిణామాలతో కొన్ని సంస్థలు వెనక్కి వెళ్లిపోయాయని అన్నారు.గతంలో కేటాయించిన మొత్తం 31 సంస్థలకు 629.3 ఎకరాలు కొనసాగిస్తుండగా...రెండు సంస్థలకు 5.5 ఎకరాలు వేరొక ప్రాంతాల్లో కేటాయిస్తున్నామన్నారు...మరో 16 సంస్థలకు గతంలో చేసిన కేటాయింపుల్లో మార్పులు చేయడంతో పాటు వేరొక చోట 48.74 ఎకరాలు కేటాయించామన్నారు...మరోవైపు 13 సంస్థలకు 177.24 ఎకరాలు గతంలో చేసిన కేటాయింపులు రద్దు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు...మొత్తంగా 683.6 ఎకరాలను వివిధ సంస్థలకు కేటాయిస్తూ ఈనెల 10న జరిగిన కేబినెట్ సబ్ కమిటీ భేటీలో నిర్ణయం తీసుకున్నామన్నారు మంత్రి నారాయణ..

అమరావతి నిర్మాణానికి 30 వేల ఎకరాలు కావాలని జగన్ గారు ఇదే అసెంబ్లీ సాక్షిగా చెప్పారు.కానీ ప్రభుత్వం మారగానే ప్లేటు ఫిరాయించి మూడు ముక్కలాట ఆడి ఎక్కడా రాజధాని చేయలేదు.గత ఐదేళ్లలో రాజధాని కి భూములిచ్చిన రైతులను నానా ఇబ్బందులు పెట్టారు.శాడిజంతో కక్ష సాధింపుతో ఆర్ - 5 జోన్ చేసి 50 వేల మందికి ఒక సెంట్ భూమి ఇచ్చారు.వారికి కూడా ప్రత్యామ్నాయాలు ఆలోచిస్తున్నాం..వేరొక చోట స్థలం కేటాయించి అమరావతి భూములను రాజధాని కోసం తీసుకుంటామన్నారు.

# నయా ఉదారవాదంలో వృద్ధిరేటు?

నయా ఉదారవాద విధానాల అమలుకు పూర్వ కాలంలో వ్యవసాయ రంగంలో ఉత్పత్తి అభివృద్ధి రేటు ఎంత ఉండేదో అంతకన్నా ఎక్కువ అభివృద్ధి రేటు నయా ఉదారవాద కాలంలో సాధించడం జరిగిందని ఎవరూ చెప్పుకోలేరు. అప్పటికన్నా ఎంతో కొంత తగ్గిందే తప్ప పెరిగింది ఏమీ లేదు. కాని మరోవైపు జిడిపి వృద్ధి రేటు మాత్రం గణనీయంగా పెరిగినట్టు అంచనాలు ఉన్నాయి. కొంతమంది ఆర్థికవేత్తలు ఈ జిడిపి వృద్ధిరేటును ఉన్నదానికన్నా ఎక్కువగా పెంచి చూపించారని వాదిస్తున్నారు. ఏదేమైనా, అంతకు పూర్వపు కాలంలో కన్నా నయా ఉదారవాద కాలంలో జిడిపి వృద్ధిరేటు ఎక్కుగానే ఉందని అంగీకరిద్దాం. 1990 కన్నా ముందు కాలంలో ఆహారధాన్యాల ధరలు నిరంతరం పెరుగుతూ వుండేవి. వాటిని అదుపు చేయడానికి ధరలను నియంత్రించే చర్యలు తీసుకుంటూ వుండేవారు. అంటే ఆ కాలంలో ఆహారధాన్యాల ఉత్పత్తి కన్నా వాటికి డిమాండ్ ఎక్కువగా ఉండేదన్నమాట. కాని నయా ఉదారవాద కాలంలో ప్రభుత్వం ప్రతీ ఏడాదీ ఆహారధాన్యాల అదనపు నిల్వలను ఏ విధంగా నిర్వహించాలి అన్న సమస్యను ఎదుర్కొంటూ వస్తోంది. పౌర సరఫరాల వ్యవస్థ ద్వారా పంపిణీ చేసిన ఆహార ధాన్యాల కన్నా ఎక్కువగా ధాన్య సేకరణ జరుగుతూ వస్తోంది. పైగా ఇండియా ఆహారధాన్యాలను ఎగుమతి కూడా చేస్తోంది. 2023-24లో 1040 కోట్ల డాలర్ల విలువైన బియ్యాన్ని ఎగుమతి చేసింది. ఒకవైపు తలసరి ఆదాయాలు వృద్ధి చెందుతూంటే మరోవైపు ఆహారధాన్యాల వినియోగం తగ్గిపోవడాన్ని ఏ విధంగా అర్థం చేసుకోవాలి? నయా ఉదారవాద సమర్థకులకు ఈ ధోరణి పెద్దగా ఆశ్చర్యం కలిగించదు. ప్రజల ఆర్థిక స్థితిగతులు మెరుగుపడినా, అలా పెరిగిన ఆదాయాన్నంతటినీ ఆహారం కోసమే ఖర్చు చేయరు. కనుక వారి ఆదాయాలతో పోల్చితే ఆహారం కోసం చేసే ఖర్చు శాతం తగ్గుతుంది అని వారు వివరిస్తారు. ఆహార ధాన్యాల మార్కెట్‌లో మిగులు ఉండడం అంటేనే నయా ఉదారవాద వ్యవస్థలో అన్ని తరగతుల ప్రజలూ మెరుగైన జీవితాలను గడుపుతున్నట్టు లెక్క అని వారంటారు. వాళ్ళు చెప్పే ఈ వాదనకి వాస్తవాలకి ఏ మాత్రమూ సంబంధం లేదు. ఆదాయాలు పెరిగినప్పుడు అందులో ఆహారం కోసం చేసే ఖర్చు శాతం తగ్గవచ్చు కాని ప్రజలు స్వీకరించే ఆహారం పరిమాణం తగ్గిపోదు కదా? ప్రాసెస్డ్ ఫుడ్‌ను, మాంసాహారాన్ని (కోళ్ళకు, పశువులకు పెట్టే మేతతో కలుపుకుని) కూడా పరిగణనలోకి తీసుకుని లెక్కిస్తే అటు గ్రామాల్లో గాని, ఇటు పట్టణాల్లో కాని ప్రజలు తీసుకునే తలసరి ఆహారం యొక్క కేలరీల విలువ తగ్గిపోయింది. 2200 కేలరీల చొప్పున తలసరి కనీస స్థాయిలో ఆహారాన్ని తీసుకోలేకపోయినవారు 1993-94లో 58 శాతం ఉంటే వారు 2017-18 నాటికి 80 శాతానికి చేరుకున్నారు. అంటే వారి ఆదాయాలు కుదించివేయబడ్డాయి. ఇదే విషయాన్ని ప్రపంచ ఆకలి సూచిక నుండి జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే వరకూ స్పష్టం చేస్తున్నాయి (ఈ సర్వే ప్రకారం మహిళల్లో రక్తహీనత చాలా ఆందోళనకర స్థాయికి చేరింది). మన ముందు రెండు రకాల అభివృద్ధి పంథాలు ఉన్నాయి. మొదటిది: ప్రభుత్వ నియంత్రణలో ఆర్థిక వ్యవస్థ నడిచే విధానం. ఇది నయా ఉదారవాదానికి ముందు అనుసరించిన విధానం. ఈ విధానం అమలులో ఉన్నప్పుడు ప్రజలు కోరిన మేరకు ఆహారధాన్యాలను సరఫరా చేయలేని స్థితి ఉండేది. ఆ కాలంలో ఆహార ధాన్యాల ఉత్పత్తి వృద్ధి రేటు మొత్తం వృద్ధిరేటును ప్రేరేపించగలిగ్గేంత ఎక్కువగా లేదు. ఆహారధాన్యాలకు ఉన్న డిమాండ్‌కు అనుగుణంగా ధరలు పెరిగేవి. అది ద్రవ్యోల్బణానికి దారి తీసేది. వ్యవసాయ రంగంలో వృద్ధిరేటును మొత్తం ఆర్థిక వ్యవస్థ వృద్ధిరేటును ప్రేరేపించగలిగేంత స్థాయిలో పెంచలేకపోవడం ఈ విధానంలో ఉన్న సమస్య. ఈ విధానం అనుసరించిన కాలంలో మన ఆర్థిక వ్యవస్థను పెట్టుబడిదారీ ఆర్థికవేత్తలు మిశ్రమ ఆర్థిక వ్యవస్థ అని పిలిచేవారు. ఇక్కడ సమస్య పెట్టుబడి తగినంత లేకపోవడం అనేది కానేకాదు. భూపంపకం సమూలంగా జరగకపోవడమే.

ఇక రెండో అభివృద్ధి విధానం నయా ఉదారవాద విధానం. ప్రస్తుతం అమలు జరుగుతున్నది ఇదే. ఇందులో ఆహారధాన్యాల మిగులు ఉన్నది. ఇక్కడ వృద్ధిరేటు పెరగకపోవడానికి ప్రధాన ఆటంకం ఎగుమతులు పెరగకపోవడమే. అంతర్జాతీయ మార్కెట్‌లోకి తన సరుకులను ఎక్కువగా అమ్ముకోగలిగితే. వీలైతే తక్కిన దేశాల మార్కెట్లను కూడా ఆక్రమించగలిగితే అప్పుడు వృద్ధి రేటు పెరుగుతుంది. ప్రపంచ మార్కెట్‌లో నెలకొన్న పోటీని తట్టుకోడానికి దేశ ఆర్థిక వ్యవస్థలో సాంకేతిక-వ్యవస్థీకృత మార్పులను అమలు చేస్తేనే ఎగుమతులు పెరుగుతాయి. ఆ మార్పులు శ్రామికుల ఉత్పాదకతను పెంచుతాయి. అందువలన కొత్త ఉపాధి అవకాశాలు పరిమితంగానే ఏర్పడతాయి. కొత్త అవకాశాల కన్నా అధికంగా ఉద్యోగార్థుల సంఖ్య పెరుగుతుంది. వీరిలో కొత్తగా నిరుద్యోగులుగా వచ్చినవారే గాక, గ్రామీణ ప్రాంతాల్లో వ్యవస్థీకృత, సాంకేతిక మార్పుల కారణంగా ఉపాధిని కోల్పోయినవారు కూడా ఉంటారు. వారికి అంతవరకూ ప్రభుత్వం నుండి లభించిన మద్దత్తు (నయా ఉదారవాద విధానాల అములకు పూర్వ కాలంలో) ఇప్పుడు లభించనందున వారు దుర్భర దారిద్ర్యానికి నెట్టబడ్డారు. పనులు చేసే వారితో పోల్చితే నిరుద్యోగలు శాతం క్రమంగా పెరిగిపోతూవుంటుంది. అందుచేత శ్రామికుల తలసరి ఆదాయాల వాస్తవ విలువలు పడిపోతూ వుంటాయి. ఇలా ఆదాయాలు కుదించబడిన కారణంగానే ఆహారధాన్యాల నిల్వలు పేరుకుపోతూ వుంటాయి. ఇక్కడ మనం రెండు నిర్ధారణలకు రావచ్చు. మొదటి అంశం: ఒక దేశ ప్రగతిని నిర్ధారించడానికి ప్రధాన సూచికగా జిడిపిని పరిగణిస్తూవచ్చారు. నిజమైన ప్రజాసంక్షేమం ప్రాతిపదికన దేశ అభివృద్ధిని మదింపు చేయాలంటే ఈ జిడిపి ని అందుకు ప్రమాణంగా తీసుకోవడం మానేయాలి. దాని స్థానంలో ప్రజల తలసరి ఆహార లభ్యతలో వృద్ధిని ప్రమాణంగా తీసుకోవాలి. ఇతర నిత్య జీవితావసర సరుకుల లభ్యతను కూడా ఆ ప్రమాణంలో కలపాలి. నయా ఉదారవాద విధానాల అమలుకు పూర్వ ఉన్న వ్యవస్థకు, నయా ఉదారవాద వ్యవస్థకు-రెండింటికీ ఈ ప్రమాణాన్ని వర్తింపజేయవచ్చు. పాత విధానంలో పెట్టుబడుల రాకపోకలమీద నియంత్రణలు ఉండేవి. ఆ కారణంగా దేశీయ మార్కెట్‌లో వృద్ధి ఎంత సాధ్యపడేదో, అంతమేరకే తలసరి వినియోగం కూడా వృద్ధి జరిగేది. అదే నయా ఉదారవాద వ్యవస్థ వచ్చేసరికి ఇక్కడ పెట్టుబడుల రాకపోకలమీద నియంత్రణలు లేవు. ఉత్పత్తిని పెంచుకోవచ్చు. కాని శ్రామిక ప్రజల వద్ద ఉన్న కొనుగోలు శక్తి చాలా పరిమితంగా ఉన్నందువలన ఇక్కడ వృద్ధిరేటు పరిమితం అవుతోంది.

రెండవ అంశం: ఇక్కడ మార్కెట్‌లో సరుకుల మిగులు ఉంది. కనుక వాటిని వినియోగించే వేగాన్ని పెంచాలి. అందుకు ఉపాధి కల్పనను విస్తరించాలి. అలా ఉపాధి విస్తరించాలంటే అందుకు ప్రభుత్వం తన వ్యయాన్ని పెంచాలి. పెరిగే ప్రభుత్వ వ్యయాన్ని బడ్జెట్‌లో ద్రవ్య లోటును పెంచడం ద్వారా గాని, సంపన్నుల మీద అదనపు పన్నులను విధించడం ద్వారా గాని భర్తీ చేసుకోవచ్చు. శ్రామిక ప్రజానీకం మీద పన్నుల భారాన్ని పెంచితే దానివలన వినిమయం ఆ మేరకు తగ్గిపోతుంది. కాని అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి బడ్జెట్ లోటును పెంచడానికి గాని, సంపన్నుల మీద పన్నులను పెంచడానికి కాని ఒప్పుకోదు. అంటే దేశంలో ఉపాధి పెరగకపోడానికి అసలు ఆటంకం అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి సాగిస్తున్న పెత్తనం. ఇప్పుడు ఒక పక్క మిగులు ఆహారధాన్యాలు పేరుకుపోవడం, ఇంకోపక్క నిరుద్యోగం పెరిగిపోవడం-ఏక కాలంలో కొనసాగడం అనే అసంబద్ధ పరిస్థితిని అధిగమించాలంటే అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి పెత్తనాన్ని అధిగమించాలి. ఆ పెత్తనం నుండి బైట పడడానికి పెట్టుబడుల రాకపోకలమీద ప్రభుత్వం నియంత్రణలు పెట్టాలి. అటువంటి నియంత్రణలు పెట్టడం అంటే నయా ఉదారవాద వ్యవస్థకు ముగింపు పలకడమే. నయా ఉదారవాద విధానాల సారాంశం పెట్టుబడుల రాకపోకలు ప్రపంచవ్యాప్తంగా ఇష్టారాజ్యంగా కొనసాగడం. దానికి కళ్ళెం వేయడం అంటే నయా ఉదారవాద వ్యవస్థను తిరస్కరించడమే అవుతుంది.

దేశ వృద్ధికి ప్రమాణంగా జిడిపి వృద్ధి రేటుకు బదులు ప్రజల వినియోగం వృద్ధి రేటును తీసుకున్నప్పుడు నయా ఉదారవాద విధానం కాలం అంతకు మునుపటి కాలం కన్నా చాలా హీనంగా కనిపిస్తుంది. పైగా ఈ విధానం ఆహారధాన్యాల నిల్వలను కూడా మనల్ని వినియోగించుకోనివ్వకుండా, ప్రజల కడుపులను నింపనివ్వకుండా అడ్డం పడుతోంది. మరోపక్క అదనంగా ఉపాధి కల్పించడానికి కూడా ఆటంకంగా ఉంది. అందుచేత పాత విధానం కన్నా నయా ఉదారవాద విధానం హీనమైనది. అంతే కాదు, అది హేతువిరుద్ధమైనది కూడా.

# ఎస్.ఎన్.డి.పి పనులు వేగవంతంగా పూర్తి చేయాలి: కమిషనర్ ఇలంబర్తి



ఎల్‌బీ నగర్ ప్రజాబలం ప్రతినిధి: హైదరాబాద్, మార్చి 11: దుర్గం చెరువు వద్ద చేపట్టిన స్ట్రామ్ వాటర్ డ్రెయిన్, ఎస్.ఎన్.డి.పి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని జీహెచ్ఎంసీ కమిషనర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం జీహెచ్ఎంసీ ఉన్నతాధికారులతో కలిసి దుర్గం చెరువు పరిసరాలను కమిషనర్ ఇలంబర్తి తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా చెరువు నిర్వహణ, వరద నీరు, మురుగు నీరు సమస్యలనుసమీక్షించారు. స్థానిక నివాసితులు, వాకర్లనుండి అభిప్రాయాలను సేకరించారు. వరద నీరు, మురుగు నీటి ప్రస్తుత పరిస్థితి ని ఎస్.డబ్ల్యూ.డి కన్సల్టెంట్, హెచ్.ఎం.డబ్ల్యు,ఎస్.ఎస్.బి ద్వారా సమగ్రంగా పరిశీలించినతర్వాత మురుగునీటి లైన్ల నిర్మాణాన్ని చేపట్టాలని లేక్స్ అడిషనల్ కమిషనర్ కు సూచించారు. హైటెన్షన్ కేబుల్ లైన్స్ వద్ద తగిన జాగ్రత్తలు తీసుకున్నతర్వాత ఎస్.ఎన్.డి.పి పనులను కొనసాగించాలనిసి.ఇ ని ఆదేశించారు. ట్రాఫిక్, అనుబంధ విభాగాలతో సమన్వయం చేసుకొనిపనులు పూర్తి చేయాలని శేరిలింగంపల్లి జోన్ కమిషనర్ కు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో లేక్స్ అడిషనల్ కమిషనర్ శివకుమార్ నాయుడు, శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి, ఎస్.ఎన్.డి.పి చీఫ్ ఇంజనీర్, ఎస్.ఇ మెయింటెనెన్స్ భాస్కర్ రెడ్డి, లేక్స్ఎగ్జిక్యూటివ్ఇంజనీర్, మెట్రోపాలిటన్ వాటర్ సప్లైఅండ్ సివరేజ్ బోర్డు డిప్యూటీ జనరల్ మేనేజర్ తదితరులు పాల్గొన్నారు.

# కోట కందుకూరు గ్రామంలో రూ.40 లక్షలతో అభివృద్ధి పనులు..

ఆళ్లగడ్డ మండలంలోని కోట కందుకూరు గ్రామంలో ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ సహకారంతో రూ.40 లక్షల నిధులతో సిసి రోడ్డు నిర్మాణం పనులను చేపట్టినట్లు గ్రామ టిడిపి నాయకులు కాంట్రాక్టర్ నన్నేభాయ్ గారి జిలాన్ తెలిపారు.మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ సీసీ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయించారని తెలిపారు.ఈ నిధులతో స్థానిక చాంద్ వీధిలో సీసీ రోడ్ల నిర్మాణం పనులను చురుకుగా నిర్మిస్తున్నట్లు ఆయన తెలిపారు. సీసీ రోడ్లను పూర్తి నాణ్యతగా నిర్మించడం జరిగిందని కాంట్రాక్టర్ నన్నే బాయ్ జిలాని పేర్కొన్నారు.

# ఘనంగా శంభాజీ మహారాజ్ వర్ధంతి



ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మార్చి11: శంభాజీ మహారాజ్ వర్ధంతిని నాచారం లో ఘనంగా నిర్వహించారు. ఎస్ ఎస్ యువసేన వ్యవస్థాపకుడు మాజీ సైనికుడు సంతోష్ రెడ్డి ఆధ్వర్యంలో విఎస్టి కాలనీ పార్క్ వద్ద శంభాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సంతోష్ రెడ్డి మాట్లాడుతూ శంభాజీ మహరాజ్‌ను పరాక్రమవంతుడైన యుద్ధవీరుడని అభివర్ణించారు. ఛత్రపతి శివాజీ మహరాజ్ కుమారుడైన శంభాజీ మహరాజ్.. పోర్చుగీసులు, మొఘలులకు వ్యతిరేకంగా పోరాడిన యోధుడు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బహుజన సాహిత్య అకాడమి జాతీయ అధ్యక్షుడు నల్లా రాధాకృష్ణ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గుంటుక కృష్ణా రెడ్డి, మామిడాల రాజారెడ్డి, కరాటే శ్రీరామ్,గడ్డ క్రాంతి కిషోర్, బిజెపి నాయకులు ప్రకాష్, బాలకృష్ణ, మంజుల, ఉదయ్, రమేష్, యువసేన సభ్యులు రమాకాంత్ లోకే,కిషోర్ రెడ్డి, జావీద్, కరుణాకర్,సాయి చంద్,ఆరెల్ల శ్రీధర్,ఆలేటి శ్రీకాంత్,మహేశ్ రెడ్డి, సాయి కిరణ్, కిరణ్ మౌర్య, ఉదయ్,సాయి,జేషు, సన్నీ,వజీర్, వీఎస్టి కాలని వెల్ఫేర్ అసోసియేషన్ తదితరులు పాల్గొన్నారు

# ముఖ్యమంత్రి వ్యాఖ్యలు అర్ధరహితం.

## కాంగ్రెస్ అరవై ఏళ్ల అభివృద్ధి బీజేపీ పదేళ్లలో చేసింది..

## బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్..

జగిత్యాల/పెగడపెల్లి, తెలంగాణా పట్ల బీజేపీ ప్రభుత్వం వివక్ష చూపిస్తుందని గత పదేళ్లలో కిషన్ రెడ్డి కేంద్ర మంత్రిగా తెలంగాణకు చేసింది ఏమి ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలు దయ్యాలు వేదాలు వల్లించినట్లుందని జగిత్యాల బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్ విమర్శించారు.మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు తెలంగాణా బడ్జెట్ మొత్తం సిరిసిల్ల, సిద్దిపేట, గజ్వెల్ కు కేటాయించి మిగతా 116 నియోజకవర్గాలను విస్మరిస్తే గత ఏడాది పైచిలుకు పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వంలో దాదాపు అయిదువేల కోట్ల నిధులు ఒక్క కొడంగల్ కు మాత్రమే కేటాయించి 118 నియోజకవర్గాలను విస్మరించిన కాంగ్రెస్ పార్టీకి బీజేపీని విమర్శించే నైతిక హక్కు లేదన్నారు.గతంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మూడు గంటల పాటు మీడియా సమావేశం నిర్వహించి తొమ్మిది లక్షల కోట్ల నిధులకు సంబంధించిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారని అన్నారు. అందులో భాగంగానే ఉపాధి హామీ పథకానికి 32,414 కోట్లు వ్యవసాయ రంగ అభివృద్ధికి 1,345 కోట్లు పన్నుల్లో వాటాకు గాను 1,96,420 కోట్లు, సర్వ శిక్ష అభియాన్ కింద 8,114 కోట్లు అంగన్వాడీలకు 9,172 కోట్లు గిరిజన విశ్వవిద్యాలయానికి 980 కోట్లు కంపా పథకానికి 4,018 కోట్లు పెన్షన్ల కోసం 2,078 కోట్లు 14వ ఆర్థిక సంఘం ద్వారా 8,760 కోట్లు, 15వ ఆర్థిక సంఘం ద్వారా 10,882 కోట్లు ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద 9,597 కోట్లు స్మార్ట్ సిటీస్ కింద 500 కోట్లు అమృత్ పథకం కింద 3,856 కోట్లు ఎన్టీపీసీకి 10,997 కోట్లు విద్యుత్ రంగ బలోపేతానికి 7,086 కోట్లు, సాగునీటి కోసం 2,436 కోట్లు, జాతీయ రహదారులకు 1,58,000 కోట్లు, రైల్వేల అభివృద్ధికి 34,992 కోట్లు, ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజనకు 2,672 కోట్లు, జలజీవన్ మిషన్ కింద 1,582 కోట్లు, కిసాన్ సమ్మాన్ నిధికి 10,086 కోట్లు, కనీస మద్దతుధర, ధాన్యం సేకరణకి 1,86,640 కోట్లు, ఎరువుల సబ్సిడీ కోసం 46,000 కోట్లు రామగుండం ఎరువుల ఫ్యాక్టరీ పునరుద్దరణ కొరకు 6,500 కోట్లు, వరంగల్, ఆదిలాబాద్ మెడికల్ కాలేజీలకు 240 కోట్లు, ఆయుష్మాన్ భారత్ కోసం 902 కోట్లు, జాతీయ ఆరోగ్య మిషన్ కింద 6,968 కోట్లు, కరోనా వ్యాక్సిన్ కోసం 1,800 కోట్లు, స్వచ్ఛభారత్ అభియాన్ కింద 4,418 కోట్లు, ప్రధానమంత్రి గరీబు కళ్యాణ్ అన్న యోజన కింద 1,425 కోట్లు, రీజినల్ రింగ్ రోడ్డుకు 20,000 కోట్లు, ముద్ర యోజన పథకానికి 58,471 కోట్లు, ప్రదానమంత్రి స్వనిదికి 840 కోట్లు ఇలా తొమ్మిది లక్షల కోట్లకు సంబందించిన వివరణ ఇచ్చినప్పుడు కాంగ్రెసోల్ల నోర్లు ఎందుకు తెరవలేదని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి ఢిల్లీకి పదే పదే వెళ్తున్నారని బిఆర్ఎస్ నాయకులు వ్యంగ్యంగా మాట్లాడినప్పుడు ఇది ఫెడరల్ ప్రభుత్వం అని కేంద్రంతో సఖ్యతగా ఉండడం వల్లే గడిచిన 10 నెలల్లో యాభై వేల కోట్లు తెలంగాణా అభివృద్ధికి తేగలిగామని కాంగ్రెస్ ఎంపీలు చేసిన వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనం అన్నారు.తెలంగాణా నుండి పన్నుల రూపంలో కేంద్రానికి వెళ్తున్న నిధులు గురించి మాట్లాడిన ముఖ్యమంత్రి తెలంగాణా బడ్జెట్ లో డెబ్భై శాతానికి పైగా ఒక్క హైదరాబాద్ మహానగరం నుండి మాత్రమే వస్తుందని అలాంటప్పుడు వెనుకబడ్డ ఆదిలాబాద్ ,ఆసిఫాబాద్ జిల్లాలకు నిధుల కేటాయింపు చేయకూడదా అని ప్రశ్నించారు.గత ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీ కట్టడానికే సరిపోతుందని కెసిఆర్ చేసిన అప్పులను దాచిపెట్టిండని ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయకముందు ఒక భాద్యతయుతమైన ఎంపీగా పీసీసీ అధ్యక్షుడిగా ఉండి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గురించి తెలియదనడం సిగ్గుచేటన్నారు.అరవై ఏండ్లు అధికారంలో ఉన్న కాంగ్రెస్ దేశవ్యాప్తంగా 74 విమానాశ్రాయాలు నిర్మిస్తే బిజెపి ప్రభుత్వం 2014 నుండి 2024 వరకు 152, కాంగ్రెస్ హయాంలో 7 ఎయిమ్స్ ఉంటే బిజెపి పదేళ్లలో వాటిని 22 కు పెంచిందని జాతీయ రహదారులు 91,287 ఉంటే వాటిని 1,78,603 కు పెంచిందని రైల్వే మార్గం 22,048 ఉంటే 55,198 కిలోమీటర్ల మేర నిర్మించిందని, విద్యుత్ సౌకర్యం దేశవ్యాప్తంగా 40% ఉంటే ఇప్పుడు 95%కి పెరిగిందని పదవస్థానంలో ఉన్న ఆర్థిక వ్యవస్థ 5వ స్థానంలో ఉందని దానిని 3వ స్థానంలోకి తీసుకురావడమే లక్ష్యంగా మోడీ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు.

# మసకబారుతున్న పొగబతుకులు

అత్యధిక మరణాలకు కారణంగా నిలుస్తున్న పొగ తాగడమనే దులవాటు పట్ల ప్రజల్లో అవగాహన కల్పించాలనే సదుద్దేశంతో ప్రతి ఏట 12 మార్చిన “నేషనల్ నో స్మోకింగ్ డే” నిర్వహించడం ఆనవాయితీగా మారింది. ఊపిరితిత్తులకు సంబంధించిన ప్రాణాంతక వ్యాధులు, శరీరంలో ప్రాణ వాయువు మోతాదులు తగ్గడం, బిపీ/స్ట్రోక్ లాంటి హృద్రోగాలకు దారి తీస్తున్న పొగ తాగడమనే దురలవాటు బారిన పడిన మిలియన్ల ప్రజలు మరణం అంచున తమ జీవితాలను బుగ్గిపాలు చేసుకోవడం, కుటుంబాలు ఆర్థిక సమస్యలను ఎదుర్కోవడం, కుటుంబ సభ్యులు అనాథలుగా మారడం లాంటి ప్రతికూలతలు పొగరాయుళ్లను వెంటాడుతున్నాయి. పొగ తాగడాన్ని క్రమంగా తగ్గించడంతో ఫలితంగా సత్వరమే బిపీ, ఊపిరితిత్తులు, గుండె స్పందనలు మెరుగవుతాయి. పొగ మానేస్తే శరీరంలో ప్రమాదకర కార్బన్ మోనాక్సైడ్ పరిమాణం తగ్గుతూ ఆరోగ్య పునరుద్ధరణకు బాటలు పడతాయి. సిగరెట్లు కాల్చడంతో వేల సంఖ్యలో రసాయనాలు విడుదల అయినప్పటికీ అందులో 70 వరకు ప్రమాదకర రసాయనాలు (కర్బన రసాయనాలు, క్యాన్సర్ కారకాలు, లోహాలు, వాయువులు, నికోటిన్, తార్ లాంటివి) ప్రాణాంతకమైనవి ఉన్నట్లు గుర్తించారు. పొగ తాగడమనే దురలవాటు తీవ్ర ప్రభావాలను దృష్టిలో పెట్టుకొన్న ప్రపంచ పౌర సమాజం 1984 నుంచి ప్రతి ఏట 2వ బుధవారం రోజున విశ్వవ్యాప్తంగా “నేషనల్ నో స్మోకింగ్ డే” పాటించడం కొనసాగుతున్నది. పొగను వదిలితే ఆరోగ్యం మెరుగవుతుందనే నినాదాన్ని క్రిందటి స్థాయి వరకు ప్రచారం చేయడం నేటి అవసరంగా భావించాలి. ప్రత్యక్షంగా పొగ తాగడంతో పాటు పొగరాయుళ్లతో పాటు వారు వదిలే పొగను పీల్చే సెకండ్ హాండ్ స్మోకర్స్ కూడా పొగ తాగినట్లుగా, అనారోగ్యం పాలు అవుతారని భావించాలి. పొగ తాగడం ప్రాణాంతకం కావడంతో బహిరంగ ప్రదేశాల్లో స్మోకింగ్ నిషేధం విధించబడడం సముచిత నిర్ణయంగా కొనియాడాలి. పొగ తాగడంవల్ల ఊపిరితిత్తులు, నోటి క్యాన్సర్ సంభావ్యత పెరుగుతుందని పొగరాయుళ్లు గమనించాలి. పొగ తాగడం వల్ల జీర్ణనాళం, మూత్రపిండాలు, కాలేయం, యూరినరీ బ్లాడర్ లాంటి ప్రధాన అవయవాలు కూడా దెబ్బతినడం ఖాయమని తేలింది. 2025 నేషనల్ నో స్మోకింగ్ డే ఇతివృత్తంగా “అన్‌మాస్కింగ్ ది అప్పీల్” లేదా “విజ్ఞప్తులను విందాం” అనే అంశాన్ని తీసుకొని ప్రచారం చేయడం జరుగుతున్నది. పొగ తాగడమనే దురలవాటు వల్ల వ్యక్తి జీవితకాలం కనీసం 10 ఏండ్లు తగ్గుతుందని తేలడం ప్రమాద హెచ్చరికగా భావించాలి. స్టైల్‌గా పొగ పీల్చడం వల్ల అనారోగ్యాలు, ఆర్థిక భారం, ఆసుపత్రి బిల్లులు, సమాజంలో చెడు పేరు, కుటుంబాల్లో చీకట్లతో పాటు చివరికి అకాల మరణం లాంటివి ఉచితంగా వస్తాయని పొగరాయుళ్లు బుద్ధి తెచ్చుకోవాలి. పొగ తాగడం వల్ల చికాకు లేదా ఇర్రిటేషన్, పొగ పట్ల తీవ్రమైన కోరిక, చంచలత్వం, నిద్రలేమి లాంటి రోగ లక్షణాలు బయట పడడం, తర్వాత తీవ్రమైన ఊపిరితిత్తులు, హృద్రోగాలు, శ్వాస క్రియ రోగాలకు దారి తీస్తుంది. “పొగకు స్వస్తి పలుకుదాం – కొత్త జీవితాలను ప్రారంభిద్దాం” అంటూ శారీరక మానసిక ఆరోగ్యాలను ఆహ్వానిస్తూ, తన కోసమే కాదు తనను నమ్మిన వారి కోసం ఆరోగ్యకర జీవనశైలిని అలవర్చుకుందాం. మన ప్రాణాలు తీయక ముందే మనమే పొగకు విడాకులిద్దాం. పొగకు లొంగకుండా మన జీవితాలను సుసంపన్నం చేసుకుందాం. పొగ దురలవాటు దబ్బుతో ముడిపడింది కాదని, కుటుంబ జీవితాలతో సంబంధాన్ని పెనవేసుకుందని తెలుసుకోవాలి. పొగను వదిలితే నీ ఆరోగ్యంతో పాటు పర్యావరణ ఆరోగ్యం కూడా దెబ్బ తింటుందని మరువరాదు. తమ బతుకులు పొగసూరక ముందే బుద్ధి తెచ్చుకొని పొగకు ‘నో’ చెబుదాం, ఆరోగ్యకర జీవితానికి ‘ఎస్’ చెబుదాం.

# తెలంగాణ గర్వించదగిన గేయ కవి

తెలుగు సినీ సాహిత్య చరిత్రలో ప్రజల మనసులను హత్తుకునే పదాలతో, సమాజపు చింతనలకు శబ్దాన్ని అందించిన గేయ రచయితల్లో కందికొండ యాదగిరి పేరు ప్రత్యేకంగా నిలుస్తుంది. సాంఘిక స్పృహ, ప్రాంతీయ సంస్కృతి, జీవిత యథార్థాల సమ్మేళనంగా ఆయన రచనలు మానవ హృదయాలను తాకేలా ఉండేవి. కందికొండ యాదగిరి 1973 అక్టోబరు 13న తెలంగాణ రాష్ట్రం వరంగల్ జిల్లా, నర్సంపేట మండలంలోని నాగుర్లపల్లి గ్రామంలో జన్మించారు. ప్రాథమిక విద్యను స్వగ్రామంలో పూర్తి చేసిన ఆయన, మహబూబాబాద్ లో డిగ్రీ చదువుకున్నారు. అనంతరం ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి ఎం.ఎ (తెలుగు సాహిత్యం) మరియు ఎం.ఎ (పొలిటికల్ సైన్స్) పట్టాలు పొందారు. తెలుగు సాహిత్యంపై ఆయనకు ఉన్న ఆదరణ ఆయన జీవితానికి దిశను నిర్ణయించింది. కందికొండ విద్యార్థి దశ నుంచే పాటలు రాయడం ప్రారంభించారు. చక్రి తో ఉన్న పరిచయం సినీ రంగానికి మార్గాన్ని సిద్ధం చేసింది. చక్రి సంగీత దర్శకత్వంలో వచ్చిన ‘ఇట్లు శ్రావణి సుబ్రహ్మణ్యం’ సినిమాలో “మళ్లీ కూయవే గువ్వా” పాటతో సినిమాల్లో అడుగు పెట్టారు. ఆ పాట అద్భుతమైన ప్రజాదరణ పొందింది. అనంతరం పూరీ జగన్నాథ్ వంటి ప్రముఖ దర్శకులతో పనిచేశారు. ఇరవై సంవత్సరాల సినీ ప్రస్థానంలో 1300కు పైగా పాటలు రచించి, తెలుగు పాటల ప్రపంచానికి ఓ సరికొత్త హృదయా నుభూతిని అందించారు. కందికొండ గేయాలు తెలంగాణ జీవన విధానానికి అద్దంపట్టి నట్లుంటాయి. తెలంగాణ యాస, సంస్కృతి, బతుకు బడులు ఆయన రచనల్లో ప్రతిబింబిస్తాయి. ఆయన రాసిన బతుకమ్మ పాటలు పల్లె ప్రజల గుండె చప్పుడు లాగా మారాయి. తెలంగాణ ఉద్యమ సమయంలో ఆయన పాటలు ఉద్యమ కారులకు ప్రేరణగా నిలిచాయి. ఆయన గళం ఉద్యమ గీతంగా మారి, ఉద్యమ సంస్కృతికి ఓ అంతరాత్మగా నిలిచింది. కందికొండ రచించిన కొన్ని చిరస్మరణీయమైన పాటలలో...మళ్లీ కూయవే గువ్వా (ఇట్లు శ్రావణి సుబ్రహ్మణ్యం), గిచ్చి గిచ్చి, కొక్కొ కోలమిస్స, మల్లెతీగరోయ్ (ఆంధ్రావాలా), రెండు కళ్ళు సాలవట (లవ్ యు బంగారమ్), కదిలే కదిలే %-% ఆ చందమామ (మా అబ్బాయి), పూలే వారసులం, లాంటివి. సినీ గేయాలకే పరిమితమవకుండా, కందికొండ తెలంగాణ యాసలో ముచ్చటగా కవిత్వం రచించారు. ఆయన కవిత్వంలో పల్లె మనుగడ, మట్టిమనుషుల మనోభావాలు ప్రతిధ్వనించేవి. అలాగే కథకుడిగా కూడా ఆయనకు మంచి గుర్తింపు ఉంది. ఆయన కథల్లో సామాజిక విమర్శ, వాస్తవికత స్పష్టంగా కనిపిస్తాయి. పాటలకే పరిమితమవకుండా, బతుకమ్మ నేపథ్యంలో రాసిన గీతాలు గ్రామీణ తెలంగాణకు ప్రతినిధిగా నిలిచాయి. మట్టిమనిషి జీవితాన్ని స్పృశించేలా ఆయన రచనలు ఉంటాయి. తెలంగాణ యాసలో హృదయాలను తాకేలా ఆయన పద ప్రయోగం ప్రత్యేకంగా నిలిచింది. కందికొండ గీతాల్లో తెలంగాణ స్వరూపం ప్రతిఫలించేది. ఆయన రచనలు ఉద్యమ గీతాలుగా మారాయి. “పోరాటం మొదలైంది...” వంటి పాటలు ఉద్యమ కారులకు శక్తినిచ్చాయి. తెలంగాణ సంస్కృతి, భాష, బతుకు బడులు ఆయన పదాల్లో పల్లవించారు. కందికొండ తెలుగు సినిమా పాటలపై పరిశోధన చేశారు. “సినిమా పాటలలో పరిస్థితుల ప్రభావం” అనే అంశంపై డాక్టరేట్ చేశారు. ఆయన రచనలకు అనేక పురస్కారాలు లభించాయి, తెలుగు చిత్రసీమలో తనదైన ముద్రవేశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ , కందికొండ 2022 మార్చి 12న హైదరాబాదులో తుదిశ్వాస విడిచారు. ఆయన మరణం తెలుగు సినీ సాహిత్యానికి తీరని లోటుగా నిలిచింది. కవిగా, కథకుడిగా, ప్రజా గాయకుడిగా వెలుగొందిన కందికొండ యాదగిరి మృతితో తెలుగు సాహిత్యం ఓ విలక్షణ గళాన్ని కోల్పోయింది. కానీ ఆయన రచనలు మాత్రం ఇంకా ప్రతి పల్లెలో, ప్రతి ప్రదర్శనలో, ప్రతి గుండెల్లో శబ్దించతూనే ఉంటాయి. కందికొండ యాదగిరి పాటలతో ప్రజలను పలకరించిన కవి మాత్రమే కాదు...ఒక ప్రజా కవి, ఒక ఉద్యమ గళం, ఒక భావసంపద. ఆయన రచనలు భాషకు గౌరవాన్ని, భావాలకు పునాది అందించాయి. ఆయన్ని స్మరించుకోవడం అనేది కేవలం గుర్తింపుగా కాదు, భవిష్యత్తు రచయితలకు ఒక మార్గదర్శనంగా నిలుస్తుంది.

# లక్షలాది మందికి స్ఫూర్తిదాయకం

తొమ్మిది దశాబ్దాల క్రితం జాతిపిత మహాత్మా గాంధీ దండిలో ఉప్పు చట్టాలను ఉల్లంఘించి, వేలాది మందితో నిరసన తెలిపి, లక్షలాది మందిని చైతన్య పరిచిన సంఘట న. ఉప్పు పన్నును ధిక్కరిస్తూ మహాత్మా గాంధీ,1930 మార్చి 12 నుండి 1930 ఏప్రిల్ 6 వరకు, 384 కిలోమీటర్ల దూరం, వేలమంది సత్యాగ్రహులతో కలిసి పాదయాత్ర చేసి గుజరాత్ లోని దండి వద్ద ఉప్పు తయారు చేసి స్ఫూర్తిని కల్పించిన మరిచి పోలేని నేపథ్యం. ఉప్పు సత్యాగ్రహ ప్రచారం గాంధీ ప్రవచించిన సత్యాగ్రహ సూత్రాలపై ఆధార పడింది.1930 ప్రారంభంలో, బ్రిటిష పాలన నుండి భారత సార్వ భౌమత్వాన్ని, స్వయం పాలననూ సాధించు కోవటానికి భారత జాతీ య కాంగ్రెస్, తన ప్రధాన వ్యూహం గా సత్యాగ్రహాన్ని ఎంచుకుంది. ప్రచారాన్ని నిర్వహించడానికి గాంధీని నియమించింది. 1882 బ్రిటిష ఉప్పు చట్టాన్ని గాంధీ తమ సత్యాగ్రహ మొదటి లక్ష్యంగా ఎంచుకున్నారు. గాంధీ, తన ప్రార్థన సమావేశాల లోనూ పత్రికలతో ప్రత్యక్షంగా మాట్లాడుతూ, ప్రకటనలు ఇస్తూ ప్రపంచ వ్యాప్తంగా మీడియాను ఈ మార్చ్ కోసం సిద్ధం చేశాడు. మార్చ్‌కు ముందు రోజు సాయంత్ర పు ప్రార్థనలో గాంధీ చెప్పేది వినడా నికి వేలాది మంది భారతీయులు సబర్మతికి చేరుకున్నారు. అమెరి కన్ పత్రిక, ది నేషన్ ఇలా రాసింది: “గాంధీ ఇచ్చే పోరాట ప్రకటన వినడానికి 60,000 మంది ప్రజలు నది ఒడ్డున గుమిగూడారు. ఈ పోరాటపు పిలుపు బహుశా ఇప్పటి వరకు ఇచ్చిన పిలుపులన్నిటి లోకీ విలక్షణమైనది”. భారతదేశంలో బ్రిటిష పాలనకు వ్యతిరేకంగా జరిపిన శాసనోల్లం ఘనలో భాగంగా, మహాత్మా గాంధీ నేతృత్వంలో భారత జాతీయ కాంగ్రె సు జరిపిన అహింసాయుత సత్యా గ్రహమే ఉప్పు సత్యాగ్రహం. దీన్ని దండి సత్యాగ్రహం అనీ, దండి యాత్ర అనీ, దండి మార్చ్ అనీ కూడా పిలుస్తారు. ఉప్పు పన్నును ధిక్కరిస్తూ గాంధీ,1930 మార్చి 12 నుండి 1930 ఏప్రిల్ 6 వరకు, 384 కిలోమీటర్ల దూరం, వేలమంది సత్యాగ్రహులతో కలిసి పాదయాత్ర చేసి గుజరాత్ తీరం లోని దండి వద్ద ఉప్పు తయారు చేసాడు. శాస నోల్లంఘన ఉద్యమంలో ఎక్కువ మంది పాల్గొనేలా స్ఫూర్తినిచ్చే బలమైన ప్రారంభ ఘటనగా దండి యాత్ర ఉపయోగ పడింది. మహాత్మా గాంధీ తన 79 మంది సత్యాగ్రహ వాలంటీర్లతో సబర్మతి ఆశ్రమంలో ఈ యాత్రను ప్రారంభించాడు. దండి సత్యాగ్రహం లో మహాత్ముని తో కలిపి 80మంది పాల్గొన్నారు. 1.మోహన్‌దాస్ కరంచంద్ గాంధీ, గుజరాత్, 2. ప్యారేలాల్ నయ్యర్, పంజాబ్, 3. ఛగన్‌లాల్ నాథ్థు భాయ్ జోషి, గుజరాత్, 4. పండిత నారాయణ్ మోరేశ్వర్ ఖరే మహారాష్ట్ర, 5. గంపత్ రావ్ గోడ్సే మహారాష్ట్ర, 6. ప్రథ్వీరాజ్ లక్ష్మీదాస్ అషర్ గుజరాత్, 7. మహావీర్ గిరి 8. బాల్ దత్తాత్రేయ కాలేల్కర్ మహారాష్ట్ర, 9. జయంతి నాథూభాయ్ పరెఖ్ గుజరాత్, 10. రసిక్ దేశాయ్ గుజరాత్, 11. విఠల్ లీలాధర్ ఠక్కర్ గుజరాత్, 12. హరఖ్జీ రాంజీభాయ్ గుజరాత్, 13. తన్సుఖ్ ప్రన్షంకర్ భట్ట్ గుజరాత్, 14.కాంతీలాల్ హరి లాల్ గంధి గుజరాత్, 15. ఛోటూ భాయ్ ఖుషల్భాయ్ పటేల్ గుజరాత్, 16. వాల్జీభాయ్ గోవింద్‌జీ దేశాయ్ గుజరాత్, 17. పన్నాలాల్ బలభాయ్ ఝువేరి గుజరాత్, 18. అబ్బాస్ వర్తేజీ గుజరాత్, 19. పుంజా భాయ్ షా కూడా గుజరాత్, 20. మాధవ్‌జీ భాయ్ ఠక్కర్ గుజరాత్, 21.నరంజీ భాయ్ గుజరాత్, 22. మగన్ భాయ్ వోర గుజరాత్, 23. దుంగార్సీ భాయ్ గుజరాత్, 24. సోమాలాల్ ప్రాగ్జీ భాయ్ పటేల్ పొగ తాగడంతో మసకబారుతున్న బతుకులు (12 మార్చి “నేషనల్ నో స్మోకింగ్ డే” సందర్భంగా) అత్యధిక మరణాలకు కారణంగా నిలుస్తున్న పొగ తాగడమనే దులవాటు పట్ల ప్రజల్లో అవగాహన కల్పించాలనే సదుద్దేశంతో ప్రతి ఏట 12 మార్చిన “నేషనల్ నో స్మోకింగ్ డే” నిర్వహించడం ఆనవాయితీగా మారింది. ఊపిరితిత్తులకు సంబంధించిన ప్రాణాంతక వ్యాధులు, శరీరంలో ప్రాణ వాయువు మోతాదులు తగ్గడం, బిపీ/స్ట్రోక్ లాంటి హృద్రోగాలకు దారి తీస్తున్న పొగ తాగడమనే దురలవాటు బారిన పడిన మిలియన్ల ప్రజలు మరణం అంచున తమ జీవితాలను బుగ్గిపాలు చేసుకోవడం, కుటుంబాలు ఆర్థిక సమస్యలను ఎదుర్కోవడం, కుటుంబ సభ్యులు అనాథలుగా మారడం లాంటి ప్రతికూలతలు పొగరాయుళ్లను వెంటాడుతున్నాయి. పొగ తాగడాన్ని క్రమంగా తగ్గించడంతో ఫలితంగా సత్వరమే బిపీ, ఊపిరితిత్తులు, గుండె స్పందనలు మెరుగవుతాయి. పొగ మానేస్తే శరీరంలో ప్రమాదకర కార్బన్ మోనాక్సైడ్ పరిమాణం తగ్గుతూ ఆరోగ్య పునరుద్ధరణకు బాటలు పడతాయి. సిగరెట్లు కాల్చడంతో వేల సంఖ్యలో రసాయనాలు విడుదల అయినప్పటికీ అందులో 70 వరకు ప్రమాదకర రసాయనాలు (కర్బన రసాయనాలు, క్యాన్సర్ కారకాలు, లోహాలు, వాయువులు, నికోటిన్, తార్ లాంటివి) ప్రాణాంతకమైనవి ఉన్నట్లు గుర్తించారు. పొగ తాగడమనే దురలవాటు తీవ్ర ప్రభావాలను దృష్టిలో పెట్టుకొన్న ప్రపంచ పౌర సమాజం 1984 నుంచి ప్రతి ఏట 2వ బుధవారం రోజున విశ్వవ్యాప్తంగా “నేషనల్ నో స్మోకింగ్ డే” పాటించడం కొనసాగుతున్నది. పొగను వదిలితే ఆరోగ్యం మెరుగవుతుందనే నినాదాన్ని క్రిందటి స్థాయి వరకు ప్రచారం చేయడం నేటి అవసరంగా భావించాలి. ప్రత్యక్షంగా పొగ తాగడంతో పాటు పొగరాయుళ్లతో పాటు వారు వదిలే పొగను పీల్చే సెకండ్ హాండ్ స్మోకర్స్ కూడా పొగ తాగినట్లుగా, అనారోగ్యం పాలు అవుతారని భావించాలి. పొగ తాగడం ప్రాణాంతకం కావడంతో బహిరంగ ప్రదేశాల్లో స్మోకింగ్ నిషేధం విధించబడడం సముచిత నిర్ణయంగా కొనియాడాలి. పొగ తాగడంవల్ల ఊపిరితిత్తులు, నోటి క్యాన్సర్ సంభావ్యత పెరుగుతుందని పొగరాయుళ్లు గమనించాలి. పొగ తాగడం వల్ల జీర్ణనాళం, మూత్రపిండాలు, కాలేయం, యూరినరీ బ్లాడర్ లాంటి ప్రధాన అవయవాలు కూడా దెబ్బతినడం ఖాయమని తేలింది. 2025 నేషనల్ నో స్మోకింగ్ డే ఇతివృత్తంగా “అన్‌మాస్కింగ్ ది అప్పీల్” లేదా “విజ్ఞప్తులను విందాం” అనే అంశాన్ని తీసుకొని ప్రచారం చేయడం జరుగుతున్నది. పొగ తాగడమనే దురలవాటు వల్ల వ్యక్తి జీవితకాలం కనీసం 10 ఏండ్లు తగ్గుతుందని తేలడం ప్రమాద హెచ్చరికగా భావించాలి. స్టైల్‌గా పొగ పీల్చడం వల్ల అనారోగ్యాలు, ఆర్థిక భారం, ఆసుపత్రి బిల్లులు, సమాజంలో చెడు పేరు, కుటుంబాల్లో చీకట్లతో పాటు చివరికి అకాల మరణం లాంటివి ఉచితంగా వస్తాయని పొగరాయుళ్లు బుద్ధి తెచ్చుకోవాలి. పొగ తాగడం వల్ల చికాకు లేదా ఇర్రిటేషన్, పొగ పట్ల తీవ్రమైన కోరిక, చంచలత్వం, నిద్రలేమి లాంటి రోగ లక్షణాలు బయట పడడం, తర్వాత తీవ్రమైన ఊపిరితిత్తులు, హృద్రోగాలు, శ్వాస క్రియ రోగాలకు దారి తీస్తుంది. “పొగకు స్వస్తి పలుకుదాం – కొత్త జీవితాలను ప్రారంభిద్దాం” అంటూ శారీరక మానసిక ఆరోగ్యాలను ఆహ్వానిస్తూ, తన కోసమే కాదు తనను నమ్మిన వారి కోసం ఆరోగ్యకర జీవనశైలిని అలవర్చుకుందాం. మన ప్రాణాలు తీయక ముందే మనమే పొగకు విడాకులిద్దాం. పొగకు లొంగకుండా మన జీవితాలను సుసంపన్నం చేసుకుందాం. పొగ దురలవాటు దబ్బుతో ముడిపడింది కాదని, కుటుంబ జీవితాలతో సంబంధాన్ని పెనవేసుకుందని తెలుసుకోవాలి. పొగను వదిలితే నీ ఆరోగ్యంతో పాటు పర్యావరణ ఆరోగ్యం కూడా దెబ్బ తింటుందని మరువరాదు. తమ బతుకులు పొగసూరక ముందే బుద్ధి తెచ్చుకొని పొగకు ‘నో’ చెబుదాం, ఆరోగ్యకర జీవితానికి ‘ఎస్’ చెబుదాం.

# నిజాం వ్యతిరేక పోరాట యోధుడు

మందుముల నరసింగరావు (మార్చి 17, 1896 – మార్చి 12, 1976) నిజాం విమోచన పోరాట యోధుడు, రాజకీయ నాయకుడు, పత్రికా రచయిత, న్యాయవాది, ఆంధ్ర జనసంఘ స్థాపకులు, సంఘ సంస్కర్త, పాలమూరు జిల్లాకు చెందిన సమరయోధుడు మందుముల నరసింగరావు మార్చి 17, 1896 న ప్రస్తుత రంగారెడ్డి జిల్లా చేవెళ్ళలో జన్మించారు. తలకొండపల్లి మండల కేంద్రానికి చెందిన నరసింగరావు న్యాయ శాస్త్రంలో పట్టభద్రులు అయినారు. పర్షియన్ భాషలో కూడా అయన గొప్ప పండితులు, పత్రికా రచయితగా పేరు పొందారు. 1921లో ఆంధ్ర జనసంఘాన్ని స్థాపించిన వారిలో ఒకడు. 1927లో న్యాయవాద వృత్తికి స్వస్తి చెప్పి పత్రికారచన, రాజకియాలు చేపట్టారు. 1927లో రయ్యత్ అనే ఉర్దూ వార్తాపత్రిక స్థాపించి సంపాదక బాధ్యతలు చేపట్టారు. మందుముల, సమర రంగంలో కూడా కీలకపాత్ర వహించి 1937లో ఇందూరు (నిజామాబాదు) లో జరిగిన 6వ ఆంధ్ర మహాసభకు అధ్యక్షత వహించారు. 1938–42 కాలంలో నిజాం లెజిస్లేటివ్ కౌన్సిల్ సభ్యులుగా ఉన్నారు. 1947లో జాయిన్ ఇండియా ఉద్యమంలో పాల్గొని అరెస్టు అయ్యారు. బాల్య వివాహాల రద్దుకు, వితంతు వివాహాలకు బాగా కృషి చేశారు. 1952లో కల్వకుర్తి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ తరఫున హైదరాబాదు శాసనసభకు ఎన్నికయ్యారు. 1957–62 కాలంలో రాష్ట్ర మంత్రివర్గంలో పని చేశారు. నిజాం కాలంలోని దుష్పరిపాలనను వర్ణిస్తూ “50 సంవత్సరాల హైదరాబాదు” గ్రంథాన్ని స్వీయజీవిత చరిత్రగా రచించారు. టేకుమాల రంగారావు, మాడపాటి హనుమంత రావు, మిట్ట లక్ష్మీనరసయ్య, ఆదిరాజు వీరభద్రరావు, నడింపల్లి జానకి రామయ్య, బూర్గుల రామకృష్ణా రావు, బోయినపల్లి వెంకట రామారావు, కొమ్మవరపు సుబ్బారావు బూర్గుల నరసింహా రావు, డాక్టర్ పందింటి రామస్వామి నాయుడు తదితరులతో కలిసి ‘ఆంధ్ర జనసంఘం’ను స్థాపించారు. హైదరాబాద్ సంస్థాన ఆధునిక చరిత్రలో రావి నారాయణరెడ్డి, ముఖ్దూం మొహియుద్దీన్ వంటివారు అతివాద వర్గం ప్రతినిధులు కాగా, బూర్గుల రామ కృష్ణారావు, మందుముల నరసింగ రావు, మాడపాటి హనుమంత రావు, మాదిరాజు రామకోటీశ్వర రావుతదితరులు మితవాదులు. భువనగిరిలో జరిగిన ఆంధ్రమహా సభలకు వివిధ గ్రామాల నుండి ఎడ్ల బండ్లపై వచ్చిన వారు...రావి నారాయణరెడ్డి, ఆరుట్ల రామచంద్రారెడ్డి, లక్ష్మీనరసింహారెడ్డి, మందుముల నరసింగరావు, బూర్గుల రామకృష్ణరావు లాంటి ప్రముఖులను ఎడ్ల బండ్ల మీద ఊరేగించారు. ఆయన బాల్య వివాహాల రద్దుకు, వితంతు వివాహాలకు బాగా కృషిచేశారు. 1952లో కల్వకుర్తి నియోజక వర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ తరఫున హైదరాబాదు శాసనసభకు ఎన్నికయ్యాడు. 1957–62 కాలంలో రాష్ట్ర మంత్రివర్గంలో పనిచేశాడు. నిజాం కాలంలోని దుష్పరిపాలనను వర్ణిస్తూ “50 సంవత్సరాల హైదరాబాదు” గ్రంథాన్ని స్వీయజీవిత చరిత్రగా రచించాడు. యాభై ఏళ్ల హైదరాబాదు నగర సమగ్రచరిత్ర ఈ గ్రంథం. హైదరాబాదు రాజకీయ సామాజిక జీవనంలో ప్రధానపాత్ర పోషించి, ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తర్వాత ప్రజాస్వామ్య ప్రభుత్వంలో మంత్రిగా పనిచేసిన మందుముల నరసింగరావు కలం నుండి వెలువడిన రచన. ప్రత్యక్ష సాక్షిగా ఆయన కథనం. మందుముల నరసింగరావు కూతురు అనంతలక్ష్మిని బూర్గుల రామకృష్ణారావు రెండో వివాహం చేసుకున్నారు. సమర యోధుడిగా పేరుపొందిన మందుముల రామచంద్రారావు ఆయన సోదరుడు. మార్చి 12, 1976 న మందుముల మరణించారు.

## ఖమ్మం మధురా నగర్ లో దారుణం....!

### ప్రైవేట్ సైన్యంతో బాకీ వసూళ్లకు దౌర్జన్యం

### మహిళ పై అసభ్యకరంగా ప్రవర్తించిన 8 మంది వ్యక్తులు,ఇద్దరు మహిళలు....

### ఇంట్లో నగదు,బంగారం,ఎత్తు కెళ్ళి విచక్షణ రహితంగా దాడి....

ఖమ్మం మధుర నగర్ రోడ్ నెంబర్ వన్ లో దారుణం చోటుచేసుకుంది. బ్రెయిలర్ కోళ్ల వ్యాపారం కోసం అప్పు తీసుకున్నందుకుగాను తిరిగి ఇవ్వాలని ఓ ఇంటిపై ప్రైవేట్ సైన్యం దాడి చేసి భయభ్రాంతులకు గురి చేసింది. 2024 ఏప్రిల్ నుండి 2025 ఏప్రిల్ లోపు అప్పు చెల్లించాల్సి ఉండగా బర్డ్ ఫ్లూ ఎఫెక్ట్ ద్వారా తీవ్రంగా నష్టపోయామని ఇల్లు పూర్తిగా అమ్మి అప్పు తీరుస్తామని చెప్పినా సరే ప్రైవేట్ వ్యక్తులు ఇంట్లోకి చొరబడి మహిళలని విచక్షరహితంగా దాడి చేసి , మొదటి అంతస్తు నుండీ ఇడ్చు కెళ్ళి దాడి చేసిన సంఘటన ఖమ్మం నగరంలో సంచలనం కలిగించింది. మధుర నగరకు చెందిన నర్వనేని నరేష్ నైమిశా దంపతులు, 2024లో మధ్యవర్తులు పోచం అప్పారావు భాస్కర్ సొందు ద్వారా హైదరాబాద్ ఐటి ఏఎస్ఐగా పనిచేస్తున్న రాజ్య నాయక్ పేరు తో నుండి ఏపీజీవీబీ బ్యాంకు ద్వారా లోన్ పొంది అప్పు తీసుకున్నారు. అప్పు కూడా మధ్యవర్తుల ద్వారా నరేష్ నైమిశ ఇంటి పేరు తో వున్న రిజిస్ట్రేషన్, వారికి లోన్ రాధను నమ్మ బలికి పోలీసు అధికారి గా ఉన్న రాజ్య నాయక్ పేరు తో బ్యాంకులో వారి ఆస్తిని తాకట్టు పెట్టి వారికే అమౌంట్ ఇచ్చి ఆస్తిని కాల్ చేసేందుకు సదరు వ్యక్తులు ప్రయత్నం చేశారు. వారి ఆస్తి కొనుగోలు కోసం ఇతరులు ఎవరొచ్చినా సరే భయభ్రాంతులకు గురిచేసి ఆర్థికంగా దెబ్బతీయాలని కుట్ర చేస్తున్నారని బాధ్యత కుటుంబ సభ్యులు ఆరోపించారు. ఈ క్షణమైనా తమపై దాడి చేసి హత్య చేసే అవకాశం ఉందని తక్షణమే తమని రక్షించాలని వేడుకున్నారు.

# జనసేన ఆవిర్భావ పభకు మెగా, అల్లు ఫ్యామిలీ

కాకినాడ, మార్చి 11 జనసేన పార్టీ ఏర్పడి సరిగ్గా 10 ఏళ్ళు పూర్తి చేసుకొని 11వ ఏటలోకి అడుగుపెట్టబోతున్న సందర్భంగా, ఈ నెల మార్చి 14న పిఠాపురం లో కనివిని ఎరుగని రేంజ్ లో గ్రాండ్ గా ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జరగబోతుంది. ఇందుకు సంబంరందించిన ఏర్పాట్లు పెద్ద ఎత్తున జరుగుతున్నాయి. జనసేన పార్టీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ ప్రతీ జిల్లాకు వెళ్లి కార్యకర్తలను, పార్టీ నాయకులను ఆవిర్భావ దినోత్సవాలకు పెద్ద ఎత్తున హాజరు కావాలని పిలుపునిస్తున్నారు. ఇది వరకు జరిగిన ఆవిర్భావ దినోత్సవ వేడుకలు వేరు, ఈసారి జరగబోతున్న వేడుకలు వేడుకలు వేరు. ఇంతకు ముందు పవన్ కళ్యాణ్ కేవలం ఒక పార్టీ అధ్యక్షుడిగా మాత్రమే ఆవిర్భావ దినోత్సవ సభలు నిర్వహించేవాడు. ఇప్పుడు ఆంధ్ర ప్రదేశ్ కి ఉప ముఖ్యమంత్రి హోదాలో నిర్వహించబోతున్నాడు. తనని 70 వేల ఓట్లకు పైగా మెజారిటీ తో గెలిపించిన పిఠాపురం ప్రజలకు కృతజ్ఞతగా పిఠాపురం లోనే ఈ వేడుకలను జరపబోతుండడం ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. ఈ సభకు దాదాపుగా ఆరు లక్షల మంది జనాలు హాజరు అవుతారని టాక్. కేవలం రెండు తెలుగు రాష్ట్రాల్లో ఉన్న అభిమానులే కాకుండా, ఇతర రాష్ట్రాల నుండి కూడా పెద్ద ఎత్తున అభిమానులు హాజరు అయ్యే అవకాశాలు ఉండడం తో ఏర్పాట్లు కూడా వచ్చే వాళ్లకు ఎలాంటి అసౌకర్యం గా ఉండకుండా ఉండేలా ప్లాన్ చేస్తున్నారు. మార్చ్ 14వ తారీఖున సాయంత్రం నాలుగు గంటల నుండి ఈ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ప్రారంభం కానుంది. ఇదంతా పక్కన పెడితే ఒక భారీ విజయం తర్వాత జరుపుకుంటున్న పండుగ కావడంతో, ఈ వేడుకకు మెగా ఫ్యామిలీ మొత్తం హాజరు కాబోతుందా అనే సందేహాలు ఇప్పుడు సోషల్ మీడియా లో వ్యక్తం అవుతున్నాయి. చిరంజీవి నాగబాబు, రామ్ చరణ్, వరుణ్ తేజ్, సాయి ధరమ్ తేజ్ వంటి వారితో పాటు అల్లు అర్జున్, అల్లు అరవింద్ వంటి వారు కూడా పాల్గొనబోతున్నారని టాక్. ఒకవేళ అల్లు అర్జున్, అల్లు అరవింద్ ఈ వేడుకల్లో పాల్గొంటే అభిమానుల ఆనందానికి హద్దులే ఉండవు అనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. ఎందుకంటే చాలా కాలం నుండి మీడియా లో మెగా, అల్లు కుటుంబం మధ్య వివాదాలు ఉన్నాయని వార్తలు వినిపిస్తున్నాయి. మా మధ్య ఎలాంటి విబేధాలు లేవు, మేమంతా ఒక్కటే అనే చాటి చెప్పేందుకే అల్లు ఫ్యామిలీ ఈ ఈవెంట్ కి హాజరు కాబోతున్నట్టు సమాచారం. అంతే కాదు అల్లు అర్జున్ కి అత్యంత ఆప్తుడైన బన్నీ వాసు మార్చి 14న జరగబోయే ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు సోషల్ మీడియా మ్యానేజర్ గా వ్యవహరిస్తున్న సంగతి తెలిసిందే. రీసెంట్ గానే ఆయన పాలకొల్లు కి సంబంధించిన అనేక మందిని జనసేన పార్టీ లో నాదెండ్ల మనోహర్ సమక్షం లో చేర్పించాడు.

# మూడో సంతానం, ఆవు దూడ ఆర్థిక సాయం

## విజయనగరం ఎంపీ సంచలన నిర్ణయ్

విజయనగరం, మార్చి 11, విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఇటీవల జనాభా పెరుగుదల కోసం అందరూ ప్రయత్నించాలని, ఎక్కువమంది పిల్లల్ని కనాలని పిలుపునిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్ఫూర్తితో ఎంపి కలిశెట్టి ఆ దిశగా ప్రజలను ప్రోత్సహించేందుకు అడుగులు వేశారు.

మూడవ బిడ్డకు జన్మనిచ్చిన మహిళలకు ప్రోత్సాహకాలను అందించనున్నట్లు తెలిపారు. తన విజయనగరం పార్లమెంట్ పరిధిలో ఎవరైనా మూడో బిడ్డకు జన్మనిస్తే ప్రోత్సాహకాలు కల్పిస్తానని ప్రకటించారు. మూడో బిడ్డ.. ఆడపిల్ల అయితే 50వేలు ఇస్తానని, మగ బిడ్డ పుడితే ఆవు, దూడ ఇస్తానని ప్రకటించారు. తనకు ప్రతినెల 3 లక్షల వరకు జీతభత్యాలు వస్తాయని ఆ మొత్తం నగదు ఈ తరహా ప్రోత్సాకానికే ఇస్తానని తెలియజేశారు. ఇది కేవలం తాను ఎంపీ పదవి ఉన్నంత వరకే కాదని శాశ్వతంగా కొనసాగిస్తానని అన్నారు. ఎంపీ కలిశెట్టి తీసుకున్న నిర్ణయంపై హర్షం వ్యక్తం చేస్తున్నారు జిల్లా వాసులు. తన తల్లి నేర్పిన సంస్కారంతో ప్రజలకు సేవ చేస్తున్నానని, తనకు ఆరుగురు అక్కచెల్లెళ్లు, ఒక కుమార్తె ఉన్నారని తెలిపారు.

తన కుటుంబంలో ఇంత మంది మహిళలు ఉండటం తనకు ఎంతో ఆనందాన్ని కలిగిస్తుందని, వారు తన పట్ల చూపిస్తున్న ప్రేమాభిమానాల వల్లే మహిళల కోసం ప్రత్యేకంగా ఈ నిర్ణయం తీసుకున్నానని అన్నారు. తొలిసారి ఎంపీగా ఎన్నికైన కలిశెట్టి అప్పలనాయుడు అనేక వినూత్న కార్యక్రమాలతో ముందుకు వెళ్తున్నారు. ఢిల్లీలో తన క్వార్టర్స్ నుంచి పార్లమెంట్ వరకు సైకిల్‌పై ప్రయాణం చేసి అందరి దృష్టి ఆకర్షించారు. ఢిల్లీలో పెరుగుతున్న వాయు కాలుష్యము తగ్గించాలంటే అందరూ సైకిళ్లు లేదా కాలుష్యం విడుదల కాని విధానాలను వినియోగించాలని కోరారు. అంతే కాకుండా తెలుగు భాష పరిరక్షణ కోసం పలు కార్యక్రమాలు చేపట్టారు.

ఇటీవల ప్రయాగరాజ్‌లో జరిగిన మహ కుంభమేళాలో తెలుగు వారి కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్య నాథ్‌ను కోరి తెలుగువారి సౌకర్యాల కోసం కృషి చేశారు.

ఇప్పటివరకు డిల్లీలో జరిగిన పార్లమెంట్ సమావేశాలకు ఒక్క రోజు కూడా గైర్హాజరు కాకుండా క్రమం తప్పకుండా అన్ని సమావేశాలకు హాజరై పూర్తిస్థాయి హాజరు కనబరిచిన ఎంపీగా రికార్డ్ సృష్టించారు. ఇలా అనేక వినూత్న కార్యక్రమాలతో ముందుకు వెళ్తూ పలువురి మన్ననలు పొందుతున్నారు.

# బీజేపీ టార్గెట్ ఫిక్స్ చేసుకుందా

రాజమండ్రి, మార్చి 11, బిజెపి రాష్ట్ర మాజీ అధ్యక్షుడు సోము వీర్రాజు కి ఎమ్మెల్సి సీటు దక్కింది. ఖాళీ అయిన 5 ఎమ్మెల్సీ స్థానాల్లో మూడు టిడిపి, ఒకటి జనసేన తీసుకోగా పట్టుబట్టి మరి బిజెపి మరొకటి తీసుకుంది. ఇంతవరకు బానే ఉంది కానీ ఆ ఒక్క సీటు ని బిజెపి హోమ్ వీర్రాజు కు కట్ట బెట్టడం పై టిడిపి శ్రేణుల నుండి విమర్శలు ఎక్కువవుతున్నాయి. సోము వీర్రాజు బిజెపికి అత్యంత నమ్మకమైన వ్యక్తి. పార్టీకి పూర్తిగా అంకితమైపోయిన నాయకుడు. అంతవరకు ఓకే కానీ మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డికి సానుభూతిపరుడుగా టిడిపి శ్రేణులు భావిస్తుంటాయి. ఎందుకంటే గతంలో చంద్రబాబు నాయుడు పై ఆయన చేసిన విమర్శలే కారణం. బిజెపికి రాష్ట్ర అధ్యక్షుడుగా ఆయన ఉన్న సమయంలో టిడిపి అంటే మండిపడుతుండేవారు. ఆయన అధికంగా చేసిన విమర్శలు తెలుగుదేశం పైనే. దానితో ఇప్పుడు ఎమ్మెల్సీ స్థానాన్ని ఆయనకు ఎలా కేటాయిస్తారు అంటూ క్షేత్రస్థాయి టిడిపి కార్యకర్తలు నుండి అసహనం వ్యక్తం అవుతోంది. నిజానికి ఈ సీటును బిజెపికి చెందిన ఉత్తరాంధ్ర నాయకుడు మాధవ్ కి కేటాయిస్తారని ప్రచారం జరిగింది. కానీ సడన్ గా సోము వీర్రాజు పేరు ఖరారైంది. ప్రస్తుతానికి శాసనమండలిలో వైసిపిదే బలం. అక్కడ తమ వాయిస్ బలంగా వినిపించడానికి కూటమి నాయకులు వైసిపి పాలన లో జరిగిన తప్పులను ఎండగట్టే నాయకులకే ఎమ్మెల్సీ సీట్లు కట్టబెడుతోంది. టిడిపి నుంచి గ్రీష్మ, జనసేన నుండి నాగబాబు ఆకోవకు చెందినవారే. బిజెపి నుండి మాత్రం గతంలో టిడిపి పై విమర్శలు చేసిన సోమ వీర్రాజుకి ఎమ్మెల్సీ సీటు ఇస్తే ఆ స్థాయిలో వైసీపీపై విరుచుకుపడతారా అని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు తెలుగు తమ్ముళ్లు. సోము వీర్రాజు మెగా ఫ్యామిలీకి సన్నిహితుడు. ఆయన గతంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు అయిన వెంటనే హైదరాబాద్ వెళ్లి మరీ మెగా ఫ్యామిలీని కలిసి వచ్చారు. ప్రస్తుతం సోము వీర్రాజుకి ఎమ్మెల్సీ సీటు దక్కడం వెనక జనసేన అధిపతి పవన్ కళ్యాణ్ రిఫరెన్స్ పని చేసింది అంటున్నారు. ఏపీలో ఎలాగైనా బలపడే ప్రయత్నాలు చేస్తున్న బిజెపి తగ్గట్టుగానే వ్యూహాలు పన్నుతోంది. అందులో భాగంగానే తమకు అత్యంత నమ్మకంగా ఉండే సోము వీర్రాజుకు ఎమ్మెల్సీ సేటు కేటాయించేలా చేసింది. ప్రస్తుతం ఏపీలో ఉన్న బిజెపి నాయకుల్లో అంతో ఇంతో మాస్ ఇమేజ్ ఉన్నది సోము వీర్రాజు కు మాత్రమే. ఆయనకు ఎమ్మెల్సీ కేటాయించడం ద్వారా కార్యకర్తలకు ఒక మెసేజ్ పంపినట్టు ఉంటుందని మరింతమంది బిజెపి వైపు తిరిగే ఛాన్స్ ఉంటుందనేది వారి ఆలోచన. మాధవ్ తో పోలిస్తే సోము వీర్రాజు కాస్త దూకుడుగా ఉండే వ్యక్తి. ఇది పార్టీని మాస్ లోకి తీసుకువెళ్లడానికి ఉపయోగపడుతుందని పార్టీ అధిష్టానం భావిస్తుంది.

2027లో ఖాళీ అయ్యే ఎమ్మెల్సీ స్థానాల్లో మాధవ్ కి సీటు ఇవ్వడం ద్వారా ఎన్నికలకు దగ్గరలో ఉత్తరాంధ్ర ప్రజలకు కూడా న్యాయం చేశామనే మెసేజ్ పంపే ఆలోచన బిజెపి హై కమాండ్ చేస్తోంది. అయితే కూటమిలో చేరింది అన్న ఒకే ఒక కారణంతో రాష్ట్రంలో ఖాళీ అయ్యే ప్రతి పదవి లోనూ బిజెపి వాటాకు రావడం పై అసహనం వ్యక్తం చేస్తున్నాయి టీడీపీ శ్రేణులు. ఇప్పటికే ఒక రాజ్యసభను ఆర్ కృష్ణయ్య కోసం తీసుకుపోయారు.

విజయసాయి రెడ్డి ఖాళీ చేసిన స్థానాన్ని కూడా బిజెపి అడుగుతోంది. అది కాకుండా ప్రస్తుతం ఖాళీ అయిన ఎమ్మెల్సీ స్థానాల్లోనూ ఒకటి బీజేపీ పట్టుకుపోవడం అది కూడా చంద్రబాబుపై గతంలో విమర్శలు గుప్పించిన సోము వీర్రాజు కు కేటాయించడం పై టీడీపీ శ్రేణులకు మింగుడు పడడం లేదు.

# పార్టీ విధేయులకు పెద్ద పీట

విజయవాడ, మార్చి 11, సస్పెన్స్ వీడిపోయింది. దాదాపు నెల రోజులుగా టీడీపీ నుండి ఎవరు ఎమ్మెల్సీలు అవుతారంటూ జరుగుతున్న చర్చకు తెరపడింది . కావలి గ్రీష్మ, బీద రవిచంద్ర, భీటీ నాయుడు పేర్లను టీడీపీ తరపున ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సి అభ్యర్థులు గా ప్రకటించారు చంద్రబాబు నాయుడు. మొత్తం ఐదు సీట్లు ఖాళీ అవగా మూడు టిడిపి, ఒకటి జనసేన, మరొకటి బిజెపి తీసుకున్నాయి.


జనసేన తరఫున ఇప్పటికే కొణిదెల నాగబాబు నామినేషన్ వేశారు. టిడిపి నుంచి చాలామంది ఆశావహులు పోటీపడినా చంద్రబాబు మాత్రం పై ముగ్గరికే ఎమ్మెల్సి లుగా స్థానం కల్పించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్ ప్రతిభా భారతి కుమార్తె గా 2017లో టిడిపిలో చేరిన కావలి గ్రీష్మ తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గా, రాజాం నియోజకవర్గం ఇన్చార్జిగా పనిచేశారు. 2022లో ఒంగోలులో జరిగిన మహానాడు వేదికపై అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని టార్గెట్ చేస్తూ గ్రీష్మ ఇచ్చిన స్పీచ్ టిడిపి క్యాడర్లో జోష్ నింపింది. అలాగే పార్టీ అధిష్టానం దృష్టిలో ఫైర్ బ్రాండ్ గా ఒక గుర్తింపుని తీసుకొచ్చింది. "మిస్టర్ సీయం " అంటూ జగన్ పై ఆమె విరుచుకుపడిన తీరు ఆమెను ఒక లీడర్ గా చాలామంది దృష్టిలో పడేలా పడేలా చేసింది. పార్టీ అధికారంలోకి రాగానే ఆమెకు కీలక పదవి గ్యారెంటీ అని అందరూ భావించారు. ఫైర్ బ్రాండ్ ఇమేజ్ కి తోడు మహిళా, దళిత అనే అంశాలు కూడా దృష్టిలో పెట్టుకుని చంద్రబాబు ఎమ్మెల్సీ స్థానాన్ని గ్రీష్మ కు కేటాయించారు. బెందుల తిరుమల నాయుడు అలియాస్ బీటీ నాయుడు ఉమ్మడి కర్నూలు జిల్లాకు జుమల దిన్నె గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు. 1994లో టిడిపిలో చేరిన బీటీ నాయుడు 1996 నుండి మూడు సార్లు రాష్ట్ర కార్యదర్శిగా పనిచేశాడు. కడప అనంతపురం పార్లమెంటు నియోజకవర్గాల ఇన్చార్జిగా పనిచేసిన నాయుడు 2009, 2014 ఎన్నికల్లో కర్నూలు నుండి లోక్ సభకు పోటీ చేసి ఓడిపోయాడు.

అయినా పార్టీ కి ఆయన చేసిన సేవలను గుర్తించిన చంద్రబాబు 2019లో టిడిపి నుండి ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చారు. ఇప్పుడు మరోసారి దాన్ని కంటిన్యూ చేస్తూ శాసనమండలికి ఎంపిక చేశారు తొలిసారిగా ఛాన్స్ దక్కించుకున్నారు గ్రీష్మ. ఆమె తల్లి ప్రతిభాభారతి సీనియర్ నేత. 1983 నుంచి 1999 వరకు వరుసగా ఎమ్మెల్యేగా గెలుస్తూ వచ్చారు. ఉమ్మడి ఏపీ శాసనసభ మహిళా స్పీకర్ గా గుర్తింపు దక్కించుకున్నారు. అయితే ఆమె 2004, 2009, 2014లో ఓడిపోతూ వచ్చారు. అందుకే చంద్రబాబు 2019, 2024 ఎన్నికల్లో ప్రతిభా భారతికి ఛాన్స్ ఇవ్వలేదు. అయితే తన బదులు కుమార్తె గ్రీష్మకు అవకాశం కల్పించాలని ఆమె చాలాసార్లు కోరారు. ఇప్పుడు ఎమ్మెల్సీ రూపంలో అవకాశం కల్పించారు చంద్రబాబు. 2019లో వైసీపీఅధికారంలోకి వచ్చింది. తెలుగుదేశం పార్టీ నేతలపై విరుచుకుపడేది. ఆ సమయంలోనే టిడిపి మహానాడు తో పార్టీ శ్రేణులు యాక్టివ్ అయ్యాయి. ప్రకాశం జిల్లాలో ఏర్పాటు చేసిన మహానాడు టిడిపి పరిస్థితిని మార్చింది. మహానాడు వేదికగా కావలి గ్రీష్మ ప్రసంగం ఆకట్టుకుంది. ఏకంగా ఆమె తొడగొట్టి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి గట్టి సవాల్ చేశారు. మండలి లో అటువంటి ఫైర్ బ్రాండ్ మహిళా నేత ఉండాలని చంద్రబాబు భావించారు. అందుకే ఎమ్మెల్సీగా ఛాన్స్ ఇచ్చినట్లు తెలుస్తోంది.. ఉమ్మడి నెల్లూరు జిల్లా ఇసుకపల్లె గ్రామానికి చెందిన బీద రవిచంద్ర యాదవ్ యాదవ్ కు బీసీ నాయకుడుగా మంచి గుర్తింపు ఉంది. నెల్లూరు జిల్లా టిడిపి అధ్యక్షుడిగా, రాష్ట్ర తెలుగు యువత అధ్యక్షుడిగా, ఆంధ్రప్రదేశ్ ఆక్వా అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా పనిచేసిన అనుభవం రవి చంద్రకు ఉంది. 2015లో తొలిసారి ఎమ్మెల్సీ అయ్యారు. నెల్లూరు జిల్లాలో సోమిరెడ్డి,నారాయణ లాంటివారు ఉన్నా పార్టీ వ్యవహారాలు రవిచంద్రకే అప్పగించేవారు. ఆనం రామనారాయణ రెడ్డి పార్టీలో చేరాక మాత్రం వారిరువురి మధ్య అంతగా పొసగడం లేదన్న వార్తలు ఉన్నాయి. అయితే అటు చంద్రబాబు ఇటు లోకేష్ ఇద్దరికీ సన్నిహితుడు కావడం 1999 నుండి పార్టీని అంటి పెట్టుకుని ఉండడం బీద రవిచంద్ర కు కలిసి వచ్చింది. దానితో చంద్రబాబు పార్టీ తరఫున ఎమ్మెల్సీ అభ్యర్థిగా బీద రవిచంద్ర ను ఎంపిక చేశారు. ఈసారి మూడు స్థానాలను వెనుకబడిన బలహీన వర్గాలకే కేటాయించాలని చంద్రబాబు భావించడంతో దళిత బిసి వర్గాల నుండి అభ్యర్థులను ఎంపిక చేసినట్టు పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

# పక్కా వ్యూహాలతో కోటంరెడ్డి

నెల్లూరు, మార్చి 11, (నెల్లూరు రూరల్ టీడీపీ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి.. ఈ పేరు చెప్తేనే ఇప్పుడు వైసీపీ ఉలిక్కిపడే పరిస్థితి నెలకొంది. వైసీపీ అధికారంలో ఉండగా ఎన్నికలకు సుమారు ఏడాది ముందు అధికార పార్టీలో ఉండి అసమ్మతి బావుట ఎగురవేశారు ఆయన. దాంతో అప్పటి అధికార పార్టీ సందిగ్ధంలో పడింది. కోటంరెడ్డి విమర్శలను కట్టడి చేసేందుకు చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయి. ఎట్టకేలకు కోటంరెడ్డి టీడీపీలో చేరడంతో.. పార్టీ ఫిరాయింపు చట్టం కింద ఆయనపై ఎన్నికల ముందు అనర్హత వేటు వేయించింది. సీన్ కట్ చేస్తే ఆయన సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ నుంచి ఘన విజయం సాధించారు. ఎన్నికలకు ముందు వరకు వైసీపీపై ఓ రేంజ్‌లో విమర్శలు వినిపించిన ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఆ తర్వాత సైలెంట్ అయ్యారు. ఎన్నికల వరకే రాజకీయాలు ఆ తర్వాత అభివృద్ధి తన అజెండా అంటూ ముందుకు సాగుతున్నారు. నియోజకవర్గాల్లో కార్యకర్తలను ఆప్యాయంగా పలంకరించడం, ప్రజలకు అవసరమైన సౌకర్యాల కల్పనకు కావాల్సిన చర్యలు చేపడుతూ ముందుకెళ్తున్నారు. ఈ క్రమంలోనే అభివృద్ధి పనులకు అధిక ప్రాధాన్యం ఇస్తున్న ఆయన దేశంలో మొట్టమొదటిసారిగా రికార్డు సృష్టించబోతున్నారు. ఏ ఎమ్మెల్యే చేయని విధంగా మొదటిసారిగా 105 పనులకు శంకుస్థాపనలు చేసేందుకు మార్చి 9 న ఉదయం 6 గంటల 30 నిమిషాల నుండి రాత్రి 10 గంటల వరకు యాక్షన్ ప్లాన్ రెడీ చేసుకున్నారు. మరో వారం రోజుల్లో 198 పనులకు శ్రీకారం చుట్టి మొత్తం 303 అభివృద్ధి పనులకి సంఖస్థాపన చేయబోతున్నారు. 60 రోజుల్లో పనులు పూర్తి చేయించి.. మే 20న ప్రజలకు అంకితం ఇస్తామంటున్నారు.. అభివృద్ధి పనులకు ఈ స్థాయిలో శంకుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే ఇప్పటివరకు దేశంలో ఎవరూ లేరని చెప్పవచ్చేమో. అలాంటి అరుదైన రికార్డును తన ఖాతాలో వేసుకోవడానికి ఇటు ప్రభుత్వ పెద్దలు, అటు అధికారులతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతున్నారు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి. ఒకసారి కాదు రెండుసార్లు కాదు నాలుగు సార్లు కూడా ఎమ్మెల్యేగా పనిచేసిన చాలామంది నేతలు నెల్లూరు జిల్లాలో ఉన్నారు. అప్పటి ఉమ్మడి జిల్లాలో కోటంరెడ్డిలా హ్యాట్రిక్ కొట్టిన ఎమ్మెల్యేలు కూడా ఉన్నారు. ఎమ్మెల్యేగా వరుస విజయాలను అందుకుంటున్న కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి భవిష్యత్తులో నెల్లూరు రూరల్ సెగ్మెంట్లో తనకు ఎదురులేకుండా చేసుకునేందుకు ఫౌండేషన్ పటిష్ట పరుచుకునే పనిలో పడ్డట్లు కనిపిస్తున్నారు. స్వపక్షంలో ఉండి విపక్షాన్ని ఇరుకున పెట్టే నేతలు ఎంతోమంది ఉంటారు. అయితే స్వపక్ష నేతలను తన పనితీరుతో సందిగ్ధంలోకి నెట్టే నేతలు కొందరే ఉంటారు. అటువంటి వారిలో కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఒకరు అని రాజకీయ వర్గాల్లో ఎవరైనా టక్కున చెప్పే విధంగా ఆయన వైఖరి ఉంటుంది. ఎమ్మెల్యే పదవిని సుదీర్ఘకాలం చేపట్టాలని, ఆ పదవి తనను విడిచి వెళ్ళకుండా ఉండాలంటే ప్రజాక్షేత్రంలో చేయాల్సిన పనులన్నీ చేయడంతో పాటు, నియోజకవర్గాన్ని అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్‌గా మార్చాలని కోటంరెడ్డి భావిస్తున్నారంట. మొత్తానికి అభివృద్ధికి సంబంధించి ఆయన గీస్తున్న భారీ స్కెచ్‌తో మిగిలిన ఎమ్మెల్యేలపై ప్రజల నుంచి తీవ్ర వత్తిడి పెరగడం ఖాయంగా కనిపిస్తుంది.

# పర్యాటకం.. ఐదవ స్థానంలో తెలంగాణ




**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి: మార్చి 11,** పర్యాటకులను ఆకర్షించేందుకు తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు సత్ఫలితాలను ఇస్తున్నట్లు కనిపిస్తోంది. కేంద్ర పర్యాటక శాఖ విడుదల చేసిన 2024కు సంబంధించిన వార్షిక నివేదిక గణాంకాలు కూడా ఇదే విషయాన్ని చెబుతున్నాయి. దేశీయ టూరిస్టులు, విదేశీ పర్యాటకలకు సంబంధించిన వార్షిక నివేదికతో పాటు డిసెంబర్ నెల గణాంకాలను ఈ నివేదిక వేర్వేరుగా వెల్లడించింది. దేశీయ, విదేశీ టూరిస్టులను ఆకర్షించడంలో మెరుగైన ప్రదర్శనను కనబర్చింది. 2024 21,01,020 మంది దేశీయ టూరిస్టులను ఆకర్షించి దేశంలో టాప్‌బె నిలిచింది. 23.92 శాతంతో ఢిల్లీ మొదటి స్థానంలో, 20.04 శాతంతో మహారాష్ట్ర రెండోస్థానంలో 7.43 శాతంతో కేరళ మూడోస్థానంలో, 6.99 శాతంలో తమిళనాడు నాలుగో స్థానంలో ఉండగా.. తెలంగాణ ఐదో స్థానంలో నిలిచింది. 2024 జనవరి- డిసెంబర్ మధ్య కాలంలో దేశంలో దేశీయ టూరిస్టులు 3,02,30,507 మంది పర్యటించారు. వీరిలో 6.95 శాతం మంది తెలంగాణలో పర్యటించారు. 2023లో 2,78,77,640 మంది పర్యాటకులను ఆకర్షించగా.. ఇందులో రాష్ట్రానికి వచ్చిన వారు 6.7 శాతం మంది అని కేంద్రం వెల్లడించింది. గతేడాది తెలంగాణలో పర్యటించిన పర్యాటకుల్లో పురుషులు 65.83 శాతం కాగా.. మహిళలు 34.17 శాతం ఉన్నట్లు పేర్కొంది. దేశీయ టూరిస్టులను ఆకర్షించడంలో 2024లో దేశంలో ఐదోస్థానంలో నిలిచిన తెలంగాణ.. విదేశీ పర్యాటకుల విషయంలో మాత్రం వెనుకబడిపోయింది. దీంతో విదేశీ టూరిస్టుల వార్షిక నివేదికలో టాప్ చోటు దక్కలేదు. అయితే గతేడాది డిసెంబర్ నెలలో మాత్రం తెలంగాణకు వచ్చే విదేశీ పర్యాటకులు పెరిగారు. 2024- డిసెంబర్‌లో దేశానికి 10,28,765 మంది వచ్చారు. వీరిలో 4.67శాతం మంది తెలంగాణకు వచ్చినట్లు కేంద్రం చెప్పింది. దీంతో డిసెంబర్ జాబితాలో మాత్రం ఐద స్థానంలో నిలిచింది. తెలంగాణకు వస్తున్న విదేశీ పర్యాటకుల్లో ఎక్కువ మంది సెలవు రోజుల్లో గడపడానికి, వ్యాపార లావాదేవీల కోసం, మెడికల్ అవసరాల నిమిత్తం వచ్చే వారే ఎక్కువగా ఉన్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. ఇందులో అమెరికా నుంచి వచ్చిన వారు 24.38 శాతం, యూకే నుంచి 11.48 శాతం, ఆస్ట్రేలియా నుంచి 10.33 శాతం, బంగ్లాదేశ్ నుంచి 5.91 శాతం, కెనడా నుంచి 5.73 శాతం మంది ఉన్నారు. డిసెంబర్ నెలలో తెలంగాణకు వచ్చిన విదేశీ పర్యాటకుల్లో 54 శాతం మంది పురుషులు ఉండగా.. 46 శాతం మంది మహిళలు ఉన్నారు.

## వాసం శెట్టికి ఏమైంది

కాకినాడ, మార్చి 11,పార్టీలో చేరిన కేవలం నెల రోజుల వ్యవధిలోనే ఎమ్మెల్యే టిక్కెట్టు దక్కించుకుని, ఎన్నికల్లో గెలిచారు. ఎవ్వరూ ఊహించని విధంగా మంత్రి పదవిని దక్కించుకున్న అదృష్టవంతునిగా ఏపీ కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేరు మార్మోగిపోయింది.. అయితే ఎంత తక్కువ వ్యవధిలో ఓ మంత్రి స్థాయి వరకు ఎదిగారో.. అంతే తక్కువ సమయంలో ఆయన పనితీరుపై విమర్శలు ఎదుర్కొన్నారు. పార్టీ అంతర్గత మీటింగ్‌లో టీడీపీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు అసహనం వ్యక్తం చేసిన ఆడియో బయటకు వచ్చి సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టింది. ఆ తరువాత అసెంబ్లీకి ఆలస్యంగా వస్తున్నారని స్పీకర్ అయ్యన్నపాత్రుడు కూడా వ్యాఖ్యానించడం.. ఇలా వరుసగా ఎదురైన చేదు అనుభవాలు మంత్రి వాసంశెట్టి సుభాష్‌కు ఒకింత ఇబ్బందికి గురిచేశాయి. అయితే రామచంద్రపురం నియోజకవర్గంలో ఇప్పుడు ఆయన తండ్రి వాసంశెట్టి సత్యం చర్యల ద్వారా వాసంశెట్టి సుభాష్ ఇబ్బంది ఎదుర్కొంటున్నట్లు తెలుస్తోంది. ఆయన తండ్రి వాసంశెట్టి సత్యం నియోజకవర్గంలో అంతా తానై వ్యవహరిస్తున్నారని.. మరోవైపు పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారిని సైతం పక్కన పెడుతున్నారని క్యాడర్ లో వినిపిస్తోంది. రామచంద్రపురంలో ఒకప్పటి టీడీపీ క్యాడర్ అంతా అంటీ ముట్టనట్టు వ్యవహరిస్తున్నారు. దీనికి ప్రధానంగా మంత్రి సుభాష్ తండ్రి సత్యం చర్యలే కారణమన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అప్పట్లో సుభాష్ అభ్యర్థిత్వాన్ని వ్యతిరేకించిన వారిని పనిగట్టుకుని పక్కన పెట్టి ఎందులోనూ ప్రాధాన్యత ఇవ్వడం లేదన్నది మరో ఆరోపణ. ఇదిలా ఉంటే పార్టీ కార్యకర్తల నుంచి అధికారుల వరకు అంతా మంత్రి సుభాష్ తండ్రి సత్యం పేరునే జపం చేయడం.. ప్రతీ అభివృద్ధి పనుల విషయంలోనూ ఆయన పేరు పనిగట్టుకుని చెప్పించుకోవడం ఇక్కడ అసలు ఎమ్మెల్యే సుభాష్‌నా లేక ఆయన తండ్రి సత్యంనా అన్నంతగా సామాన్య ప్రజలు కన్ఫ్యూజ్ అవుతున్నారని గుసగుసలు వినిపిస్తున్నాయి.. ఇంకా విచిత్రం ఏంటంటే మంత్రి సుభాష్ నియోజకవర్గంలో లేకపోయినా అన్నీ తానై మంత్రి తండ్రి వాసంశెట్టి సత్యం కానిచ్చేయడం, దానికి అధికారులు సైతం హాజరు అవ్వడం, ఆపై పబ్లిక్ రిలేషన్స్‌శాఖ అధికారులు సైతం ఆయన పేరుమీదే ప్రెస్‌నోట్ రిలీజ్ చేయడం కనిపిస్తోందని కొందరు బహిరంగంగానే విమర్శిస్తున్నారు...మంత్రి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం ఎలాంటి రాజకీయ పదవిలో లేరు. మంత్రికి తండ్రి కావడంతో సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ఛైర్మన్‌గా కొనసాగుతున్నారు. అదే పేరుతోనే నియోజకవర్గంలో అంతా చక్రం తిప్పుతున్నారని, వాసంశెట్టి సుభాష్ విజయం కోసం పనిచేసిన వారిని సైతం పట్టించుకోవడం లేదని క్యాడర్ అసంతృప్తిగా ఉంది. రామచంద్రపురం నియోజకవర్గంలో ఇటీవల మహాశివరాత్రిని పురస్కరించుకుని నిర్వహించిన కార్యక్రమాల్లో మంత్రి వాసంశెట్టి సుభాష్ కంటే ఆయన తండ్రి సత్యం పేరే ప్రముఖంగా వినిపించింది. స్థానికంగా ఏమైనా ప్రకటనలు వచ్చినా వాసంశెట్టి ఫౌండేషన్ ఛైర్మన్ పేరుతోనే వెలువడుతున్నాయి. చాలా కార్యక్రమాల్లో మంత్రి సుభాష్ కంటే ఆయన తండ్రి వాసంశెట్టి సత్యం పేరు ఎక్కువగా వినిపిస్తోందని చెబుతున్నారు. అన్నీ తానై తండ్రి నడిపిస్తున్నా.. మంత్రి వాసంశెట్టి సుభాష్ ఏం చేస్తున్నారని పార్టీ శ్రేణులు గుర్రుగా ఉన్నాయని తెలుస్తోంది.

## డ్యాన్స్ తో ఉత్సాహం నింపిన ఎమ్మెల్యే

**సికింద్రాబాద్. ప్రజాబలం ప్రతినిధి:** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు పెద్ద ఎత్తున కార్యక్రమానికి చేరుకొని నృత్యాలు చేస్తూ సందడిగా గడిపారు. మహిళా దినోత్సవ వేడుకల్లో భాగంగా ఎమ్మెల్యే శ్రీ గణేష్ నృత్యం చేస్తూ అందరిలో ఉత్సాహం నింపారు. మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పలు పథకాలను ప్రారంభించినట్లు ఎమ్మెల్యే శ్రీ గణేష్ తెలిపారు. ఇందిరా మహిళా శక్తి మిషన్ కింద మహిళల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు తెలిపారు. మహిళా దినోత్సవ వేడుకల్లో భాగంగా నిర్వహించిన అభివృద్ధి కార్యక్రమాలకు కంటోన్మెంట్ లోని మహిళలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా మహిళలకు నిర్వహించిన పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులను అందజేశారు. తెలంగాణలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం అనేక కార్యక్రమాలు తీసుకుంటుందని అన్నారు.

# ఇక కొడాలి నాని వంతు..



విజయవాడ, మార్చి 11, ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఒక్కటే చర్చ. అదే కొడాలి నాని అరెస్ట్ ఎప్పుడు. అటు టీడీపీ క్యాడర్‌లో..ఇటు ప్రజల్లో ఇదే హాట్ టాపిక్‌గా కొనసాగుతూ వచ్చింది. ఇదే రోలో వల్లభనేని వంశీ పేరు కూడా వినిపించేది. కట్ చేస్తే 15 రోజుల కిందే ఆయన అరెస్ట్ అయ్యారు. విజయవాడ సబ్ జైలులో ఉన్నారు.పది రోజుల క్రితం పోసాని కృష్ణమురళిని కూడా హైదరాబాద్‌లో అరెస్ట్ చేశారు ఏపీ పోలీసులు. ఆ తర్వాత పలు కేసుల విషయంలో ఆయనను వరుస పెట్టి విచారణ చేస్తున్నారు. ఇక ఇప్పుడు కొడాలి నాని వంతు వచ్చిందంటున్నారు టీడీపీ క్యాడర్. కానీ ఆయన అరెస్ట్ ఎప్పుడంటూ సోషల్ మీడియాలో పోస్టులతో హోరెత్తిస్తున్నారు.వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు చాలా మంది నేతలు నోటికి ఎంతొస్తే అంత మాట్లాడారని గుర్తు చేస్తున్నారు తెలుగు తమ్ముళు. ఇప్పుడు కూటమి పవర్‌లో ఉండటం..పలువురి నేతలను అరెస్ట్ చేయడంతో ఎందుకొచ్చిన తంటా అని నోరు మెదపడం లేదు నేతలు. అయితే ఇప్పుడు సైలెంట్‌గా ఉంటున్నప్పటికీ..వైసీపీ హయాంలో ఇష్టం వచ్చినట్లు మాట్లాడిన వారిని అసలు వదిలిపెట్టొదని టీడీపీ క్యాడర్ అధిష్టానం మీద ప్రెజర్ పెడుతోంది. దీంతో అన్ని వివరాలు రెడ్ బుక్‌లో ఉన్నాయి. దాని ప్రకారం అంతా జరిగిపోతుందని చెబుతున్నారట టీడీపీ పెద్దలు.ఈ క్రమంలో మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ జైలులో ఉన్నారు. ఆయన మీద బలమైన సెక్షన్లతో కేసులు పెట్టారు. బెయిల్ రావడానికి చాలా సమయం పడుతుంది. ఇక పోసాని కృష్ణమురళి విషయంలోనూ ఇలాగే ఉంది. ఆయనను ఏపీలోని పలు పోలీస్ స్టేషన్లకు తిప్పుతున్నారు. కేసులు కూడా లెక్కకు మిక్కిలి ఉన్నాయి. ఇక ఈ ఇద్దరి తర్వాత ఎవరూ అంటే వైసీపీలో ఫైర్ బ్రాండ్‌గా పేరున్న మరో నేత పేరు కీలకంగా వినిపిస్తోంది. టీడీపీ కార్యకర్తల వేళ్లన్నీ మాజీ మంత్రి కొడాలి నాని వైపే చూపిస్తున్నాయి.అసలు ఆయన ఎక్కడ ఉన్నారో కూడా ఎవరికీ తెలియడం లేదంటున్నారు. కొడాలి నాని ఈ మధ్య వంశీని అరెస్టు చేసినప్పుడు జగన్ ములాఖత్‌కు వెళ్తే ఆయనతో పాటు కనిపించారు. ఇప్పుడు ఆయన మీద కూడా కేసులు పెట్టడానికి సిద్ధం అవుతోందని అంటున్నారు. నాని కూడా ఒకటి కాకపోతే ఎన్ని కేసులైనా పెట్టుకోనివ్వండి అంటూ స్టేట్‌మెంట్ ఇచ్చారు.అయితే బయటికి గంభీరంగా ఉన్నప్పటికీ..కొడాలి నానిని కూడా అరెస్ట్ భయం వెంటాడుతోందట. నెక్ట్స్ అరెస్ట్ తనదేనని ఆయన మానసికంగా సిద్ధమై ఉన్నారన్న టాక్ వినిపిస్తోంది. ఈ క్రమంలోనే ఏదైతే గద్దెందని ఆయన వాయిస్‌లో బేస్ పెంచారని అంటున్నారు.కొడాలి నానిని రెండు రకాలు రౌండప్ చేస్తారన్న టాక్ వినిపిస్తోంది. అవినీతి కేసులతో పాటు చంద్రబాబు, అనుచిత వ్యాఖ్యలు చేశారన్న దాని మీదనే కేసులు పెడతారన్న టాక్ వినిపిస్తోంది. పోసాని కేసుల మాదిరిగానే అని అంటున్నారు. చంద్రబాబు, లోకేశ్ కుటుంబాన్ని వ్యక్తిగతంగా తిట్టారని విశాఖ త్రీ టౌన్ పీఎస్‌లో కొడాలి నాని మీద ఇప్పటికే కేసు నమోదు అయింది.ఆ కేసు లింకుతో ఒక దాని తర్వాత ఒకటి అన్నట్లుగా పీటీ వారెంట్లు ఇస్తూ పోతే నాని కూడా ఇబ్బందులు ఫేస్ చేయకతప్పదన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. గతంలో యువగళం పాదయాత్ర సందర్భంగా నారా లోకేష్ మీద హాట్ కామెంట్స్ చేశారు కొడాలి నాని. దాంతో కొడాలి మీద చర్యలకు టీడీపీ క్యాడర్ పట్టుబడుతుందట. అయితే సమయం చూసి నానిని కూడా అరెస్ట్ చేస్తారన్న టాక్ అయితే బలంగా వినిపిస్తోంది. చూడాలి మరి రాబోయే రోజుల్లో ఏం జరగబోతుందో..

# ఇంట గెలిచే ప్రయత్నంలో రాహుల్



“నాతో వచ్చేదెవరు.. యుద్ధం చేసేదెవరు?” అంటూ బాహుబలి సినిమాలో ఓటమి నైరాశ్యంలో ఉన్న సైన్యానికి ధైర్యం చెప్పి కార్యోన్ముఖులను చేసిన సైన్యాధ్యక్షుడి డైలాగ్ అందరికీ గుర్తుండే ఉంటుంది. ఇప్పుడు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పరిస్థితి అలాగే ఉంది. ఓవైపు ప్రత్యర్థి భారతీయ జనతా పార్టీ ముప్పేట దాడి చేస్తోంది. కాంగ్రెస్ చేతిలో ఉన్న ఒక్కొక్క రాష్ట్రాన్ని కైవసం చేసుకుంటూ ముందుకెళ్తోంది. వరుసపెట్టి ఎన్నికల్లో గెలుపొందుతూ దూసుకెళ్తోంది. చాణక్యుడి రాజనీతితో పాటు అన్ని రకాల యుద్ధతంత్రాలను అమలు చేస్తూ గెలుపే పరమావధిగా ఆ పార్టీలో ప్రతి ఒక్కరూ కలసికట్టుగా శ్రమిస్తున్నారు. కానీ అందుకు పూర్తి భిన్నమైన పరిస్థితి కాంగ్రెస్‌లో నెలకొంది. నేతలకు స్వార్థ ప్రయోజనాలు, పదవులు, తమ గెలుపు తప్ప పార్టీ గెలుపు ముఖ్యం కాదు. కొందరైతే ఉండేది ఇక్కడ (కాంగ్రెస్‌లో), పనిచేసేది మరో పార్టీ కోసం అన్నట్టుగా ఉన్నారు. ప్రత్యర్థి పార్టీలు ఇచ్చే తాయిలాలకు లొంగిపోయి సొంత పార్టీ ప్రయోజనాలను తాకట్టు పెట్టేస్తున్నారు. ఈ విషయం గ్రహించిన రాహుల్ గాంధీ.. పార్టీని సమూలంగా ప్రక్షాళన చేయాలని నిర్ణయించుకున్నారు. ఇందుకోసం చేపట్టిన రెండ్రోజుల కసరత్తులో ఆయన చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయి.కాంగ్రెస్ పార్టీలో నెలకున్న పరిస్థితులపై అవగాహన పెంచుకున్న రాహుల్ గాంధీ గుజరాత్ పర్యటనలో కుండబద్దలు కొట్టినట్టు మాట్లాడారు. కాంగ్రెస్‌లో ఉంటూ బీజేపీ కోసం పనిచేస్తున్న నేతలు, కార్యకర్తలను గుర్తించాల్సిన అవసరం ఉందని అన్నారు. “గుజరాత్‌లో మా పార్టీలో రెండు రకాల కార్యకర్తలు ఉన్నారు. మొదటి రకం నిజాయితీగా పార్టీ కోసం శ్రమిస్తూ ప్రజలతో మమేకమై ఉన్నారు. రెండో రకం ప్రజలకు దూరంగా బీజేపీకి దగ్గరగా ఉన్నారు. ఆ పార్టీకి బీ-టీమ్‌గా పనిచేస్తున్నారు” అంటూ ఫైర్ అయ్యారు. గుజరాత్‌లో మూడు దశాబ్దాలుగా అధికారం అందుకోలేకపోవడానికి ఈ కోవర్టులే కారణమంటూ నిందించారు. అలాంటి వారు 10 మంది నుంచి 40 మంది వరకు ఉన్నా సరే.. వాళ్లందరినీ పార్టీ నుంచి తొలగించి ఒక సందేశం పంపాలి అని రాహుల్ వ్యాఖ్యానించారు.రాజకీయాలు, చరిత్ర కాలంలో యుద్ధాలు ఒకటే. ప్రేమలో, యుద్ధంలో ఏదైనా సమంజసమే అని దానర్థం. గెలుపు కోసం బీజేపీ వంటి కొన్ని పార్టీలు అన్ని రకాల వ్యూహాలు, యుద్ధ తంత్రాలను అమలు చేస్తుంటాయి. ఆ క్రమంలో ప్రత్యర్థులను తమవైపు తిప్పుకోవడం ఒక వ్యూహం. అలాంటి వ్యూహాలకు సులభంగా చిక్కేది ఎవరంటే.. దేశంలోని కాంగ్రెస్ పార్టీ నేతలే. ఈ పరిస్థితి కేవలం గుజరాత్ వంటి రాష్ట్రానికే పరిమితం కాలేదు. తెలంగాణలోనూ కొందరు నేతలు భారత రాష్ట్ర సమితి కు కోవర్టులుగా పనిచేశారన్న ఆరోపణలు ఎదుర్కొన్నారు. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లోనూ వెతికితే కోవర్టులు చాలా మంది కనిపిస్తారు. పార్టీ గెలిచే అవకాశం లేదన్న నిరాశ, నిస్పృహలు ఆవహించినప్పుడు ఈ తరహా పరిస్థితి ఎక్కువగా తలెత్తుతుంది. ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాల్లో రాజకీయాలు విపరీతమైన ఖర్చుతో కూడుకున్నాయి. తాను గెలిచినా పార్టీ ఓడితే.. ఎన్నికల్లో పెట్టిన ఖర్చు తిరిగి రాబట్టుకొనే అవకాశం ఉండదు. ఇలాంటప్పుడు అధికారంలోకి ఉన్నవారితో చేతులు కలిపితే కనీసం పెట్టుబడి వెనక్కి వస్తుంది అన్నది కొందరి ఆలోచన. కొందరైతే ఇదంతా ఎందుకని.. ఏకంగా గెలుపొందిన తర్వాత పార్టీ ఫిరాయించి మరీ అధికార పక్షంలో చేరిపోతున్నారు. ఎలాగూ స్పీకర్ అధికారపక్షం నుంచే ఉంటారు కాబట్టి పదవీకాలం పూర్తయ్యేవరకు తమ అనర్హత వేటు వంటి చర్యలు ఉండవన్న భరోసా వారికి ఎలాగూ ఉంటుంది. కాంగ్రెస్ నుంచి ఫిరాయించిన స్థాయిలో బీజేపీ వంటి సైద్ధాంతికంగా బలంగా ఉన్న పార్టీల నుంచి జరగవు. అంటే కాంగ్రెస్ పార్టీలో తమ నేతలను కట్టిపడేసే సైద్ధాంతిక బలం కూడా లేదని అర్థమవుతోంది.కాంగ్రెస్ పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం ఎక్కువ అన్న మాట తరచుగా వినిపిస్తూ ఉంటుంది. నిజమే. అది ఏ స్థాయిలో అంటే.. నేతలు పార్టీకి నష్టం కలిగినా ఫర్వాలేదు అన్న స్థాయిలో కుమ్మలాడుకునే స్థాయిలో అక్కడ ప్రజాస్వామ్యం ఉంటుంది. పార్టీ నాయకత్వాన్ని ప్రశ్నిస్తూ సవాళు, విమర్శలు లేవనెత్తినా సరే అక్కడ చెల్లుబాటవుతుంది. ఇటీవల హర్యానా, మహారాష్ట్ర మరియు ఢిల్లీ వంటి రాష్ట్రాల్లో జరిగిన అనేక అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయిన తర్వాత పార్టీలో జాతీయస్థాయిలో అంతర్గత కలహాలు, గందరగోళంతో పోరాడుతోందని స్పష్టంగా తెలుస్తుంది. శశి థరూర్ నుంచి ముంతాజ్ అహ్మద్ వరకు చాలా మంది సీనియర్ పార్టీ నాయకులు పార్టీలో తమ పాత్రలతో సంతోషంగా లేరని బహిరంగంగా వ్యాఖ్యానిస్తున్నారు.పార్టీ నాయకులు మాత్రమే కాదు, ఇండియా కూటమి సభ్యులు కూడా రాహుల్ నాయకత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. ముందు ఇంట నెగ్గి, రచ్చ గెలవాలని.. ఆ క్రమంలో పార్టీలో ప్రక్షాళన చేపట్టి తనవెంట వచ్చే వారిని మాత్రమే ముందుకు తీసుకెళ్లాలని రాహుల్ గాంధీ చూస్తున్నారు. తన నాయకత్వంపై సందేహాలు వ్యక్తం చేస్తున్న నేతలను వదిలించుకునేందుకు ఎత్తుగడలు వేస్తున్నారు. అందులో భాగమే తాజా హెచ్చరికలని రాజకీయ పండితులు భావిస్తున్నారు.


# టీడీపీ అధ్యక్షుడి కారుకు నిప్పు

అన్నమయ్య జిల్లాలో ఉద్రిక్తత నెలకొంది. మంగళవారం ఉదయం రామసముద్రం మండల టీడీపీ అధ్యక్షుడు విజయగౌడ్ కారుకు గుర్తు తెలియని దుండగులు నిప్పు అంటించారు. ఈ మంటల్లో కారు పూర్తిగా దగ్ధమైంది. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు, నిప్పంటించిన దుండగుల కోసం గాలిస్తున్నారు.

# కన్నడ మంత్రికి రన్యారావుతో లింక్...

బెంగళూరు, మార్చి 11, బంగారాన్ని అక్రమంగా రవాణా చేస్తూ నటి రన్యా రావు అరెస్ట్ అయిన విషయం తెలిసిందే. ఈ అంశంపై కర్ణాటక అసెంబ్లీలో రచ్చ రచ్చ జరిగింది. అక్రమ రవాణా కేసులో అరెస్ట్ అయిన నటి రన్యా రావు వెనుక ఉన్న మంత్రి ఎవరే విషయంపై తీవ్ర కలకలం రేగింది. ఆమె వెనుక ఉన్నది ఎవరో బహిర్గతం చేయాలంటూ సభలోని బీజేపీ ఎమ్మెల్యేలు పట్టుబట్టడంతో కొద్ది సేపు తీవ్ర గందరగోళం చోటు చేసుకుంది. ఈ కేసు గురించి తనకు ఎటువంటి సమాచారం లేదని హోంమంత్రి చెప్పడంతో ప్రతిపక్ష ఎమ్మెల్యేలు మండిపడ్డారు. నటి రన్యా రావు కేసుకు సంబంధించి, బంగారం స్మగ్లింగ్ వెనుక ఉన్న మంత్రి ఎవరు? అని బీజేపీ ఎమ్మెల్యే సునీల్ కుమార్ సభలో ప్రశ్న లేవనెత్తారు. అయితే ఈ ప్రశ్నకు సమాధానం చెబుతూ.. హోంమంత్రి పరమేశ్వర తనకు తెలియదని చెప్పడంతో ఒక్కసారిగా సభలో వివాదం చెలరేగింది.అయితే సభలో మంత్రి ఎవరో చెప్పకపోయినా.. బంగారం అక్రమ రవాణా వెనుక బడా నేత ఉన్నట్లు సమాచారం. ఆదివారం ఈ కేసు వెనుక మంత్రి ఉన్నారని బీజేపీ నేతలు తీవ్ర ఆరోపణలు చేశారు. సోమవారం కూడా ఇదే అంశం సభలో లేవనెత్తడంతో గందరగోళం చోటు చేసుకుంది. అసెంబ్లీ జీరో అవర్ సందర్భంగా ఈ అంశాన్ని లేవనెత్తిన కర్కల బీజేపీ ఎమ్మెల్యే సునీల్ కుమార్, బంగారం అక్రమ రవాణాకు పోలీసులే ప్రోటోకాల్ ఇచ్చారని అనుమానం వ్యక్తం చేశారు. దీని వెనుక మంత్రి ఎవరో ప్రభుత్వం వెల్లడించాలని డిమాండ్ చేశారు. దీనిపై హోంమంత్రి పరమేశ్వర్ స్పందిస్తూ.. ఇది కేంద్ర ప్రభుత్వ పరిధిలోకి వస్తుందని అన్నారు.ఈ కేసు గురించి మీకు ఎంత తెలుసో, తమకూ అంతే తెలుసని అన్నారు. ఆ మంత్రి ఎవరో సీబీఐ కనుక్కోవాలని ఆయన అన్నారు. మంత్రి సమాధానంతో సంతృప్తి చెందని సునీల్ కుమార్ దీన్ని మీరే సీబీఐకి ఇవ్వండి అని డిమాండ్ చేశారు. ఈ కేసులో చట్టం తన పని తాను చేసుకుంటూ పోతుందని మంత్రి వెల్లడించారు. కానీ, బీజేపీ ఎమ్మెల్యే మాత్రం.. ఎవరినో రక్షించడానికి ఇదంతా జరుగుతుందంటూ తీవ్ర ఆరోపణలు చేశారు. స్పీకర్ ఖాదర్ జోక్యం చేసుకుని కేసు దర్యాప్తు జరుగుతోందని చెప్పారు. అయితే ఈ కేసులో రన్యా రావు వెనుక ఒక మంత్రి ఉండి బంగారం అక్రమ రవాణా చేయించారనే ఆరోపణలు కర్ణాటక ప్రభుత్వానికి తలనొప్పిగా మారాయి. అలాగే బీజేపీ అంశాన్ని బలంగా పట్టుకుంది.

# తీన్మార్ మల్లన్న కోసం హరీష్ రావు ఆపరేషన్



హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి: మార్చి 11, తెలంగాణ లో ప్రాంతీయవాదం ముగిసి కులవాదం పడక విప్పడంతో, ఇప్పుడు అన్ని పార్టీల్లోనూ బీసీ నినాదం బాగా వినిపిస్తోంది.2028 తెలంగాణ ఎన్నికల్లో అన్ని పార్టీలు బీసీలకు ప్రాధాన్యం ఇవ్వక తప్పని పరిస్థితి వచ్చింది.తెలంగాణ లో ప్రాంతీయవాదం ముగిసి కులవాదం పడక విప్పడంతో, ఇప్పుడు అన్ని పార్టీల్లోనూ బీసీ నినాదం బాగా వినిపిస్తోంది.2028 తెలంగాణ ఎన్నికల్లో అన్ని పార్టీలు బీసీలకు ప్రాధాన్యం ఇవ్వక తప్పని పరిస్థితి వచ్చింది. దీంతో తెలంగాణలో బీసీ కులాల నాయకులకు డిమాండ్ పెరుగుతోంది. బీసీ నినాదం ఎత్తుకొని రెడ్లను, కాంగ్రెస్ నేతలను నానా బూతులు తిట్టిన చింతపండు నవీన్ అలియాస్ తీన్మార్ మల్లన్న ను ఆకట్టుకునే పనిలో పడింది బి ఆర్ ఎస్. ఈ విషయంలో చాలా వేగంగా పావులు కదిపిన కెసిఆర్, హరీష్ రావు ద్వారా మల్లన్న చుట్టూ కొందరు బిఆర్ఎస్ బీసీలను ప్రవేశపెట్టారు. తద్వారా మూడు ఏళ్ల ముందే చింతపండు నవీన్ ని ఫిక్స్ చేసే వ్యూహం పన్నింది బి ఆర్ ఎస్ పార్టీ.ఎవరు మాటలెక్కువ మాట్లాడగలుగుతారో, ఎవరు మాటలతో ప్రత్యర్థుల్ని చీల్చి చెండాడగలుగుతారో వాళ్లే తెలంగాణలో రాజకీయం చేయగలుగుతారు. మరే రాష్ట్రంలోనూ ఇలాంటి పరిస్థితి ఉండదు. నాయకుడు అనే వాడు ఏం చేసినా చేయకపోయినా అద్భుతంగా మాట్లాడితే చాలు తెలంగాణలో పొలిటికల్ లీడర్ గా సెటిలైపోవచ్చు. కెసిఆర్ అడ్వాంటేజ్ కూడా అదే. అద్భుతమైన మాటకారి అయిన చంద్రశేఖర రావు ఆ మాటలతోనే ఉద్యమం నడిపాడు, ఆ మాటలతోనే పది ఏళ్ల పాలన చేశాడు. ఇదే ఫార్ములా ఫాలో అయ్యి రేవంత్ రెడ్డి కూడా టిడిపి నుంచి కాంగ్రెస్ లోకి వచ్చి ఏకంగా ముఖ్యమంత్రి అయ్యాడు. చింతపండు నవీన్ అలియాస్ తీన్మార్ మల్లన్న మీడియాలో ఓ చిన్న ఉద్యోగాన్ని వదులుకొని ఈ నోరు పెట్టుకునే ఏకంగా కాంగ్రెస్ ఎమ్మెల్సీ కూడా అయ్యాడు.మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో బి ఆర్ ఎస్ ఓటమికి పది కారణాల్లో తీన్మార్ మల్లన్న కూడా ఒకడు. కెసిఆర్ కుటుంబంపై మల్లన్న నెగిటివ్ ప్రచారం ఎన్నికల్లో కాంగ్రెస్ కి చాలా ఉపయోగపడింది. అప్పటి పిసిసి అధ్యక్షుడు, ఇప్పటి సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా మల్లన్నకు ఫండింగ్ చేసి, ఎప్పటికప్పుడు సమాచారం ఇచ్చి నిత్యం కెసిఆర్ ని తిట్టిస్తూ ఉండేవారు. ఈ విషయం కాంగ్రెస్ పార్టీ నేతలే చెప్తున్నారు. తీన్మార్ మల్లన్న అనే అనామకుడి కి అన్ని రకాలుగా సహకరించి ఎమ్మెల్సీ స్థాయికి తీసుకొచ్చింది రేవంత్ రెడ్డి.ఎమ్మెల్సీ అయ్యాక చింతపండు నవీన్ కాంగ్రెస్ కి అడ్డం తిరిగాడుబీసీ నినాదం ఎత్తుకొని రెడ్లను నానా బూతులు తిట్టడం మొదలెట్టాడు. ఇప్పుడు కాంగ్రెస్ లో చాలామంది రేవంత్ ని నిందిస్తున్నారు. తీన్మార్ మల్లన్న అనే వాడిని తయారు చేసింది రేవంత్. ఇప్పుడు అతనే కాంగ్రెస్ పరువు తీస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఒకప్పుడు తీన్మార్ మల్లన్న పై దాడులు చేయించి, కేసులు పెట్టించి, జైల్లో వేసి నా నా రకాలుగా హింసించిన కేసీఆర్?. ఇప్పుడు హఠాత్తుగా వ్యూహం మార్చాడు. చింతపండు నవీన్ కాంగ్రెస్ కి అడ్డం తిరగ గానే?. అతన్ని తన వైపు లాక్కోవాలని నిర్ణయించాడు కేసీఆర్.ఆ పనిని హరీష్ రావుకు అప్పజెప్పాడు. హరీష్ రావు అనుచరుల్లో కొందరు బీసీలు వెంటనే మల్లన్న చెంతకు చేరారు. తెలంగాణలో ఇక ప్రత్యేక రాష్ట్ర వాదన పనిచేయదని, ఆంధ్రా వాళ్ళని తిట్టి తెలంగాణలో ఓట్లు వేయించుకునే ప్లాన్ ఇప్పుడు ఇక వర్క్ అవుట్ కాదని, రాబోయే రోజుల్లో జనాన్ని కులం పేరిట డివైడ్ చేయాల్సిన అవసరం ఉందని, అందుకే బీసీ నినాదం ఎత్తుకోవడం ద్వారా జనాభాలో అత్యధికంగా ఉన్న వారి ఓట్లను కొల్లగొట్టాలని పార్టీలు డిసైడ్ అయ్యాయి. నీలో భాగంగానే హరీష్ రావు అనుచరులు కొందరు తెలివిగా మల్లన్న పక్కన చేరారు. ఒకప్పుడు కెసిఆర్ ఆఫీసులో పనిచేస్తూ?. అవినీతి ఆరోపణలపై గెంటి వేయబడిన ఒక బి ఆర్ ఎస్ బీసీ కార్యకర్త ఏకంగా ఇప్పుడు మల్లన్న పక్కన చేరాడు.అతనితోపాటు మరికొందరు బీసీ మాస్క్ తో తీన్మార్ మల్లన్న నీ కవర్ చేస్తున్నారు. అలాగే చింతపండు నవీన్ మూమెంట్స్ అన్ని ఎప్పటికప్పుడు హరీష్ రావుకు చేరవేస్తున్నారు. బీసీ ఉద్యమానికి కావలసిన నిధులు సమీకరించడం, ఇతరత్రా సహకారం బి ఆర్ ఎస్ ద్వారానే అందుతోంది. నవీన్ పక్కనబి ఆర్ఎస్ కార్యకర్తలు, హరీష్ రావు అనుచరు లను చూసి తెలంగాణ బీసీ నాయకులు షాక్ తిన్నారు. పదేళ్ల కెసిఆర్ కుటుంబ పాలన్నీ, కెసిఆర్ అవినీతిని ఎండగట్టి.. ఆ కేసుల్లో జైలు కెళ్ళి? చివరికి మల్లన్న ఇలా వాళ్లతోనే చేతులు కలవడం చూసి ఆశ్చర్యపోతున్నారు. బీసీ సభలకు, ఇతరత్రా కార్య కలాపాలకు నిధులు ఎక్కడి నుంచి వస్తున్నాయో ఇప్పుడు అర్థమైంది .కాంగ్రెస్ కి వ్యతిరేకంగా కెసిఆర్ ఈసారి బీసీలను రెచ్చగొట్టి?. మల్లన్న ద్వారానే ఆ పని చేయిస్తున్నాడనేది చాలామంది చర్చించుకుంటున్నారు. ఏ ఆయుధాన్ని అయితే రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు కేసీఆర్ పై ప్రయోగించాడో, అదే ఆయుధాన్ని ఇప్పుడు కేసీఆర్ కాంగ్రెస్ పై ప్రధానంగా రేవంత్ రెడ్డి పై ప్రయోగించబోతున్నారు. తీన్మార్ మల్లన్న రేవంత్ ఉచ్చు నుంచి బయటపడి కెసిఆర్ ఉచ్చులో

# జపాన్ లో దేవర పూనకాలు




టోక్యో, మార్చి 11, (న్యూస్ పల్స్ జపాన్ లో దేవర ఈనెల 28న రిలీజ్ కాబోతోంది. 22న అక్కడ ల్యాండై ఎన్టీఆర్ కూడా ప్రమోషన్ లోఎమోషన్ పెంచబోతున్నాడు. అయితే ఆ సందడి మొదలవ్వకముందే, అక్కడ అడ్వాన్స్ బుక్కింగ్స్ తో పూనకాలు మొదలయ్యాయి. జపాన్ లో ఎన్టీఆర్ కి ఎంత ఫ్యాన్స్ ఉన్నా, సినిమా కోసం హీరోలకు కటౌట్లు కట్టే కల్చర్ అక్కడ లేదు. అమెరికాలో అంటే అక్కడ సెటిలైన తెలుగోల్ల సంఖ్య భారీగా పెరగటంతో, అక్కడ తెలుగు సినిమాల వెలుగులే మారిపోయాయి. అక్కడ మన మూవీలు విడుదలైతే ఉండే హంగామానే మారిపోయింది. కాని జపాన్ లో భారతీయులు, మరీ ముఖ్యంగా తెలుగువాళ్లు మరీ తక్కువ? అయినా టిక్కెట్లు అక్కడ అంతగా బుక్ అవుతున్నాయి. అడ్వాన్స్ బుక్కింగ్ మొదలవ్వగానే జరుగుతున్న బుక్కింగ్స్ లో లెక్కలు షాకిస్తున్నాయి. బుక్ అయిన ప్రతీ 100 టిక్కెట్స్ లో 80 మంది జపనీయులే ఉంటున్నారు. 20 మందే తెలుగు వాళ్లు ఈ టిక్కెట్స్ కొంటున్నారు.. అంతగా అక్కడ ఎన్టీఆర్ కి లోకల్ ఫ్యాన్స్ పెరిగిపోయారా? జపాన్ లో దేవర పూనకాలు మొదలయ్యాయి. ఈనెల 28 న రిలీజ్ అయ్యే ఈసినమాకోసం ఇప్పుడే అడ్వాన్స్ బుక్కింగ్స్ మొదలయ్యాయి. విచిత్రం ఏంటంటే బుక్కయ్యే ప్రతి 100 టిక్కెట్స్ లో అక్కడ సెటిలైన ఇండియన్స్ 20 మంది కొంటే, మిగతా 80 టిక్కెట్స్ లోకల్ జపనీస్ కొంటున్నారట. దీన్ని బట్టే తారక్ కి జపాన్ లో కూడా క్రేజ్ మెల్లిగా పెరుగుతోందని తెలుస్తోంది.అంతా త్రిబుల్ ఆర్ మాయే అనుకునే అవకాశం ఉంది. కాని నిజానికి తనకి యమదొంగ టైం పీరియడ్ నుంచే జపాన్ లో ఫ్యాన్ బేస్ క్రియేట్ అయ్యింది. యమదొంగ నుంచి త్రిబుల్ ఆర్ వరకు తన ప్రతీ మూవీ యూ ట్యూబ్ పుణ్యమాని అక్కడ కూడా డబ్బింగ్ రూపంలో ఎవేలబుల్ గా ఉంది. అరవింద సమేత వీరరాఘవ అయితే జపనీస్ సబ్ టైటిల్స్ వల్ల, అక్కడి జనాలకు దగ్గరైంది.సో త్రిబుల్ ఆర్ కంటేముందే ఎన్టీఆర్ కి జపాన్ లో ఫ్యాన్స్ ఉన్నారనటానికి ఇదే నిదర్శనం. అరవింద సమేత వీరరాఘవ సినిమా సెట్ కి కూడా తన జపాన్ ఫ్యాన్స్ వచ్చి సందడి చేయటం, ఫోటోలు దిగటం జరిగింది. అలాంటి తారక్ త్రిబుల్ ఆర్ తో మరింతగా గ్లోబల్ గా గుర్తింపు తెచ్చుకున్నాడు. నాటు నాటు పాటతో ప్రపంచవ్యాప్తంగా మరీ ముఖ్యంగా తన జపాన్ ఫ్యాన్ బేస్ లో ఇంకా చొచ్చుకెళ్లాడు.కాబట్టే ఇప్పుడు తన దేవర మూవీ జపాన్ లో రిలీజ్ అవుతోందటే, అక్కడి లోకల్స్ ఇంట్రస్ట్ చూపించటంలో ఎలాంటి ఆశ్చర్యంలేదు. పదేళ్లుగా ఇలా తన జపాన్ ఫ్యాన్ బేస్ ని పెంచుకుంటూ, దూసుకెళుతున్నాడు కాబట్టే తారక్, పనికట్టుకుని అక్కడ ప్రమోషన్ కోసం వెళుతున్నాడు.ఈనెల 22న జపాన్ వెళ్లనున్న తను ఏకంగా 6 రోజుల్లో 8 నగరాల్లో దేవర మూవీని ప్రమోట్ చేయబోతున్నాడు. ప్రస్థుత అడ్వాన్స్ బుక్కింగ్స్ లెక్కలు చూస్తే ఈ పాటికే లక్షా ఇరవై వేల టిక్కెట్లు సేల్ అయ్యాయట. అందులో 20 వేలే ఇండియన్ సెటిలర్స్ కొంటే, మిగతా లక్షా జపాన్ లోకల్స్ కొన్నట్టు లెక్కలతో తేలుతోంది.దేవర ఏమాత్రం అక్కడ వర్కవుట్ అయినా, వార్2, డ్రాగన్ మాత్రమే కాదు, దేవర సీక్వెల్ కి కూడా అక్కడ పూనకాలు రావటం ఖాయం.

# సినిమాలపై పవన్...



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి: మార్చి 11,** పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ఏపీ డిప్యూటీ సీఎంగానే బిజీ అయ్యాడు. ఇక తన పెండింగ్ సినిమాలు పని అంతే అనుకున్నారు. కాని సడన్ గా పవన్ తన దర్శక నిర్మాతలుకు డేట్లిచ్చాడు. హరి హర వీరమల్లు ఫస్ట్ పార్ట్ ని, అలానే ఓజీ ని పూర్తి చేసేందుకు సిద్ధమయ్యాడు. ఒకవైపు పొలిటికల్ గా ఎంత బిజీ అయినా, తను కొత్త మూవీలు కమిట్ కాకున్నా, గత సినిమాలను పూర్తి చేసేందుకే ఫిక్స్ అయ్యాడు. అందుకోసం తన లుక్ మార్చుకుంటున్నాడు. వర్కవుట్లు షురూ చేశాడు. ఐతే రోజుకి రెండు కోట్ల చొప్పున 16 రోజులకు 32 కోట్ల పారితోషికంతో, 600 కోట్ల మార్కెట్ కోసం కష్టపడుతున్నాడు. కాకపోతే తన సినిమా అప్ డేట్లు లేవు. ఆ గోలే కొంతకాలంగా కనిపించట్లేదు. అదేదో వెటరన్ హీరోగా పవన్ మారిపోయినట్టు.. తన ఫ్యాన్స్ నుంచి కూడా సినిమా అంచనాలు, ఆశలు కనిపించట్లేదు.పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ గత కొన్నేళ్లుగా రాజాకీయాలు, లేదంటు ప్రభుత్వ ఏర్పాటు తో డిప్యూటి సీఎంగా పని బాధ్యతలతో పూర్తిగా సినిమాలకు దూరమయ్యాడు. ఎప్పుడో కమిటైన హరి హర వీరమల్లు, కొంత పూర్తైన ఓజీ మూవీలు ఎప్పుడు కంప్లీట్ చేస్తాడనే డౌట్ కూడా ఆవిరైపోతున్నటైంలో గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడు..బాధ్యత ఒకవైపు సినిమాలు పూర్తి చేయాల్సిన అవసరం మరో వైపు.. మొత్తంగా ఇప్పుడు తన పెండింగ్ మూవీలను పూర్తి చేసేందుకు రెడీ అవుతున్నాడు. సినిమాలకు దూరమయ్యాక తన లుక్ మొత్తం బొద్దుగా తయారవటంతో, మళ్లీ వర్కవుట్లు పెంచి లుక్ మార్చుకునే పనిలో ఉన్నాడు. డిప్యూటీ సీఎంగా బాధ్యతలు నిర్వర్తిస్తూనే పెండింగ్ సినిమాలను పూర్తి చేసేందుకు తనని తాను మార్చుకుంటున్నాడు.హరి హర వీరమల్లు మూవీ ఫస్ట్ పార్ట్ ని పూర్తి చేసేందుకు 6 రోజుల కాల్ షీట్స్ కేటాయించిన పవన్, సుజీత్ మూవీ ఓజీ కోసం 10 రోజుల కాల్ షీట్స్ ఇచ్చాడట. సో 6 రోజుల షూటింగ్ తో హరి హర వీరమల్లు ఫస్ట్ పార్ట్ పెండింగ్ షూటింగ్ పూర్తవుతుంది. ఇక ఓజీ అయితే కేవలం 10 రోజుల్లో 8 మేజర్ సీన్లతో 70 శాతం టాకీ పార్ట్ పూర్తి చేసేలా ప్లాన్ చేశాడు సుజీత్.మొత్తంగా ఈ రెండు సినిమాల్లో పాటలు 4 చొప్పున తగ్గించి, ఎక్కువగా టాకీ పార్ట్ ఉండేలా కథలో మార్పులు చేశారట. ఒకప్పటిలా వారాలు, నెలలు కాల్ షీట్స్ కేటాయించే పరిస్థితుల్లో పవన్ లేడు. అలాని కమిటైన మూవీలను పూర్తి చేయకపోతే కరెక్ట్ కాదు. కాబట్టే ప్రస్థుతం ఈరెండీంటిని పూర్తిచేసేపనిలో పడ్డాడు పవన్.మే ఎండ్ లోగా ఓజీ కూడా వందకు వంద శాతం షూటింగ్ పూర్తవుతుందట. దసరాక ఓజీ వచ్చే అవకాశాలున్నాయి. ఇక హరీష్ శంకర్ ఉస్తాద్ భగత్ సింగ్ దసరా తర్వాత కంటిన్యూయస్ గా రెండునెలలు కేటాయించి పూర్తి చేసేలా పవన్ తన కాల్ షీట్స్ కేటాయించాడని తెలుస్తోంది. సో సమ్మర్ లో హరి హర వీరమల్లు, దసరాకు ఓజీ, వచ్చే ఏడాది సంక్రాంతికి హరీష్ శంకర్ మూవీ ఉస్తాద్ భగత్ సింగ్ రావటం పక్కా అయ్యింది.మొత్తంగా పొలిటికల్ గా గెలిచి చూపించిన పవన్, అలా దూసుకెళుతున్నందుకు ఫ్యాన్స్ ఎంత సంతోషించినా, తమ అభిమాన హీరో సినిమాలు రావట్లేదనే అసంతృప్తి మాత్రం ఉండనే ఉంటుంది. సో ఇప్పుడు మూడు మూవీలు ఏడాది పొడుగునా రాబోతున్నాయి కాబట్టి, ఆ వెలితి కూడా తీరబోతోంది. పవర్ స్టార్ ఫ్యాన్స్ కి కూడా సినీ పండగ వచ్చే రోజు దగ్గర్లోనే కనిపిస్తోంది.

# రీల్ స్టార్ గా జగ్గన్న



**మెదక్ ప్రజాబలం ప్రతినిధి: మార్చి 11,** తెలంగాణ కాంగ్రెస్‌లో జగ్గారెడ్డి ఓ విలక్షణ నేత. పాలిటిక్స్‌లో జగ్గారెడ్డి రూటే సెపరేటు. ఆయన ఏం మాట్లాడినా పాలిటిక్స్‌లో హాట్ టాఫిక్ అవుతుంది. ప్రత్యర్థులతో పాటు కొన్ని సందర్భాల్లో సొంత పార్టీ నేతలపై మాటల తూటాలు పేల్చుతుంటారు. పొలిటికల్‌గా హల్‌చల్ చేసే జగ్గారెడ్డి ఆల్ ఆఫ్ సడెన్ సినిమా రంగంలోకి ఎంట్రీ ఇవ్వాలని డిసైడ్ అయ్యారు. ఇలా డిసైడ్ అయ్యారో లేదో అప్పుడే పోస్టర్ కూడా రిలీజ్ చేసేశారు. పొలిటికల్ టాపిక్స్‌తో నిత్యం వార్తల్లో నిలిచే జగ్గారెడ్డి లైఫ్ స్టైల్ కాస్త డిఫరెంట్ అనే చెప్పొచ్చు.

తూర్పు జయప్రకాశ్‌రెడ్డి అలియాస్ జగ్గారెడ్డి. సీనియర్ మోస్ట్ లీడర్. వైఎస్ హయాం నుంచి ఇప్పుడు రేవంత్ పీరియడ్ వరకు జగ్గారెడ్డి పొలిటికల్ స్టైలే వేరు. ఆయన మాట తీరే సెపరేటు. రాష్ట్రస్థాయిలో ఏ పోస్టులో ఉన్నా సంగారెడ్డిలో జగ్గన్న హల్ చల్ మాత్రం మామూలుగా ఉండదు. ఏ పండుగ, పబ్బం వచ్చినా ఆర్థికంగా చెప్పుకోదగ్గ ధనవంతుడు కాకపోయినా లక్షలు దారబోసి ఉత్సవాలు చేస్తుంటారు. నార్మల్ పబ్లిక్‌తో కలిసి సంబరాల్లో తానే ముందుంటారు.బోనాలు అయినా.. దసరా ఉత్సవాలను హోరెత్తిస్తారు. శివరాత్రి పర్వదినాన జాగారం, పూజలు, రాత్రిపూట సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తారు. స్వయంగా శివభక్తుడైన జగ్గారెడ్డి..పాటలు పాడుతూ భక్తిపారవశ్యంలో మునిగిపోతారు. రంజాన్ సందర్భంగా తన నియోజకవర్గంలోని ముస్లింలకు ఇచ్చే ఇఫ్తార్ విందు గురించి మాటల్లో చెప్పలేము? అంత గ్రాండ్‌గా ఏర్పాట్లు ఉంటాయి. ఇలా ప్రతీ విషయంలో జగ్గారెడ్డి అంటే ఒక రేంజ్‌లో హడావిడి ఉంటుంది. ఇలా పొలిటికల్ లీడర్‌గా ఉంటూ ఎప్పటికప్పుడు తన మార్క్ స్టైల్‌తో పబ్లిక్‌ను ఆకట్టుకుంటారు జగ్గన్న.అయితే ఇన్నిరోజులు పొలిటికల్ స్క్రీన్ మీద తన హవా భావాలు పలికించిన జగ్గారెడ్డి..ఇప్పుడు వెండితెర మీద కనిపించాలని ఉవ్విళ్లూరుతున్నారు. త్వరలో సినిమాల్లోకి రానున్నట్లు ప్రకటించేశారు జగ్గన్న. అతి త్వరలో ఒక ప్రేమ కథ చిత్రంలో ప్రత్యేక పాత్ర పోషించనున్నట్లు ఆఫ్ ది రికార్డ్‌లో చెప్పారు. సినిమాలో మాఫియాను ఎదురించి ఆడపిల్ల పెళ్ళి చేసే వ్యక్తి పాత్రను పోషించాబోతున్నారట జగ్గారెడ్డి.ఈ మధ్య ఓ వ్యక్తి తన దగ్గరకు వచ్చి ఒక కథ ఉందని చెప్పారంటున్నారు. ఆ కథలో తన పాత్ర ఉందని అని చెప్పడంతో..నటించేందుకు ఓకే చెప్పారట జగ్గన్న. ఈ కథలో తన ఒరిజినల్ క్యారక్టర్ కూడా ఉండబోతుందని అంటున్నారు జగ్గారెడ్డి. ఈ ఉగాదికి సినిమా కథ విని..వచ్చే ఉగాదికి సినిమా పూర్తి చేస్తామని అంటూనే..పనిలో పనిగా పీసీసీ చీఫ్, సీఎం అనుమతి తీసుకొని నటిస్తానంటూ..అప్పుడే పర్ఫామెన్స్ స్టార్ట్ చేశారు జగ్గారెడ్డి. ఇక సినిమా పేరును కూడా ప్రకటించేసిన ఆయన..జగ్గారెడ్డి ఎ వార్ ఆఫ్ లవ్ అనే టైటిల్‌తో మూవీ వస్తున్నట్లు చెప్పుకొచ్చారు.రాజకీయాల్లో ఫుల్ బిజీగా ఉండే జగ్గారెడ్డి..ఎవరికి అంత ఈజీగా టచ్‌లోకి రారు. ఎవరికి ఫోన్‌లో అందుబాటులోకి రారు. ఆయన మాట్లాడాలనుకుంటేనే ఎవరికైనా టచ్‌లోకి వెళ్తుంటారు. ఇప్పుడు సినిమాలోకి ఎంట్రీ ఇస్తున్న జగ్గారెడ్డి..ఎంట్రీ కూడా ఓ లెవల్‌లో ఉంటుందన్న చర్చ జరుగుతోంది. జగ్గారెడ్డి..ది వార్ ఆఫ్ లవ్ అంటూ సినిమా ఎలా ఉండబోతుందనేది చెప్పకనే చెప్పారు. సినిమా పూర్తిగా తన నిజ జీవితానికి దగ్గరగా ఉంటుందని.. సినిమాలో లవ్ ఎపిసోడ్ ఉంటుందంటున్నారు జగ్గారెడ్డి. సినిమాలో అనేక అంశాలు ఉంటాయని చెబుతున్నారు

# బ్రిటీషోల్లని గడగడలాడించిన ఉప్పు సత్యాగ్రహం ప్రారంభమైంది ఈ రోజు నుండే




బ్రిటీషువారిని గడగడలాడించిన దండియాత్ర(లేదా)ఉప్పు సత్యాగ్రహం గాంధీ గారి నేతృత్వంలో ప్రారంభమైంది.

ఉప్పు పన్నును ధిక్కరిస్తూ గాంధీ 1930 మార్చి 12 నుండి 1930 ఏప్రిల్ 6 వరకు, 384 కిలోమీటర్ల దూరం, వేలమంది సత్యాగ్రహులతో కలిసి పాదయాత్ర చేసి గుజరాత్ లోని దండి వద్ద ఉప్పు తయారు చేసాడు. ... ఉప్పు పన్నుకు వ్యతిరేకంగా సత్యాగ్రహం దాదాపు ఒక సంవత్సరం పాటు కొనసాగింది.

భారతదేశంలో బ్రిటిషు పాలనకు వ్యతిరేకంగా జరిపిన శాసనోల్లంఘనలో భాగంగా, మహాత్మా గాంధీ నేతృత్వంలో భారత జాతీయ కాంగ్రెసు జరిపిన అహింసాయుత సత్యాగ్రహమే ఉప్పు సత్యాగ్రహం. దీన్ని దండి సత్యాగ్రహం అనీ, దండి యాత్ర అనీ, దండి మార్చ్ అనీ పిలుస్తారు. ఉప్పు పన్నును ధిక్కరిస్తూ గాంధీ,1930 మార్చి 12 నుండి 1930 ఏప్రిల్ 6 వరకు, 384 కిలోమీటర్ల దూరం, వేలమంది సత్యాగ్రహులతో కలిసి పాదయాత్ర చేసి గుజరాత్ లోని దండి వద్ద ఉప్పు తయారు చేసాడు. శాసనోల్లంఘన ఉద్యమంలో ఎక్కువ మంది పాల్గొనేలా స్ఫూర్తినిచ్చే బలమైన ప్రారంభ ఘటనగా దండి యాత్ర ఉపయోగపడింది. మహాత్మా గాంధీ తన 79 మంది సత్యాగ్రహ వాలంటీర్లతో సబర్మతి ఆశ్రమంలో ఈ యాత్రను ప్రారంభించాడు. రోజురోజుకూ పెరిగే సత్యాగ్రహులతో యాత్ర సాగి, 24 రోజుల తరువాత దండి వద్ద ముగిసింది. 1930 ఏప్రిల్ 6 న, ఉదయం 6:30 గంటలకు గాంధీ దండిలో ఉప్పు చట్టాలను ఉల్లంఘించినప్పుడు, ఇది కోట్లాది భారతీయులు బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున శాసనోల్లంఘన ఉద్యమంలో పాల్గొనడానికి స్ఫూర్తినిచ్చింది.

# కవితక్కకు చెక్ పెట్టేందుకు రాములమ్మ..



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి: మార్చి 11,** విజయశాంతిని ఏ విధానంలో ఎమ్మెల్సీ అభ్యర్థిగా నియమించారు? దీని వెనక కాంగ్రెస్ పాటించిన విధానాలు ఏమిటి? ఈ ప్రశ్నలకు సమాధానాలు ఇప్పుడు తెలుస్తున్నాయి. వీటిని స్వయంగా విజయశాంతే చెప్పారు. ఎమ్మెల్సీగా నామినేషన్ వేయడానికి ఆమె శాసనమండలికి సోమవారం వెళ్లారు. ఆమె వెంట వందల మంది కాంగ్రెస్ కార్యకర్తలు ఉన్నారు. ఈ క్రమంలోనే ఆమెను మీడియా ప్రతినిధులు కలిసి పలు ప్రశ్నలు అడిగారు. ఈ సందర్భంగా ఆమె వాటికి స్పష్టమైన సమాధానాలు చెప్పారు..” నన్ను కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీగా ఎంపిక చేసింది. శాసనమండలి లో ప్రభుత్వం తరపున నేను మాట్లాడతాను. ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాను. మండలిలో కవితకు సభ్యత్వం ఉంది. నాక్కూడా అందులో ఇప్పుడు సభ్యత్వం లభించింది. నేను ఒక ఉద్యమ నేపథ్యం నుంచి వచ్చాను. నా వాణి నేను వినిపిస్తాను.. కవిత బీసీ వాదం ఎత్తుకుంటే.. బీసీనైన నన్ను కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీగా ఎంపిక చేసింది. మండలిలో ప్రభుత్వంపై విమర్శలు చేసే విపక్షాలకు సరైనతీరుగా సమాధానం చెప్పాల్సిన బాధ్యత నాపై కూడా ఉంది. ఒకరకంగా కవితకు నేను ఏంటో చూపించాల్సిన అవసరం ఉందని” విజయశాంతి పరోక్షంగా వ్యాఖ్యానించారు.విజయశాంతిని శాసనమండలికి పంపించడానికి ప్రధాన కారణం.. కవితకు దీటైన నాయకురాలు ఉండాలని.. అందువల్లే కాంగ్రెస్ పార్టీ విజయశాంతిని మండలికి పంపించిందని మీడియాలో వార్తలు వస్తున్నాయి. ఇక ఇదే సమయంలో విజయశాంతి కూడా కవితకు పోటీ ఇస్తానని చెప్పడం.. నేనంటే చూపిస్తానని వ్యాఖ్యానించడం.. సంచలనం కలిగిస్తోంది. ఢిల్లీ లిక్కర్ కేసులో బెయిల్ పై విడుదలైన అనంతరం కవిత శాసనమండలిలో బీసీ వాదం వినిపిస్తున్నారు. ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారు. ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీ నుంచి ఒక్క మహిళ నాయకురాలు కూడా కవితకు దీటుగా సమాధానం ఇవ్వలేకపోతున్నారు. అందువల్లే కాంగ్రెస్ పార్టీ అధిష్టానం విజయశాంతిని ఎమ్మెల్సీగా నియమించింది అని తెలుస్తోంది. ఇక ఇదే విషయంపై విజయశాంతి కూడా క్లారిటీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం, ముఖ్యమంత్రి ఒక లక్ష్యంతోనే తనను ఎమ్మెల్సీ చేశారని వ్యాఖ్యానించారు. అయితే ఎమ్మెల్సీగా గెలిచారు కాబట్టి.. మంత్రివర్గంలో అవకాశం దక్కుతుందా అని ఓ మీడియా ప్రతినిధి ప్రశ్నించగా.. లెట్స్ వెయిట్ అండ్ సి అని విజయశాంతి బదులు ఇచ్చారు. అంటే ఈ లెక్కన విజయశాంతి త్వరలో మంత్రి కూడా కాబోతున్నారని తెలుస్తోంది. అయితే విజయశాంతికి మంత్రిత్వ శాఖ ఇస్తే మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీలో పని చేసిన వారు ఊరుకుంటారా? అధిష్టానం పై ఆగ్రహం వ్యక్తం చేయరా? అనే ప్రశ్నలు రాజకీయ విశ్లేషకుల నుంచి వ్యక్తం అవుతున్నాయి.

# వారసుల కోసం ఆరాటం

**వరంగల్ ప్రజాబలం ప్రతినిధి: మార్చి 11,**ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ములుగు, జనగామ డీసీసీ పీఠంపై ఎవరికి దక్కుతుందనేది హాట్ టాపిక్‌గా మారింది. ములుగు జిల్లా అధ్యక్ష పదవి రేసులో మంత్రి సీతక్క కుమారుడు సూర్య, జనగామ జిల్లా డీసీసీ అధ్యక్ష రేసులో పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి అత్త ఝాన్సీ రెడ్డి ఉన్నారనే ప్రచారం జరుగుతోంది. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అత్త ఝాన్సీరెడ్డికి ఎలాంటి పదవి లేకపోవడంతో నియోజకవర్గంలో ప్రొటోకాల్ సమస్య వస్తుందట.ములుగు జిల్లా అధ్యక్షుడిగా ప్రస్తుతం పైడాకుల అశోక్ ఉన్నారు. ఆయన జడ్పీ చైర్మన్ కుర్చీలో కూర్చోవాలని తెగ ఆరాట పడుతున్నాడట. మంత్రి సీతక్కకు కూడా తన మదిలో మాట చెప్పేసినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ములుగు జిల్లా అధ్యక్ష పగ్గాలు సీతక్క కుమారుడు సూర్యకు ఇస్తారనే చర్చ జరుగుతుంది. ఇక జనగామ జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవిలో ప్రస్తుతం కొమ్మూరి ప్రతాపరెడ్డి కొనసాగుతున్నారు. వరస వైఫల్యాలు, పార్టీలో ఆయనపై తీవ్ర వ్యతిరేకత నేపథ్యంలో అక్కడ బలమైన నేతకు డీసీసీ పగ్గాలు ఇవ్వాలని అధినాయకత్వం భావిస్తుందట.హనుమకొండ జిల్లా అధ్యక్షుడిగా ప్రస్తుతం..వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి కొనసాగుతున్నారు. 2010 నుంచి 14 సంవత్సరాల పాటు కంటిన్యూగా డీసీసీ ప్రెసిడెంట్‌గా పనిచేశారు. ఈ సారి పార్టీ పగ్గాలు వేరే వాళ్ల చేతిలో పెట్టాలని నాయిని కోరుతున్నారట. పనిలో పనిగా తన మదిలో ఉన్న రెండు పేర్లను అధిష్టానం పెద్దల చెవిలో వేశారట. ఇక వరంగల్ జిల్లా అధ్యక్షురాలిగా ఎర్రబెల్లి స్వర్ణ కొనసాగుతున్నారు. మంత్రి కొండా సురేఖతో సఖ్యత లేకపోవడంతో ఎర్రబెల్లి స్వర్ణను స్థానంలో మరొకరిని నియమిస్తారని టాక్ వినిపిస్తోంది.జయశంకర్ భూపాలపల్లి జిల్లా డీసీసీ ప్రెసిడెంట్‌గా ప్రకాష్ రెడ్డి ఉన్నారు. ఆయన ఇప్పుడు రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా కొనసాగుతున్నారు. దీంతో అతడి స్థానంలో కొత్తవ్యక్తిని డీసీసీ అధ్యక్షుడి కుర్చీలో కూర్చోబెట్టాలని పార్టీ అధిష్టానం భావిస్తున్నట్లుగా చర్చ జరుగుతుంది.మార్పు కచ్చితంగా ఉంటుందని భావిస్తున్న నేపథ్యంలో మంత్రి శ్రీధర్ బాబు ఇక్కడ నిర్ణయాత్మక పాత్ర పోషించే అవకాశం ఉంది. మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడిగా ప్రస్తుతం భరత్ చంద్రారెడ్డి కొనసాగుతున్నారు. ఈయన స్థానంలో కొత్త వ్యక్తికి అవకాశం కల్పిస్తారనే చర్చ జరుగుతోంది. ఇక్కడ సీఎం సలహాదారుడు వేం నరేందర్ రెడ్డితో పాటు, డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్, మహబూబాబాద్ ఓఎం మురళీనాయక్ నిర్ణయం కీలకం కానుంది.నామినేటెడ్ పదవులపై నేతల ఆశలు సన్నగిల్లుతున్నాయట. అందుకే కనీసం పార్టీ పదవులతోనైనా సర్దిపెట్టుకోవాలని భావిస్తున్నారట. ముఖ్యంగా డీసీసీ పీఠంపైనే ఎక్కువ మంది దృష్టి పెట్టినట్లుగా తెలుస్తుంది. ఓరుగల్లు కాంగ్రెస్ నేతల వారసులు, అనుచరుల ఆశలు ఎంతవరకు నెరవేరుతాయో చూడాలి మరి.

# కొత్త ఎమ్మెల్సీలంతా నల్గోండ వాళ్లే

**నల్గోండ ప్రజాబలం ప్రతినిధి: మార్చి 11** తెలంగాణలో రాజకీయాలు విచిత్రంగా ఉన్నాయి. తెలంగాణ విషయంలో పార్టీల ఆలోచనలు ఒకేలా ఉన్నట్లు కనిపిస్తున్నాయి. ఎమ్మెల్యే కోటాలో ఐదు ఎమ్మెల్సీ సీట్లకు ఒకే జిల్లాకు చెందిన నలుగుర్ని ఆయా పార్టీలు ఎంపిక చేశాయి. ఒక విధంగా చెప్పాలంటే ఆ జిల్లాకు రాజకీయ పార్టీలు ఎంత ప్రాధాన్యత ఇస్తున్నాయో కళ్లకు కట్టినట్టు కనిపిస్తోంది. ఎట్టకేలకు ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్లకు సోమవారం చివరి తేదీ కావడంతో ప్రధాన పార్టీలు తమ తమ అభ్యర్థులను ఆదివారం సాయంత్రం ప్రకటించారు. పుకార్లుకు ఏమాత్రం ఛాన్స్ ఇవ్వకుండా బీఆర్ఎస్ ఒకరు, కాంగ్రెస్ నుంచి ముగ్గురు, సీపీఐ నుంచి ఒకర్ని ఎంపిక చేశారు. ఐదుగురు అభ్యర్థులు సోమవారం ఉదయం తమ నామినేషన్లు దాఖలు చేయనున్నారు. పోటీ లేకపోవడంతో ఎన్నిక ఏకగ్రీవం కానుంది.ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థులను ప్రకటించాయి అధికార కాంగ్రెస్, విపక్ష బీఆర్ఎస్, సీపీఐ పార్టీలు. పార్టీలు ప్రకటించిన ఐదుగురు అభ్యర్థుల్లో నలుగురు అభ్యర్థులు ఉమ్మడి నల్గొండ జిల్లాకు చెందినవారు ఉన్నారు. కేవలం విజయశాంతి మినహా ఆ నలుగురు ఆ జిల్లాకు చెందినవారే. గతంలో ఇలాంటి సందర్భం ఎప్పుడూ రాలేదన్నది కొందరు రాజకీయ నేతల మాట. దీనిబట్టి ఆ జిల్లాకు ఎంత ప్రయార్టీ ఇస్తున్నారో అర్థమవుతోంది.అధికార కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ముగ్గురు అభ్యర్థుల్లో ఇద్దరు ఉమ్మడి నల్గొండ జిల్లాకు చెందిన వారు. ఒకరు దామరచర్ల మండలానికి చెందిన మాజీ జడ్పీటీసీ సభ్యుడు, డీసీసీ అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్. ఎస్టీ కోటాలో ఆయన్ని ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రకటించింది ఏఐసీసీ.మరో అభ్యర్థి అద్దంకి దయాకర్ కూడా ఉమ్మడి నల్గొండ జిల్లాకు చెందిన వ్యక్తి. ఆత్మకూరు(ఎస్) మండలం నెమ్మికల్‌కు చెందిన వ్యక్తి. మాల మహానాడు నేతగా గుర్తింపు పొంది కాంగ్రెస్‌లో చేరారు. రెండుసార్లు తుంగతుర్తి నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిపోయారు. అయితే గత ఎన్నికల్లో ఆయన తన సీటును త్యాగం చేశారు. దీంతో ఆయనకు ఎమ్మెల్సీగా అవకాశం కల్పించింది కాంగ్రెస్ పార్టీ. అసెంబ్లీ ఎన్నికల ముందు కుదిరిన ఎన్నికల పొత్తులో భాగంగా ఒక స్థానాన్ని సీపీఐకి కేటాయించింది కాంగ్రెస్ పార్టీ.సీపీఐ అభ్యర్థి కూడా నల్గొండ జిల్లా వ్యక్తికే. సీపీఐ ఆ జిల్లా కార్యదర్శిగా పని చేస్తున్న నెల్లికంటి సత్యం శాసనమండలి లో అడుగు పెట్టడం లాంచనమే అయ్యింది. మునుగోడు మండలం ఎలగలగూడేనికి చెందినవారాయన. సీపీఐలో దిగువ స్థాయి నుంచి జిల్లా కార్యదర్శి వరకు ఎదిగారు. గత ఎన్నికల్లో మునుగోడు అసెంబ్లీ స్థానం కోసం పట్టుబట్టింది. అప్పుడు ఒప్పందం ప్రకారం సీపీఐ వెనక్కి తగ్గింది. ప్రస్తుతం ఎమ్మెల్సీగా ఆ పార్టీ మండలిలో అడుగు పెట్టనుంది.బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రకటించిన ఏకైక అభ్యర్థి దాసోజు శ్రవణ్ కుమార్. ఆయన కూడా నల్లగొండ జిల్లాకు చెందిన వ్యక్తి. విద్యార్థి దశ నుంచే ఆయన క్రియాశీల రాజకీయాల్లో కొనసాగుతూ వచ్చారు. దీంతో కారు పార్టీ ఆయనకు అవకాశం ఇచ్చింది. మొత్తానికి తెలంగాణలో జరుగుతున్న పరిణామాలకు చూస్తుంటే నల్గొండ జిల్లాపై ప్రధాన పార్టీలు గురిపెట్టినట్టు కనిపిస్తోంది.

# అన్నీ తానై...అంతా తానై..
## గెలుపులో బండి మార్క్

**కరీంనగర్ ప్రజాబలం ప్రతినిధి: మార్చి 11,** రెండు ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు వచ్చాయి. అవి అందరూ ఓట్లేసే ఎన్నికలు కావు. చదువుకున్న వారు అదీ డిగ్రీ ఆపైన చదువుకున్న టీచర్లు, గ్రాడ్యుయేట్లు మాత్రమే ఓట్లేసే ఎన్నికలు. వారిని కన్వీన్స్ చేసి ఓట్లు వేయించుకోవడం అంత ఈజీ కాదు. అయినా బీజేపీ ముందుగానే అభ్యర్థులను ప్రకటించి రంగంలోకి దిగింది. ప్రకటించిన అభ్యర్థులు కొత్తవారు. నాలుగు జిల్లాల్లో ఉన్న ఆ పార్టీ క్యాడర్‌కి కూడా సుపరిచిత నేతలేం కాదు. అయినా ఆ ఇద్దరు విజయం సాధించారు. ఇప్పుడా విక్టరీపై విశ్లేషణలు జోరుగా సాగుతున్నాయి. ఆ విక్టరీ వెనక ఎవరున్నారు..? గెలుపుకు ఏయే అంశాలు దోహదపడ్డాయి..?ఉత్తర తెలంగాణలో కమలం వికసించింది. కరీంనగర్, ఆదిలాబాద్, నిజామబాద్ మెదక్ జిల్లాల ఎమ్మెల్సీ ఎన్నికల్లో రెండు స్థానాలను కైవసం చేసుకుని బీజేపీ తన సత్తా చాటింది. అటు టీచర్ల ఎమ్మెల్సీ ఇటు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాలను తన ఖాతాలో వేసుకుని దూకుడు ప్రదర్శిస్తోంది. రెండు సీట్లను గెలుచుకోవడం కోసం పక్కా స్కెచ్‌తో రంగంలోకి దిగి ప్రత్యర్థులను మట్టి కరిపించారు కమలనాథులు.. అందరికంటే ముందుగానే అభ్యర్థులను ప్రకటించింది బీజేపీ.. పట్టభద్రుల స్థానానికి సంగారెడ్డి జిల్లాకు చెందిన చిన్నమైల్ అంజిరెడ్డిని.. ఉపాధ్యాయ నియోజకవర్గానికి ప్రైవేట్ విద్యాసంస్థల అధినేత మల్క కొమురయ్యలను ఖరారు చేసింది.ఆ ఇద్దరు అభ్యర్థులు కూడా అటు పార్టీలో పెద్ద పేరున్న నేతలేం కాదు. ఇటు ప్రజల్లో పలుకుబడి కూడా అంతంత మాత్రమే. అయితే క్యాండేట్‌లను ప్రకటించడమే ఆలస్యం క్యాంపేయినింగ్ స్టార్ట్ చేసింది కాషాయ పార్టీ. ఎన్నికల షెడ్యూల్ కంటే ముందే అభ్యర్థులు ప్రచారం ప్రారంభించడం ప్లస్ పాయింట్‌గా మారింది.గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ బరిలోకి దిగకపోవడంతో అధికార కాంగ్రెస్ వర్సెస్ బీజేపీగా పోరు మారింది. దాంతో రెండు పార్టీలు ఈ ఎమ్మెల్సీ ఎన్నికలను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి.బీజేపీ నాయకత్వం మొత్తం రంగంలోకి దిగి తమదైన శైలిలో ప్రచారాన్ని హోరెత్తించింది. ఉత్తర తెలంగాణలో జరిగిన ఎన్నికలను డీల్ చేసేందుకు అటు సంఘ్ పరివార్, ఇటు బీజేపీ క్యాడర్‌ను ఫీల్డ్‌లోకి దించి ఎక్కడిక్కడ బాధ్యతలను అప్పగించారు. ముందుగా పార్టీ క్యాడర్‌తో మీటింగ్‌లు నిర్వహించి. ఎన్నికల్లో గెలుపు ఆవశ్యకతను చెప్పి వారిని సమాయాత్తం చేశారు. క్యాడర్‌ను మోటివేట్ చేసే బాధ్యతల్ని పార్టీలోని ఆర్గనైజింగ్ సెక్రటరీలు, ఎమ్మెల్యేలు, ఎంపీలు తీసుకున్నారు.క్యాడర్‌కు శిక్షణ పూర్తికాగానే ఓటర్లను కలిసే కార్యక్రమానికి రూపకల్పన చేసి క్షేత్రస్థాయి ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ వ్యవహారాలు అన్నీ చక్కదిద్దే బాధ్యతతో పాటు, ప్రచారాన్ని లీడ్ చేసారు కేంద్రమంత్రి బండి సంజయ్.. 25మందికి, 50మంది ఓటర్లకు ఒకరు చొప్పున పచ్చీస్ ప్రభారీ, పచాస్ ప్రభారీలను ఇన్చార్జులుగా నియమించి వారిని మానిటర్ చేసే పనిని సైతం సంజయ్ స్వయంగా చేపట్టారంటే బీజేపీ ఈ ఎన్నికలను ఎంత చాలెంజ్‌గా తీసుకుందో అర్దం చేసుకోవచ్చు.పచ్చీస్ ప్రభారీలతో కేంద్రమంత్రి నిత్యం మాట్లాడుతూ వారిని ఉత్తేజపరచడమే కాకుండా వారితో భారీ సమావేశాలను సైతం ఏర్పాటు చేసారు. కాంగ్రెస్ పార్టీ బహిరంగసభలను నిర్వహించి సీఎం రేవంత్‌తో ప్రసంగింప చేస్తే బీజేపీ రూట్ మార్చి ఇంచార్జిలతో సమావేశాలను నిర్వహించింది. ఆ ఇంచార్జ్‌లు ఒక్కొక్క ఓటరును కనీసం రెండ్రోజులకు ఓసారి కలిసేలా ప్లాన్ చేశారు. బీజేపీ తమకు ఉన్న అన్ని వనరులను ఉపయోగించి పట్టభద్రులకు, టీచర్లకు ఉన్న సమస్యలను తెలుసుకునే ప్రయత్నం చేసింది.వారి సమస్యలు తెలుసుకుని గత ప్రభుత్వం.. ప్రస్తుతం ప్రభుత్వం తీరును ఎండగడుతూ ప్రచారం సాగించింది. క్యాంపెయినింగ్ బాధ్యత అంతా తన భుజాలపై వేసుకున్న సంజయ్? తమ పార్టీ వివిధ సమస్యలపై పోరాడిన తీరును.. 317 జీవో.. నిరుద్యోగుల సమస్యలపై గతంలో చేసిన కార్యక్రమాలను వివరిస్తూ ముందుకు సాగడం బాగా కలిసి వచ్చింది. పైగా బీజేపీకి ఉన్న ఎనిమిది మంది ఎమ్మెల్యేల్లో ఏడుగురు ఈ స్థానం పరిధిలోనే ఉండటం. ఎంపీల్లో నలుగురు ఇక్కడే ఉండటం ప్లస్ పాయింట్‌గా మారింది. ఎంపీలు, ఎమ్మెల్యేలు దాదాపు నెల రోజుల పాటు ఇతర పనులను పక్కనబెట్టి ఎమ్మెల్సీ పనిలోనే ఉండటం బాగా కలిసి వచ్చిందని చెప్పాలి.

# నిండా ముంచుతున్న మొక్కజొన్న

**వరంగల్ ప్రజాబలం ప్రతినిధి: మార్చి 11,** జన్యుమార్పిడి ఆహార పంటలు పర్యావరణానికి చాలా డేంజర్. ఎందుకంటే అది పర్యావరణంపై ఎలాంటి ఎఫెక్ట్ చూపుతుందో ఊహించడం కష్టం. సంప్రదాయ మొక్కలకు సమస్య. కానీ మారుమూల ప్రాంతాల్లో విత్తనోత్పత్తి కోసమంటూ రహస్యంగా ప్రయోగాలు చేస్తుండడం ఇప్పుడు చర్చనీయాంశమైంది. ములుగు జిల్లా వెంకటాపూర్ పరిసరాల్లో మొక్కజొన్న సాగు జోరుగా సాగుతోంది. ఇప్పుడు దిగుబడి రాక సీడ్ ఆర్గనైజర్ చేతులెత్తేయడంతో మ్యాటర్ మొత్తం బయటపడింది. ఈ మొక్కజొన్న సాగు చుట్టూ ఎన్నో డౌట్లు అలాగే ఉన్నాయి. జవాబులే రావాల్సి ఉంది.ఈ మొక్కజొన్న పొత్తుల్ని చూడండి.. ఇది సీడ్స్ ఉత్పత్తి కోసమంటూ ఏజెన్సీ ఏరియాల్లో పండిస్తున్న పంట. సీడ్స్ కోసం పత్తి అయినా మరొకటైనా రైతులతో ఒప్పందాలు చేసుకుని పండించడం ఒకెత్తు. కానీ ఇక్కడ మాత్రం ఇవేవీ లేవు. అంతా సీక్రెట్. సీడ్స్ తేవడం, స్థానిక రైతులకు పండించాలని చెప్పడం, పంట మొత్తం కొంటామని నమ్మించడం ఇదే జరుగుతోంది. ఇప్పుడు దిగుబడి రాక సీడ్ ఆర్గనైజర్ అడ్రస్ లేకుండా పోవడం రైతులు రోడ్డెక్కడంతో కార్న్ సీడ్స్ చుట్టూ డార్క్ సీక్రెట్స్ అన్నీ ఒక్కొక్కటిగా బయటికొస్తున్నాయి.గద్వాల్, ఉమ్మడి మహబూబ్ నగర్ ఏరియాల్లో అక్కడక్కడ కాటన్ సీడ్స్ కోసం పంట పండిస్తుంటారు. కానీ ములుగు జిల్లాలో మాత్రం మొక్కజొన్న సీడ్స్ కోసమంటూ ప్రయోగాలు చేస్తున్నారా.. లేకుంటే ఇది జన్యుమార్పిడి మొక్కజొన్న పంటా అన్నది కీలకంగా మారింది. ఎందుకంటే జన్యుమార్పిడి ఆహార పంటలు పండించాలంటే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అనుమతులు తీసుకోవాలి. ఇష్టంవచ్చినట్లు చేయడానికి వీల్లేదు. ఎందుకంటే జీన్ మోడిఫైడ్ సీడ్స్ తో బయో డైవర్సిటీకి ముప్పు ఉంటుంది. మనం తినే ఫుడ్స్ లో మారిపోయి అది ఆరోగ్యంపై ఎలాంటి ఎఫెక్ట్ చూపిస్తుందో అంచనా వేయడం కష్టం. అందుకే వీటి అనుమతుల విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకుంటారు.మెయిన్ క్వశ్చన్ ఏంటంటే.. ములుగు ఏరియాలో పండిస్తున్న మొక్కజొన్న క్రాప్ జెనెటికల్లీ మోడిఫైడా కాదా అన్నది ఒకటి.. సీడ్స్ కోసమే పండిస్తున్నారా అన్నది ఇంకొకకటి. ఒకవేళ సీడ్స్ కోసమే పండిస్తే అనుమతులు, అగ్రిమెంట్లు, రిజిస్ట్రేషన్లు ఎక్కడ? ఒకవేళ జన్యుమార్పిడి విత్తనాలను నేరుగా తీసుకొచ్చి సాగు చేయిస్తుంటే ఆ అనుమతులు ఏవి? అన్నది కీలకంగా మారాయి. ములుగు ఏరియాలో సాగవుతున్న మొక్క జొన్న క్రాప్ చుట్టూ సవాలక్ష డౌట్లు పెరుగుతున్నాయి. ఒక్కసారి ఈ విత్తన బ్యాగ్ చూడండి.. దీనిపై పేరు లేదు ఊరు లేదు. జస్ట్ ఒక కోడ్ మాత్రమే ఉంది. ఇది కూడా పెద్ద డౌట్. రైతులు చెబుతున్నదాని ప్రకారం ఈ సీడ్స్ అన్నీ విదేశాల నుంచే వస్తున్నాయంటున్నారు. అదే జరిగితే క్వారంటైన్ ఎటు వెళ్లింది.. చెకింగ్స్ ఏమి చేశారు.. ఇక్కడిదాకా ఎలా వచ్చాయి అన్నది కీలకంగా మారుతున్నాయి.అడ్రస్ లేకుండా వెళ్లిన సీడ్ ఆర్గనైజర్స్ ను పట్టుకుంటేనే అసలు నిజాలు తెలుస్తాయంటున్నారు. నిజానికి బీటీ కాటన్ చాలా మందికి తెలుసు. గతంలో పత్తి దిగుబడులు రాక చీడపీడల కారణంగా రైతులు చాలా నష్టపోయే వారు. కానీ బీటీ ఎప్పుడైతే ఎంటర్‌అయిందో పత్తి దిగుబడులు పెరిగాయి. చీడపీడల బాధలు తప్పాయి. బీటీ అంటే బాసిల్లస్ థురెంజియెన్సిస్. ఇందులో క్రై2 ఏసీ అనే జన్యువు కీలకంగా ఉంటుంది. ఇది పత్తిని ఆశించే పురుగు పత్తి ఆకును తినగానే చనిపోయేలా చేస్తుంది. విషపూరితం అన్న ఇది వాణిజ్య పంట అయిన పత్తికి వర్కవుట్ అయింది. అదే ఆహార పంటల్లో ఇలా జన్యుమార్పిడి చేస్తే అది తినే జనాలు, పశు పక్ష్యాదులపై ఎలాంటి డేంజర్ ఎఫెక్ట్ చూపుతుందన్నది క్వశ్చన్ మార్క్. అందుకే వీటి అనుమతులు అంత సులువుగా రావుకానీ మొక్కజొన్నపై చాలానే కుట్రలు జరుగుతున్నాయనడానికి ఇదొక ఎగ్జాంపుల్ మాత్రమే. గతేడాది తమిళనాడులో కూడా ఈ జన్యుమార్పిడి మొక్కజొన్న క్రాప్ చుట్టూ పెద్ద రగడే నడిచింది. 2021 మార్చిలో మొక్కజొన్న సహా 24 ఆహార పంటలను దిగుమతి చేసుకోవడానికి జీఎం ? ఫ్రీ సర్టిఫికెట్ తప్పనిసరి చేసింది. ఒక పంట జన్యుమార్పిడా కాదా అన్నది పాలిమరేజ్ చైన్ రియాక్షన్ పద్ధతిలో తెలుస్తుంది. ఇటీవలే నేషనల్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ ఫుడ్ టెక్నాలజీ సైంటిస్టులు సమర్పించిన జర్నల్ లో భారత్ లో మొక్కజొన్న ప్రాసెస్డ్ ఫుడ్ ఐటమ్స్ లో జన్యుమార్పిడి చేసిన ఆనవాళ్లను గుర్తించారు. జీఎం పాజిటివ్ వచ్చింది. ఇది ఆందోళనపరిచే విషయం. ఇదే సీన్ ములుగు జిల్లా ఏజెన్సీలో రిపీట్ అయిందా అన్నది శాంపిల్స్ టెస్ట్ చేస్తేనే బయటకు వస్తుందంటున్నారు.

ములుగు జిల్లాలో బీటీ మొక్కజొన్న సాగు చేస్తున్నామన్న విషయం అక్కడి గిరిజన రైతులకు కూడా తెలియదు. కొన్ని విత్తన కంపెనీల పేర్లతో కొంతమంది ఆర్గనైజర్లు, ఏజెంట్లు వేసిన ఉచ్చులో పడ్డారు అక్కడి అమాయక రైతులు. మొక్కజొన్న విత్తనాలను సాగు చేస్తే ఎకరాకు 4 టన్నుల పంట దిగుబడి వస్తుందని.. భారీగా ఆదాయం వస్తుందని ఆశ చూపించడంతో.. దాదాపు 5 నుంచి 6 వేల ఎకరాల్లో విత్తనాల కోసమే మొక్కజొన్న సాగు చేశారు అక్కడి రైతులు. కానీ పంట కోసే సమయానికి చూస్తే.. కనీసం ఎకరాకు 3 నుంచి 4 క్వింటాళ్లు కూడా వచ్చే పరిస్థితి కనిపించడం లేదు. అంతేకాదు.. ఇక్కడ బీటీ సాగు చేస్తున్నారేమో అన్న అనుమానాలను బలపరచడానికి మరికొన్ని సాక్ష్యాలు కనిపిస్తున్నాయి.విత్తన కంపెనీలకు చెందిన ఆర్గనైజర్లు, ఏజెంట్లు.. రైతులతో మాట్లాడి ఇదిగో ఈ విత్తనాలను నాటించారు. కానీ అధికారికంగా ఎలాంటి అగ్రిమెంట్లు చేసుకోలేదు. రాతపూర్వకంగా ఏ కంపెనీ విత్తనాలను ఇస్తున్నారు.. ఎలా సాగు చేయాలి. ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి.. ఎంతకు పంటను కొంటారన్నది లేదు. పైగా రైతులకు విత్తనాలను సరఫరా చేసిన ప్యాకెట్లపై ఏ కంపెనీ పేరు గానీ, సింబల్ గానీ లేదు. కేవలం కొన్ని కోడ్ నెంబర్లు వేసిన తెల్ల సంచుల్లో విత్తనాలను ప్యాక్ చేసి ఇచ్చారు. ఏజెంట్ల మాటలు నమ్మి సాగు మొదలుపెట్టేశారు. కంపెనీ పేర్లను చెప్పి.. పొలాల్లో బోర్డులు కూడా పెట్టలేదు. గిరిజన ప్రాంతాల్లో అదీ చదువు అసలే రాని రైతుల పొలాల్లోనే ఎందుకు వీటిని సాగు చేస్తున్నారు? దిగుబడి రాలేదని తెలిశాక.. విత్తనాలు సరఫరా చేసిన ఏజెంట్లు, ఆర్గనైజర్లు ఎందుకు పరారయ్యారు?ఈసారి మొక్కజొన్న పొత్తుకు గింజలు రాకపోవడంతో ఏజెంట్లు పంట కొనలేదు. నష్టపరిహారం ఇవ్వకపోవడంతో రైతుల ఆందోళన చేయడంతో మ్యాటర్ అంతా బయటకు వచ్చింది. సంప్రదాయ విత్తనాల తయారీ రైతుల చేతి నుంచి ఎప్పుడో బడా కంపెనీల చేతిలోకి వెళ్లిపోయింది. గతంలో రైతులు విత్తును దాచుకునే వారు. కానీ ఇప్పుడు కంపెనీలు అమ్మినవే కొనే పరిస్థితి వచ్చింది. అయితే చాలా కంపెనీలు డైరెక్ట్ గా రంగంలోకి దిగకుండా దొంగచాటుగా ప్రయోగాలు చేస్తూనే ఉన్నాయి. జీవ వైవిధ్యాన్ని ప్రభావితం చేసేలా ఏ ప్రయోగం చేసినా సంబంధిత శాఖల నుంచి అనుమతులు తీసుకోవాలని బయోలాజికల్ డైవర్సిటీ చట్టం 2002 చెబుతోంది.ఇప్పుడు ప్రశ్న ఏంటంటే సీడ్ ఆర్గనైజర్ ఎవరు.. ఏ కంపెనీ కోసం పని చేస్తున్నారన్నది తేలాలంటున్నారు. ఇల్లీగల్ జీఎం అయితే పర్యావరణానికి ప్రమాదమని గుర్తు చేస్తున్నారు. ఇది విత్తన చట్టాన్ని ఉల్లంఘించడమే అవుతుంది. ఇలా విత్తనాల కోసమే పంటలు సాగు చేయిస్తుంటే రిజిస్టర్ చేసుకోవాలి. అప్పుడు రైతులకు పక్కాగా నష్టపరిహారం ఇవ్వాల్సి ఉంటుంది. కానీ బాధ్యతల నుంచి తప్పించుకోవడానికి రిజిస్ట్రేషన్ లేకుండా, కాంట్రాక్ట్ లేకుండా ఆర్గనైజర్స్ రంగంలోకి దిగుతుంటారు. అటు విత్తన కంపెనీలు కూడా డైరెక్ట్ గా రైతులతో డీల్ చేయవు. మధ్యవర్తులను రంగంలోకి దింపుతాయి. బయోడైవర్సిటీ చట్టం ప్రకారం ఉల్లంఘనలు రుజువైతే మూడేళ్ల జైలు శిక్ష, 5 లక్షల జరిమానా ఉంటుంది. ఇది ఎంత లెక్క. అందులోనూ దీన్ని నిరూపించి చట్టం ముందు పెట్టే పరిస్థితి ఉందా?

# రైతులకు కన్నీరు తెప్పిస్తున్న పుదీనా

**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** మార్చి 11,పుదీనా... మనం వండే ప్రతి వంటలో వాడుతుంటాం. సూపర్ మార్కెట్కు వెళ్తే ఒక్కో కట్ట రూ.10కి అమ్ముతుంటారు. చిరు వ్యాపారుల దగ్గరికి వెళ్లినా రూ.5 కి తక్కువ ఉండదు. కానీ, రైతులకు మాత్రం కట్టకు ఒక్క రూపాయి కూడా రావడం లేదు. పోనీ నిల్వ చేసుకొని తర్వాత అయినా అమ్ముకుం దామనుంచే ప్రభుత్వాలు అలాంటి ఏర్పాట్లు చేయడం లేదు. దీంతో ధర తగ్గినప్పుడల్లా మార్కెట్లోనే పారబోయాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. ఫలితంగా కూలీల ఖర్చులు కూడా రావడం లేదని రైతులు వాపోతున్నారు. కోల్ స్టోరేజీలు ఏర్పాటు చేసి ధర ఉన్నప్పుడు అమ్ముకునే అవకాశం కల్పించాలని కోరుతున్నారు. మరిన్ని రైతులు బజార్లు, పుదీనా ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేసినా కొంత మేర మేలు జరుగుతుందని అంటున్నారు. పుదీనా పంట ఎకరం, అరెకరం ఉన్న రైతులు కూడా సాగు చేసుకోవచ్చు. కానీ, అడుగు మందులు, పిచికారీ మందుల ధరలు, కూలీ రేట్లు విపరీతంగా పెరిగిపోవడంతో గిట్టుబాటు కావడం లేదు. పంట కాలం 45 రోజుల నుంచి 60 రోజులే అయినప్పటికీ... ఒక ఎకరానికి సహజ ఎరువులు (పశువుల పేడ, పౌల్ట్రీ ఎరువు) తో పాటు యూరియా, డీఏపీ లాంటి మందులు వేయాల్సి ఉంటుంది. పంటకు దోమ, పచ్చ పురుగు, నల్ల పురుగు, ఆకు తెగులు, పేను బంక తదితర రోగాలు వస్తుంటాయి.వీటి నివారణకు క్యాబ్రి యో టాప్, అక్టోబట్, ర్యాపిడ్, బెంజర్, ప్రోక్లెయిమ్, అమిస్టార్, పితోరా... తదితర మందులు వాడుతుంటారు. వీటితో పాటు కలుపు, కోత కూలీల ఖర్చులు కలుపుకొని... రూ. 60 వేల నుంచి రూ. 80 వేల వరకు ఖర్చు అవుతోంది. ఈ పంట కోస్తే దాదాపు 80 వేల నుంచి లక్ష కట్టలు వస్తాయి. అంటే మార్కెట్లో మినిమం కట్టకు రూ.1.50 నుంచి రూ.2 పలికితే కొంత లాభం ఉంటుంది. కానీ, ప్రస్తుతం ఒక్కో కట్ట రూ.40 పైసల నుంచి రూ. 60 పైసలు మాత్రమే పలుకుతుంది. ఈ లెక్కన ఒక్క పంటకు (రెండు నెలలు) రూ. 30 వేల వరకు నష్టం వస్తుందని రైతులు వాపోతున్నారు.పుదీనా పంటను సాధారణంగా చేవెళ్ల నియోజకవర్గంలో ఎక్కువగా సాగు చేస్తుంటారు. ఇందులోనూ చేవెళ్ల మండలం ముడిమ్యాల, మల్కాపూర్, రావుల పల్లి , కుమ్మెర, మొయినాబాద్ మండలం తోలుకట్ట, అప్పారెడ్డి గూడ, నక్కల పల్లి తదితర గ్రామాల్లో ఎక్కువగా సాగు చేస్తుంటారు. ఈ గ్రామాల నుంచి ప్రతి రోజూ కనీసం రెండు మినీ వ్యాన్లలో హైదరాబాద్లోని గుడి మల్కాపూర్ మార్కెట్కు తీసుకెళ్తుంటారు. పంట మొత్తం అమ్మితే సరే.. లేదంటే నిల్వ చేసుకునే అవకాశం లేకపోవడంతో పారబోయాల్సిన పరిస్థితి ఉంటోంది. కోల్ట్ స్టోరేజీలు ఏర్పాటు చేస్తే మరుసటి రోజు అమ్ముకునే చాన్స్ ఉంటుందని రైతులు చెబుతున్నారు. అంతేకాదు ఈ పంటలు ప్రాంతంలోనే పుదీనా ప్రాసెపింగ్ యూనిట్లు ఏర్పాటు చేయించి.. వారికే అమ్మేలా ఒప్పందం చేయిస్తే మేలు జరుగుతందని అంటున్నారు. దీంతో పాటు నగర శివారులో మరో మార్కెట్ తో పాటు మరిన్ని రైతు బజార్లు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. ఇలా చేస్తే రైతులు నేరుగా వినియోగదారులకు అమ్ముకునే అవకాశం ఉంటుందని చెబుతున్నారు.

## భార్యపై హత్యాయత్నం చేసిన భర్త




తిరుపతి పెళ్లకూరు మండలం టెంకాయతోపు గుర్రపుతోటలో దారుణం జరిగింది. భార్య లక్ష్మిప్రియను అతి కిరాతకంగా స్క్రూడ్రైవర్తో భర్త హేమంత్ పొడిచాడు. లక్ష్మిప్రియ కేకలు విని స్థానిక యువకులు అక్కడికి చేరుకోవడంతో భర్త హేమంత్ పరారయ్యాడు.

శ్రీ కాళహస్తి కి చెందిన హేమంత్ కుమార్ అనే యువకుడు కడప జిల్లా రైల్వే కోడూరు చెందిన లక్ష్మి ప్రియ ను ప్రేమించి పెద్దలను ఎదిరించి ప్రేమ వివాహం చేసుకున్నాడు. హేమంత్ కుమార్ పెళ్లైన కొద్ది రోజుల నుండే లక్ష్మి ప్రియాను కట్నం డబ్బులు కోసం వేధించడం మొదలుపెట్టాడు. పలుమార్లు లక్ష్మిప్రియపై దాడి చేసి కట్నం డబ్బులు తెస్తావా తేవా లేకుంటే నేను ఇంట్లో నుంచి తరిమేస్తానని కొట్టడంతో తన తల్లిదండ్రుల దగ్గరకు వెళ్లి అక్కడే ఉంటుంది.

వివాహమైన సంవత్సరానికి మగ బిడ్డకు జన్మనిచ్చిన లక్ష్మిప్రియపై భర్త హేమంత్ కుమార్ అనుమానం పెంచుకున్నాడు.నాలుగు నెలల క్రిందట భార్య వద్దకు వెళ్లి నిన్ను బాగా చూసుకుంటాను నాతో వచ్చేయి మనం వేరు కాపురం ఉందామని చెప్పి కాళహస్తిలోని ఓ ఇంటిని అద్దెకు తీసుకొని జీవనం సాగిస్తున్నారు.ఈ క్రమంలో రెండు రోజుల క్రితం భార్యభర్తల మధ్య వివాదం చోటు చేసుకోవడంతో భార్యపై దాడి పాల్పడ్డాడు.దాడిలో గాయపడిన భార్యను ఆసుపత్రికి తీసుకెళ్తానని నమ్మబలికించి పెళ్లకూరు మండలం టెంకాయతోపు వద్దకు తీసుకు వచ్చి ఆ మహిళపై అత్యంత కిరాతకంగా స్క్రూడ్రైవర్తో పొడిచి కత్తితో దాడి చేశాడు.

దాడి చేస్తున్న సమయంలో అటుగా వెళుతున్న నలుగురు యువకులు గమనించి ఆ మహిళను కాపాడారు. ఈ క్రమంలో నిందితుడు హేమంత్ అక్కడి నుంచి పరారైయ్యాడు. ప్రేమించి నమ్మబలికి ప్రేమ వివాహం చేసుకున్న ఆ మహిళపై అత్యంత కిరాతకంగా దాడి చేయడంతో ప్రస్తుతం ఆస్పత్రిలో ఆ మహిళ చికిత్స పొందుతుంది.

## లిఫ్ట్ ప్రమాదంలో టిజీఎస్పీ అడిషనల్ కమాండెంట్ మృతి



రాజన్న సిరిసిల్ల తెలంగాణ స్పెషల్‌పోలీస్ 17వ బెటాలియన్ అడిషనల్ కమాండెంట్ గా పనిచేస్తున్న తొట గంగారాం (58) లిఫ్ట్ ప్రమాదంలో గాయపడి మృతి చెందారు. అయన గతంలో తెలంగాణ సచివాలయానికి చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ గా బాధ్యతలు నిర్వర్తించారు. సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ఓ అపార్ట్ మెంట్ లో సోమవారం అర్ధరాత్రి డిన్నర్ చేశారు. అనంతరం అక్కడి నుంచి వెళ్లిపోయేందుకు లిఫ్ట్ వద్ద కొద్దిసేపు వెయిట్ చేశారు. ఏదో సౌండ్ రావడంతో లిఫ్ట్ వచ్చిందనుకొని డోర్ ఓపెన్ చేసి లోపలికి వెళ్లగా కింద పడ్డారు. తీవ్రగాయాలపాలైన ఆయనను ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన డాక్టర్లు అప్పటికే గంగారాం చనిపోయారని నిర్ధారించారు. నిజామాబాద్ జిల్లా కోటగిరి మండలం సిద్దులం గ్రామానికి చెందిన గంగారామ్ కు భార్య , ముగ్గురు పిల్లలున్నారు. . గంగారాం మృతితో పోలీస్ శాఖలో విషాదం నెలకొంది. ఆయన మృతి విషయం తెలుసుకున్న కుటుంబసభ్యులు కన్నీటి పర్యంతమయ్యారు.

## లారీ పోవడంతో వ్యక్తి మృతి

రంగారెడ్డి రాజేంద్రనగర్ సర్కిల్ అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో విషాదం జరిగింది. రాజేంద్రనగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పక్కన ఒక గోదాం వద్ద నిద్రిస్తున్న వ్యక్తి పైనుండి గుర్తుతెలియని లారీ దూసుకెళ్లింది. లారీ డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా లారీ రివర్స్ తీసుకునే క్రమంలో ఈ ఘటన జరిగింది. ఈ ప్రమాదంలో వ్యక్తి సంఘటన స్థలంలోనే మృతి చెందాడు. మంగళవారం ఉదయం ఈ విషయాన్ని గమనించిన స్థానికులు అత్తాపూర్ పోలీసులకు సమాచారం అందించడంతో, సంఘటన స్థలానికి చేరుకున్న అత్తాపూర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు...

## జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో తీవ్ర ఉద్రిక్తత

కుత్బుల్లాపూర్ రామ లింగేశ్వర ఆలయంలో దొంగతనం ఘటన లో ?హిందూ సంఘాలు ధర్నా చేస్తారనే ప్రచారం తో పోలీసులు భారీగా మోహరించారు. గుడి ఆవరణలో భారీకేడ్లు ఏర్పాటు చేసారు. దొంగ తనానికి పాల్పడిన వారిని పట్టుకుని,ఉదయం మీడియా సమావేశం బాల నగర్ డీసీపీ సురేష్ కుమార్ ఏర్పాటు చేసారు. దేవాలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. బజరంగదళ్ కార్యకర్తలు వస్తున్నారన్న నేపథ్యంలో బారిగా మోహరించిన పోలీసులు.క్లూస్ టీం ను రంగంలోకి దింపిన పోలీసులు ఆధారాలు సేకరించి దర్యాప్తు చేస్తున్నారు...

# శ్రవణ్ లేని లోటు పూడ్చలేనిది

## ఆయన కాంగ్రెస్ పార్టీకి అందించిన సేవలు అజరామరం

## ఆయన కుటుంబానికి అండగా ఉంటా : మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



హుజుర్నగర్ పురపాలక సంఘం మాజీ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ సీనియర్ నేత కస్థాల శ్రవణ్ మరణం తీరని లోటు అని అది ఇంకొకరితో పూడ్చ లేనిదని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.సోమవారం సాయంత్రం హుజుర్నగర్ నియోజకవర్గ కేంద్రంలో రోడ్డు ప్రమాదంలో మరణించిన శ్రవణ్ పార్థివ దేహాన్ని ఆయన నేడు సందర్శించి ఆయన కాంగ్రెస్ పార్టీ పతాకాన్ని కప్పి నివాళులు అర్పించారు

ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ దివంగత శ్రవణ్ కుటుంబానికి పూర్తి అండ దండలందించడంతో పాటు శ్రవణ్ పిల్లలకు చదువు పూర్తి అయ్యేంత వరకు చదివిస్తానని ఆయన భరోసా ఇచ్చారు.హుజుర్నగర్ నియోజకవర్గ ఎస్.సి సెల్ విభాగానికి అధ్యక్షుడిగా,మున్సిపల్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ గా శ్రవణ్ అందించిన సేవలను ఆయన గుర్తుచేశారు.పసరు కట్టు వైద్యంలో ప్రజల మన్ననలు పొంది ప్రజాప్రతినిదిగా రాణించిన శ్రవణ్ మరణం తనను ఎంతగానో కలచివేసిందన్నారు.శ్రవణ్ ఆత్మకు శాంతి చేకూర్చాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నాని అదే సమయంలో కుటుంబ సభ్యులకు మనోధైర్యం ప్రసాదించాలని కోరుకుంటున్నాన్నారు.

# రవాణా శాఖకు పేరు తేవాలి



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** తెలంగాణ పోలీస్ అకాడమి లో కొత్తగా ఎంపికై నియమకపత్రాలు పొందిన అసిస్టెంట్ మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ శిక్షణ తరగతుల ప్రారంభ కార్యక్రమానికి మంత్రి పొన్నం ప్రభాకర్ హజరయ్యారు.

ఈ కార్యక్రమంలో రవాణా శాఖ కమిషనర్ సురేంద్ర మోహన్, తెలంగాణ పోలీస్ అకాడమి డైరెక్టర్ శ్రీనివాస్ రావు ,డిప్యూటీ డైరెక్టర్ నర్మదా , కొత్తగా నియమకమైన ఏఎంవిఐలు పాల్గోన్నారు.

మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ నూతనంగా ఎంపికై నియామకాలు పొంది రవాణా శాఖ కు గొప్ప పేరు తేవాలని శిక్షణ పొందడానికి వచ్చిన వారికి అభినందనలు , శుభాకాంక్షలు. తరగతుల ఇప్పటికే ప్రారంభం అయ్యాయి. భవిష్యత్ లో మీరంతా సమర్థవంతంగా పేరు తేవడానికి ఈ శిక్షణ ఉపయోగపడుతుంది. గతంలో నెల రోజుల పాటు శిక్షణ ఉండేది ఇప్పుడు నెలుగు నెలల పాటు ఈ శిక్షణ ఉంటుంది. ఫీల్డ్ లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా సమర్థవంతంగా పని చేయడానికి ఈ శిక్షణ ఉపయోగపడుతుంది. రవాణా శాఖ గౌరవాన్ని కాపాడుతుంది. ఉద్యోగం పొందినప్పుడు ఎలా ఉంటారో దానిని ఎప్పటికీ కంటిన్యూ చేయాలి. మీరు చేసే పని రోడ్డు ప్రమాదాల్లో మరణాలు తగ్గించేలా పని చేయాలి. ఫిట్నెస్ ఉందా లేదా డ్రైవింగ్ లైసెన్స్ ఇస్తున్నమా లేదా అనే విధంగా పని చేయవద్దని అన్నారు.

ఈ శిక్షణ ద్వారా ప్రేమ ఆప్యాయత , కఠిన్యత ఉండాలి. ఇది కంటిన్యూ చేస్తే మీకు భవిష్యత్ లో ఎలాంటి ఇబ్బందులు రావు. రవాణా శాఖ మంచి పేరు తీసుకురండి. రవాణా శాఖ డిపార్ట్మెంట్ కి మొదటిసారి లోగో తయారు చేశాం. మీకు వాహనాలు వస్తున్నాయి.. దానిపై డిపెర్టమెంట్ లోగో ఉంటుంది. రవాణా శాఖ రూల్స్ పాటించని వారు మన వాహనాలు చూసిన మన లోగో ను చూసిన భయపడాలి. నియమ నిబంధనలకు లోబడి పని చేయండి. వారికి సాంస్కృతిక కార్యక్రమాలు పాటలు తదితర కంపిటిషన్ పెట్టండి. ఈ ట్రైనింగ్ ఐపోయిన తరువాత ఇప్పటికే ఉద్యోగాలు పొందిన పాత వారికి 50 మంది చొప్పున ఒక బ్యాచ్ గా రెండు నెలల శిక్షణ ఉండాలి. సమాజంలో మంచి ఆఫీసర్ గా ఉండాలి. గతంలో 46 జీవో ,317 జీవో కోసం పిలిస్తే డైరెక్టర్ శ్రీనివాస్ రావు స్పష్టంగా చెప్పాల్సింది చెప్పేవారు. మీ టాలెంట్ ప్రూవ్ చేసుకోవడానికి మంచి ప్లాట్ ఫామ్. ఆటోమేటిక్ టెస్టింగ్ సెంటర్స్ , వాహన సారథి ఆటోమేటిక్ టెస్టింగ్ డ్రైవింగ్ సెంటర్స్ ఏర్పాట్లు చేస్తున్నాం. మీకు సమస్యలు ఏమున్న వింటాం పరిష్కారం చేస్తాం.. డిపార్ట్మెంట్ గౌరవం పెరగడం అవసరం. మరోసారి కాలేజి లో జాయిన్ అయ్యామనుకొని నేర్చుకోండి ఉ చదువుకోండి. పూర్తి స్థాయిలో మనుసు పెట్టి శిక్షణ తోసుకొండీ. ఈ శిక్షణ మీ జీవితంలో మార్పు తెచ్చి భవిష్యత్ కి మార్గదర్శకత్వం కావాలని అన్నారు.

# 40 నెలల్లో ఎస్టీపీపీ 800 మెగావాట్ల పవర్ ప్లాంట్ పూర్తి చేయాలి

## వచ్చే నెలలో పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలి

## ప్లాంట్ నిర్మాణానికి బి.హెచ్.ఇ.ఎల్. తో ఒప్పందం సందర్భంగా సీఎండీ ఎన్.బలరామ్

మంచిర్యాల జైపూర్ వద్ద గల 1200 మెగావాట్ల సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్ర ప్రాంగణంలో మరో 800 మెగావాట్ల అల్ట్రా సూపర్ క్రిటికల్ థర్మల్ ప్లాంట్ నిర్మాణానికి ఇప్పటికే టెండర్లు పూర్తి కాగా ఈ నిర్మాణ పనులకు సంబంధించి ప్రభుత్వ సంస్థ అయిన భారత్ హెవీ ఎలక్ట్రికల్ లిమిటెడ్ (బి.హెచ్. ఇ.ఎల్.) తో సింగరేణి సంస్థ ఒప్పందం కుదుర్చు కుంది. హైదరాబాద్ సింగరేణి భవన్ లో జరిగిన ఈ కార్యక్రమంలో సింగరేణి సంస్థ తరఫున సీఎండీ ఎన్.బలరామ్ తో పాటు డైరెక్టర్ (ఈ అండ్ ఎం) డి.సత్యనారాయణ రావు, డైరెక్టర్ (ఆపరేషన్స్), ఎల్.వి.సూర్యనారాయణ, డైరెక్టర్(పీ అండ్ పీ) కె.వెంకటేశ్వర్లు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూమెంట్) ఎస్.డి.ఎం.సుభానీ, సింగరేణి విద్యుత్ విభాగం ఉన్నతాధికారులు, బి.హెచ్.ఇ.ఎల్. నుంచి జనరల్ మేనేజర్ మరియు హెడ్ పార్థసారథి దాస్, జీఎం జోగేష్ గులాటి, ఇతర అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సీఎండీ ఎన్.బలరామ్ మాట్లాడుతూ.. గరిష్టంగా నాలుగు సంవత్సరాల్లో పూర్తి చేయాలని ఒప్పందం ఉన్నప్పటికీ, 40 నెలల్లోనే పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఇందుకు అనుగుణంగా వచ్చే నెల నుంచే పనులు ప్రారంభించాలన్నారు. ఇచ్చిన షెడ్యూల్ లోపే పనులు పూర్తయ్యేలా నిరంతర పర్యవేక్షణ ఉండాలన్నారు. పవర్ ప్రాజెక్టు ప్రాంగణంలో అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని, వీటిని వినియోగించుకుని త్వరితగతిన ప్లాంట్ నిర్మాణాన్ని పూర్తి చేయాలని సూచించారు.

ఈ సందర్భంగా బీహెచ్ఈఎల్ జీఎం అండ్ హెడ్ శ్రీ పార్థసారథి దాస్ మాట్లాడుతూ.. సింగరేణి పవర్ ప్లాంట్ను అతి ప్రాధాన్య ప్రాజెక్టుగా తమ బోర్డు నిర్ణయించిందని, ఈ నేపథ్యంలో పనులను వెంటనే ప్రారంభిస్తామన్నారు. గతంలో చేపట్టిన 1200 మెగావాట్ల ప్రాజెక్టులో ఎదురైన సమస్యలను ముందే అధిగమించేలా ప్రణాళికలు రూపొందించినట్లు వెల్లడించారు.

# వైసీపీ పాలనలో దేవాలయాలపై జరిగిన దాడులు హిందూ మతానికి జరిగిన అవమానం..

## గత ప్రభుత్వ హయాంలో దేవాలయాల పై జరిగిన దాడుల పై పూర్తి స్థాయిలో విచారణ చెప్పట్టి దోషులపై కఠిన చర్యలు తీసుకుంటాం

## దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి

అమరావతి 2019 నుండి 2024 మధ్య కాలంలో రాష్ట్రంలోని పలు దేవాలయాల్లో విగ్రహాలు ధ్వంసం చేయడం, రథాలను తగలబెట్టడం వంటి ఘటనలు చోటుచేసుకున్నాయి. ఈ ఘటనలపై జరిగిన విచారణ, నమోదైన కేసులు, ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి శాసన మండలిలో సభ్యుల ప్రశ్నకు సమాధానం ఇచ్చారు.మంత్రి అనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ : "గత ప్రభుత్వం హయాంలో దేవాలయాలపై దాడులకు సంబంధించి రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు వందల సంఖ్యలో ఘటనలు నమోదయ్యాయి. ఇందులో చాలా వరకు నిర్లక్ష్య వైఖరితో సరిపెట్టారు. అప్పటి ప్రభుత్వం ఈ ఘటనలపై కఠిన చర్యలు తీసుకోవాల్సిందిపోయి, మౌనంగా ఉండడం గమనార్హం. హిందూ భక్తుల మనోభావాలను గౌరవించకుండా ఆ ఘటనలను నిర్లక్ష్యంగా పరిగణించారు" అని మంత్రి మండిపడ్డారు. మన ధర్మం మనకు రక్షణగా నిలవాలంటే ప్రభుత్వ పాలకులు భక్తులు మనోభావాలను గౌరవించాలి దేవాలయాల ప్రతిష్టను కాపాడాలి కానీ గత వైసిపి హయాంలో దేవాలయాలపై జరిగిన దాడులను నిర్లక్ష్యం చేయడమే కాదు దోషులను కాపాడేందుకు చిత్తశుద్ధి లేని విచారణలు జరిపింది అని మంత్రి ఆనం ఆగ్రహం వ్యక్తం చేశారు.2019-2024 మధ్య కాలం లో "అంతర్వేది లక్ష్మీనరసింహ స్వామి రథం దహనం, బిట్రగుంట రథం కాలిపోవడం ఆంజనేయస్వామి తోక, విరగొట్టడం, ఇలా ఒకటే రాష్ట్రవ్యాప్తంగా దాదాపు వందల సంఖ్యలో కేసులు నమోదయ్యాయి. అలాగే చాలా దేవాలయంలో భద్రత సమస్యలు రాష్ట్రవ్యాప్తంగా విగ్రహాల ధ్వంసం ఇవన్నీ హిందూ సమాజాన్ని కలవరపరిచాయి అని మంత్రి గుర్తు చేశారు . ప్రభుత్వం కూటమి ప్రభుత్వం వచ్చాక ఈ దేవాలయాల విషయంలో బాధ్యతగా వ్యవహరిస్తుంది ఏదయినా చిన్న చిన్న ఘటనలు జరిగితే తక్షణమే స్పందించి చర్యలు తీసుకుంటుంది గతంలో జరిగినటువంటి ఘటనలను పునరావృతం కాకుండా అందు కొరకు ప్రత్యేక విచారణ కమిటీ ఏర్పాటు చేసి గతంలో నిర్లక్ష్యం చేసిన కేసులపై సమగ్ర విచారణకు ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేశాము.అలాగే ప్రముఖ దేవాలయాల్లో అఱు౦ సర్వైలెన్స్, భద్రతా సిబ్బంది నియామకం కూడా జరుపుతున్నట్లు మంత్రి ప్రకటించారు.భవిష్యత్ లో దేవాలయాలపై దాడులకు పాల్పడిన వారిపై తక్షణమే కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని మంత్రి పేర్కొన్నారు.

"కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే దేవాలయాల సంస్కృతిని సాంప్రదాయాలను తిరిగి స్థాపించినందుకు, భక్తులకు మరింత సౌకర్యాలు అందించేందుకు, భక్తి పరిపూర్ణమైన పాలన అందించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుంది అని మంత్రి తెలిపారు. హిందూ ధర్మ పరిరక్షణ మా ప్రభుత్వ ధ్యేయం. గుడులపై దాడి అంటే భక్తుల మనోభావాలపై దాడి, అలాంటి వారి పై కఠిన చర్యలు తీసుకుంటాం" అని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి స్పష్టం చేశారు.



# వల్లభనేని వంశి రిమాండ్ పొడిగింపు

విజయవాడ వల్లభనేని వంశీకి 14 రోజుల పాటు రిమాండ్ పొడిగించాఉరు. అయనను వర్చువల్గా ఎస్సీ, ఎస్టీ కోర్టులో పోలీసులు ప్రవేశపెట్టారు. న్యాయస్థానం ఈ నెల 25 వరకు వంశీకి రిమాండ్ పొడిగించింది.

# ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల అభివృద్ధికి కట్టుబడి ఉంది

అమరావతి ఆంధ్రప్రదేశ్ శాసనసభలో గిరిజన సంక్షేమ శాఖ మరియు స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి మాట్లాడారు. 2014-2019 కాలంలో రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు. అంగన్వాడీ భవనాల నిర్మాణం, పునరుద్ధరణ, మరమ్మతులు మరియు నిధుల వినియోగం వంటి ముఖ్య అంశాలపై స్పష్టమైన సమాచారం అందించారు. 2014-2019లో నిర్మించిన అంగన్వాడీ భవనాలు మొత్తం 12,496 అంగన్వాడీ భవనాలు నిర్మించబడ్డాయి.వీటిలో 6,161 భవనాలు పూర్తయ్యాయి, ఇంకా కొన్ని భవనాలు నిర్మాణ దశలో ఉన్నాయి.3,154 భవనాలకు పునరుద్ధరణ, మరమ్మతుల నిధులు కేటాయించబడ్డాయి.వీటికి రూ. 111 కోట్లు ఖర్చు చేయబడింది.అంగన్వాడీ భవనాల నిర్మాణానికి ప్రత్యేక నిధులు కేటాయించబడ్డాయి.ఇప్పటికే చాలా ప్రాంతాల్లో నిర్మాణ పనులు పూర్తయ్యాయి.అంగన్వాడీ కేంద్రాలను అభివృద్ధి చేసి, బాలల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతోంది. ముఖ్యమంత్రి నాయకత్వంలో, ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల అభివృద్ధికి కట్టుబడి ఉంది. భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటాం" అని మంత్రి సంధ్యారాణి తెలిపారు.

# భద్రత లోపమనే ముందు బాధ్యతగా సహకరించడం కూడా అవసరం మంత్రి అనిత

అమరావతి వైఎస్ జగన్ ఇంటి దగ్గర అగ్నిప్రమాదం ఘటనపై శాసనమండలిలో హోంమంత్రి అనిత స్పందించారు. భద్రత లోపమనే ముందు బాధ్యతగా సహకరించడం కూడా అవసరం. ఏ ప్రమాదం, నేరం జరిగినా పరిసర ప్రాంతాల ప్రజల ద్వారా సమాచారం, సీసీ టీవీ కెమెరా ఫుటేజ్ విచారణలో కీలకం. నేరం జరిగిన ప్రాంతంలో సీసీ కెమెరాల దృశ్యాలు రికార్డై ఉంటే వాటిని పోలీసులకు అందజేసి సహకరించడం బాధ్యత. కాపాడమని పోలీసులను కోరతారు..కానీ, విచారణకు మాత్రం సహకరించరు. సీన్ ఆఫ్ అఫెన్స్ లో సీసీ కెమెరా దృశ్యాలనే పోలీసులు ముందు పరిశీలిస్తారు. ఛార్జ్ షీట్ వేయాలన్నా సీసీ టీవీ కెమెరాలు, వాటి దృశ్యాలదే కీలక పాత్ర. విచారణ కోసం సీసీ టీవీ ఫుటేజ్ ఎవరిని అడిగినా పోలీసులకు ఇవ్వడం రూల్ అని అన్నారు.

# అంగన్వాడీల డిమాండ్లు న్యాయబద్ధమైనవి వైఎస్ షర్మిలా రెడ్డి



విజయవాడ అధికారంలో వచ్చిన వెంటనే అంగన్వాడీలకు న్యాయం చేస్తామని హామీలు ఇచ్చి, ఇప్పుడు వారికి తీరని అన్యాయం చేస్తుంది కూటమి ప్రభుత్వమని ఏపీసీసీ ఛీఫ్ షర్మిలా రెడ్డి ఆరోపించారు. మాట తప్పి మోసం చేయడం అంటే ఇదే మరి. తమ గోడు వినిపించాలనుకున్న అంగన్వాడీలను ఎక్కడికక్కడ నిర్బంధించడం నిరంకుశత్వానికి నిదర్శనమని అన్నారు. వారి గొంతు నొక్కి, ఆందోళలను అణిచివేయడం కూటమి ప్రభుత్వ నియంత చేష్టలకు పరాకాష్ట. అంగన్వాడీల డిమాండ్లు పూర్తిగా న్యాయబద్ధమైనవి. వెంటనే వారిని పిలిచి ప్రభుత్వం చర్చించాలి. అంగన్వాడీలకు నెలకు గౌరవ వేతనం రూ.26వేలు ఇవ్వాలి. తక్షణం గ్రాట్యూటి చెల్లింపు హామీని అమలు చేయాలి. మినీ అంగన్వాడీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా పరిగణించాలి. హెల్పర్ల పదోన్నతిపై నిర్దిష్టమైన మార్గదర్శకాలు ఇవ్వాలి. పెండింగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలి. విధి నిర్వహణలో అంగన్వాడీలు మరణిస్తే వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగంతో పాటు మట్టి ఖర్చుల కింద రూ.20వేలు ఇవ్వాలి. వీటితో పాటు ఇతర 12 డిమాండ్లపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని, ఈ అసెంబ్లీ సమావేశాల్లోనే దీనిపై ప్రకటన చేయాలని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని అన్నారు.

# కుల గణన చేపట్టడం చారిత్రాత్మకం – విశ్వబ్రాహ్మణ-విశ్వకర్మ ఐక్య సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎర్రోజు భిక్షపతి

**పెద్దపల్లి ప్రతినిది ప్రజాబలం ప్రతినిధి::** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో కి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కుల గణన చేపట్టడం చారిత్రాత్మకమని విశ్వబ్రాహ్మ ణ-విశ్వకర్మ ఐక్య సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎర్రోజు భిక్షపతి అన్నారు. మంగళవారం పెద్దపల్లి ప్రెస్క్లబ్లో జరిగిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు భిక్షపతి మాట్లాడు తూ 'మేము ఎంతో మాకు అంతా' అనే నినాదంతో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తేవాలని ముఖ్యమం త్రి నిర్ణయించడం హర్షణీయమ న్నారు.గత నాలుగు రోజుల క్రితం టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ను కలిసి వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. టీపీసీసీ అధ్యక్షుడు సానుకూలంగా స్పందించి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తా నని హామీ ఇచ్చారని చెప్పారు. ఈ అసెంబ్లీ సమావేశాల్లో వివాదాల జోలికి పోకుండా రాష్ట్ర నాయకులతో కలిసి ముఖ్యమంత్రిని కలిసి కార్పొరేషన్ ఏర్పాటు చేసి పాలకమండలిని నియమించి నిధులు మంజూరు చేయాలని కోరనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షు డు భీమోజు సురేందర్,రాష్ట్ర ఉపాధ్యక్షుడు చెల్లోజు రాజు, జిల్లా గౌరవ అధ్యక్షులు ముల్కల గోవర్ధన్ శాస్త్రీ, జిల్లా ప్రదాన కార్యదర్శి రామగిరి రాజమౌళి, వరంగల్ జిల్లా అధ్యక్షుడు శృంగారపు వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షుడు నాగులమల్యాల ప్రసాద్, అబ్బోజు కోటయ్య, నూతి రవిందర్ చారి, గర్రెపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గోన్నారు.

## గొడ్డలితో మహిళపై దాడి కేసులో నిందితుడు రిమాండ్



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ మార్చి 11** మద్యం మత్తులో తాగునీరు ఇవ్వలేదనే సాకుతో కందుల కుమార్ అనే వ్యక్తి పొగిడి రాంబాయి అనే మహిళపై పాశవికంగా గొడ్డలితో దాడి చేసిన కేసులో నిందితుని అరెస్టు చేసి రిమాండ్ కు పంపించినట్లు పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ కే. శశిధర్ రెడ్డి తెలిపారు. మంగళవారం పట్టణ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో పట్టణ ఎస్ఐ శివ నీతి రాజశేఖర్ తో కలిసి ఆయన వివరాలను వెల్లడించారు. మందమర్రి పట్టణంలోని పాత సీఎస్సీ రోడ్డులో నివాసమున్న కుమార్ కొద్ది సంవత్సరాల క్రితం అనారోగ్యం బారిన పడ్డాడని తెలిపారు. అప్పటి నుండి ఆర్కే- 5 ఏరియా నస్పూర్ కాలనీకి కుటుంబంతో సహా వెళ్లి అక్కడే ఉంటున్నాడని, నాలుగు రోజుల క్రితం పాత సీఎస్సీ రోడ్డులోని తన తల్లి ఇంటికి వచ్చాడన్నారు.

మద్యం సేవించిన కుమార్ సోమవారం రాత్రి సుమారు తొమ్మిది గంటల ప్రాంతంలో రాంబాయి ఇంటికి వెళ్లి త్రాగేందుకు నీరు కావాలని అడిగాడు. రాంబాయి కుమారుడు రవికుమార్ తాగేందుకు నీరివ్వగా వాటిని తాగి వెళ్లిపోయాడు. మళ్లీ కొంచెం సేపటికి వచ్చి నీరు కావాలని అడిగగా రాంబాయి నీళ్లు లేవని సమాదానం చెబుతూ ఖాళీ బిందెను చూపించింది. దీంతో మీరు కావాలనే తాగేందుకు నీరు ఇవ్వడం లేదని బయటకు వెళ్లి గొడ్డలి తీసుకుని వచ్చి దాడికి తెగపడ్డాడనారు. ఇంట్లో ఉన్న రవికుమార్ బయటకు వచ్చే లోపల కుమార్ ఫరారయ్యాడని వెంటనే సమాచారాన్ని పోలీసులకుఅందించగా వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు రాంబాయిని మంచిర్యాల ప్రభుత్వాసుపత్రికితరలించారని తెలిపారు. మెరుగైన చికిత్స కోసం వరంగల్ తలించారన్నారు. రవికుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి నిందితుని కోసం గాలిస్తుండగా మంగళవారం జాతీయ రహదారి టోల్ గేట్ వద్దపారిపోవడానికి సిద్ధంగా ఉండగా నిందుతున్నీ అదుపులోకి తీసుకుని రిమాండ్ తరలించినట్లు మందమర్రి సిఐ శశిధర్ రెడ్డి తెలిపారు.సమావేశంలోఅదనపుఎస్సైలు నూనె శ్రీనివాస్, మాజీద్, కానిస్టేబుల్ రాజేందర్ లు పాల్గొన్నారు.

## సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఎమ్మార్పీఎస్ నిరసన రిలే దీక్షలు

**సీఎం రేవంత్ రెడ్డి మాదిగలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి:అబ్రహం మాదిగ (మహాజన సోషలిస్ట్ పార్టీ) జిల్లా అధ్యక్షులు సంగారెడ్డి**

**ఉద్యోగ నియామకాల ఫలితాలు నియామకాలను ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత అయ్యేంతవరకు నిలిపివేయాలి.**




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చ్ 11(ప్రజాబలం)**సంగారెడ్డి జిల్లా/జిల్లా కేంద్రమైన సంగారెడ్డి కలెక్టరేట్ దగ్గర పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మైసగళ్ల బుచ్చేంద్ర మాదిగ అధ్యక్షతన ప్రారంభమైన రిలే నిరసన దీక్షలు, ఇట్టి దీక్షలను రామ్ చందర్ మాదిగ ఎం ఈ ఎఫ్ జిల్లా అధ్యక్షులు పూలదండలు వేసి దీక్షలను ప్రారంభించారు.రిలే నిరసన దీక్షలకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న అబ్రహం మాదిగ ఎమ్మెస్పీ జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి మాదిగల ఇచ్చిన మాటలకు కట్టుబడి ఉండాలని అసెంబ్లీ సాక్షిగ ఉద్యోగ నియామక ఫలితాలు నియమకాలు ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత పూర్తయ్యేంతవరకు ఉద్యోగ నియమకాలు చేపట్టమని హామీ ఇవ్వడం జరిగింది ఇప్పుడు గ్రూప్ వన్ ఫలితాలు విడుదల చేయడం మాదిగలను దగా చేయడం మోసం చేయడం ఇప్పటికైనా ఉద్యోగ ఫలితాలు నియమకాలు అపాలని గ్రూప్ టూ గ్రూప్ త్రీ ఫలితాలు కూడా నిలిపేయాలని లేనిపక్షంలో పద్మశ్రీ మందా కృష్ణ మాదిగ గారి ఆదేశాల మేరకు మరో యుద్ధం మొదలవుతుందని హెచ్చరించారు,ఈకార్యక్రమంలో పెద్ద గీత మాదిగ ఎంఎంఎస్ రాష్ట్ర నాయకురాలు, రామ్ చందర్ మాదిగ ఎం.ఇ ఎఫ్ జిల్లా అధ్యక్షులు, గంధ గల వీరయ్య మాదిగ ఎమ్మెస్పీ జిల్లా గౌరవ అధ్యక్షులు, దేవరంపల్లి అశోక్ మాదిగ జర్నలిస్ట్ ఫోరం ఉమ్మడి జిల్లా ఇంచార్జ్, ముత్తర గల రాజు మాదిగ ఎమ్మెస్ పి జిల్లా ప్రధాన కార్యదర్శి, కాశిపురం ఆంజనేయులు మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు,మల్యాల నరసింహులు మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు ,పొట్టోళ్ల వెంకటేష్ మాదిగ ఎమ్మెస్ పి పటాన్చెరు నియోజకవర్గం, గంగేరి శ్రీనివాస్ మాదిగ, సీనియర్ నాయకులు, కొంగేరి కృష్ణ మాదిగ పటాన్చెరు నియోజకవర్గం,బూడిద నవాజ్ మాదిగ ఎమ్మెస్పీ నాయకులు మెల్లి నవీన్ మాదిగ ఎమ్మార్పీఎస్ జన్నారం మండలం ఇంచార్జ్, గంగేరి అనిల్ మాదిగ ఎమ్మార్పీఎస్ సంగారెడ్డి మండలం ,జాన్ జంప్గీ ఎమ్మెస్ ఎఫ్ జిల్లా నాయకులు, దప్పు సాయిరాం మాదిగ, పటాన్చెరు రాకేష్ మాదిగ, భాస్కర్ మాదిగ, అశోక్ మాదిగ రజనీకాంత్ మాదిగ ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## టెన్నల వద్ద రంగంలోకి రోబోలు

మహబూబ్ నగర్, మార్చి 11 శైలం ఎడమ గట్టు కాలువ సొరంగం లో గల్లంతైన వారి కోసం సహాయక చర్యల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. మొన్నటివరకు జీపీఆర్ పరికరాలు, స్నిఫర్ డాగ్స్, ఆపై కేరళ నుంచి రప్పించిన కెడావర్ డాగ్స్ రంగంలోకి దిగినా అంత ప్రయోజనం కనిపించలేదు. తాజాగా మంగళవారం నాడు రోబోలు రంగంలోకి దిగాయి. టన్నెల్ లో చిక్కుకున్న వారి ఆచూకీ గుర్తించేందుకు రోబోల ద్వారా అన్వేషిస్తున్నారు. 100 మందితో కూడిన రెస్క్యూ టీమ్ టన్నెల్ లోపలికి వెళ్లి గాలింపు చర్యలు ముమ్మరం చేసింది. టన్నెల్ లోపల 8 మంది చిక్కుకోగా, ఇప్పటివరకూ ఒక్క మృతదేహం మాత్రమే వెలికి తీశారు. అది కూడా కెడావర్ డాగ్స్ రంగంలోకి దిగిన రెండు, మూడు రోజులకు స్పాట్స్ గుర్తించాక.. అక్కడ తవ్వకాలు చేపడితే టన్నెల్ బోరింగ్ మెషిన్ ఆపరేటర్ గా చేసిన గురుప్రీత్ మృతదేహం లభ్యమైంది. నేడు 18వ రోజు మిగతా ఏడుగురి ఆచూకీ కోసం సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. అయితే పది రోజుల కిందటే సీఎం రేవంత్ రెడ్డి రోబోల వినియోగానికి ఆదేశాలు జారీ చేశారు. అవసరమైతే అందుకు ఉత్తర్వులు కూడా జారీ చేస్తామని ఎస్ఎల్బీసీ టన్నెల్ పరిశీలించిన అనంతరం ఇటీవల అధికారులతో అన్నారు.తెలంగాణలో సంచలనం రేపిన ఎస్ఎల్బీసీ టన్నెల్ ఘటనలో గల్లంతైన వారి ఆచూకీ ఇంకా లభ్యం కావడం లేదు. లక్షల ఎకరాలకు సాగునీరు, వందల గ్రామాలకు తాగునీరు అందించేందుకు 2005లో అప్పటి సీఎం వైఎస్సార్ ఎస్ఎల్బీసీ టన్నెల్ ప్రాజెక్టు చేపట్టారు. మొత్తం 44 కిలోమీటర్ల పొడవు సొరంగం ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టి రెండు దశాబ్దాలు పూర్తయినా 35 మీటర్ల మేర పనులు పూర్తయ్యాయి. త్వరగా మిగతా పనులు పూర్తి చేసి సాగునీరు, తాగునీరు అందించాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం భావించింది. ఫిబ్రవరి 18న టన్నెల్ లో పనులు తిరిగి ప్రారంభం కాగా, 22వ తేదీన ఉదయం టన్నెల్ లోపల పైకప్పు కూలిపోవడంతో విషాదం చోటుచేసుకుంది. నాగర్ కర్నూలు జిల్లాలోని అమ్రాబాద్ మండలంలో దోమలపెంట సమీపంలో టన్నెల్ పైకప్పు కూలిందినాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్ ఎప్పటికప్పుడూ టన్నెల్ వద్ద పరిస్థితిపై సమీక్షిస్తున్నారు. ఆర్మీ, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, ర్యాట్ మైనర్స్, సింగరేణి మైన్స్ రెస్క్యూ టీం, దక్షిణ మధ్య రైల్వే, కేరళ కెడావర్ డాగ్స్ స్క్వాడ్, తాజాగా రోబోలు సైతం రెస్క్యూ టీంలో చేరి సహాయక చర్యల్లో పాల్గొంటున్నాయి. 13 కిలోమీటర్ల వరకు తవ్వకాలు పూర్తి కాగా, లోపల నుంచి నీళ్లు ఊట ఊరడంతో బురద పేరుకుపోయి సహాయక చర్యలకు ఆటంకం కలుగుతుందని అధికారులు తెలిపారు. కెడావర్ డాగ్స్, రోబోల ద్వారా ఏమైనా డెత్ స్పాట్స్ గుర్తిస్తే అక్కడ జాగ్రత్తగా తవ్వకాలు జరిపి, ముక్కలు కాకుండా మృతదేహాలను టన్నెల్ నుంచి వెలికితీసేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇటీవల వెలికితీసిన గురుప్రీత్ సింగ్ మృతదేహాన్ని పంజాబ్ తరలించారు. అతడి కుటుంబానికి రూ.25 లక్షల పరిహారం ప్రకటించారు

## కర్నూలు జిల్లాలో ఘోర ప్రమాదం

కర్నూలు, మార్చి 11 కర్నూలు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఆదోని మండలం పాండవగల్లు సమీపంలో కర్ణాటక ఆర్టీసీ బస్సు కంట్రోల్ తప్పి, రెండు బైక్‌లను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో నలుగురు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందగా, మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. హాస్పిటల్ కు తరలించగా కొంత సమయానికే అతడు కూడా చనిపోవడంతో మృతుల సంఖ్య ఐదుకు చేరింది. గంగావతి డిపోకు చెందిన బస్సు ఆదోని నుంచి రాయచూరు వెళ్తుంటే ప్రమాదం జరిగింది. ఈ ఘటనపై పెద్దతుంబలం పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

అసలేం జరిగిందంటే..

కుప్పగళ్ గ్రామానికి చెందిన వీరన్న, ఆదిలక్ష్మిలు బైకుపై వెళ్తున్నారు. కర్ణాటకకు చెందిన దేవరాజు, హేమాద్రి, నాగరత్న మరో బైక్‌పై వీరి వెనుక ప్రయాణిస్తున్నారు. పాండవగల్లు సమీపానికి రాగానే కర్ణాటక ఆర్టీసీ బస్సు ఈ రెండు బైకులను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో దేవరాజు, నాగరత్న, వీరన్న, ఆదిలక్ష్మి అక్కడికక్కడే మృతి చెందారు. తీవ్రంగా గాయపడిన హేమాద్రిని చికిత్స నిమిత్తం ఆదోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా కొంత సమయానికే అతడు కూడా చనిపోయాడు. భారీ రోడ్డు ప్రమాదం కావడంతో ఆదోని డీఎస్పీ సంఘటన స్థలాన్ని పరిశీలించారు. అతివేగం, నిర్లక్ష్యం కారణంగా ప్రాణాలు పోతాయని రోడ్డుపై వాహనాలు నడిపే వారు జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

## తెలంగాణకే తలమానికం... ఎన్డీఎస్ఎల్

**చక్కర కర్మగారాన్ని నాశనం చేసిన ఘనత బీఆర్ఎస్ కే దక్కుతుంది**

**ఎన్నికల్లో ఇచ్చిన హామీని కాంగ్రెస్ మర్చిపోయింది**

**కాంగ్రెస్ ప్రభుత్వం పసుపునకు రూ. 12వేల మద్దతు ధర ఇవ్వాల్సిందే**

**చెరుకు రైతుల కోసం ఉద్యమించేది బీజేపీ పార్టీ మాత్రమే**

**బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ రఘు చిట్నేని**

**మెట్ పల్లిలో చెరుకు రైతులకు మద్దతుగా బీజేపీ మహాధర్నా**



మెట్ పల్లి, తెలంగాణకే తలమానికం... ఎన్డీఎస్ఎల్ కర్మగారాలు అని బీజేపీ రాష్ట్ర నాయకులు, డాక్టర్ రఘు చిట్నేని అన్నారు. మంగళవారం నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ ఇచ్చిన పిలుపు మేరకు మెట్ పల్లి పట్టణంలోని పార్టీ కార్యాలయం ఎదుట జాతీయ రహదారిపై బైఠాయించి రైతులు, రైతు సంఘ ప్రతినిధులతో కలిసి మహా ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. సుమారు గంటపాటు రహదారిపై బైఠాయించి ధర్నా కార్యక్రమాన్నిచేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ రఘు హాజరై మాట్లాడారు 1947లోనే బోధన్ లో ఎన్డీఎస్ఎల్ కర్మాగారం ప్రారంభమైందన్నారు. కొన్ని సంవత్సరాలు చెరుకు రైతులకు లాభదాయకంగా ఉన్న ఎన్డీఎస్ఎల్ ను అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా 2015లో లే ఆఫ్ ప్రకటించి మూసివేసారన్నారు. దీంతో సుమారు 15 వేల ఎకరాల్లో పంటను చెరుకు రైతులు నష్టపోతున్నారన్నారు. కర్మగారాలను అర్ధంతరంగా మూసివేయడంతో చెరుకు రైతులకు ఉపాధి లేక వారితో పాటు, వారి పిల్లల సైతం ఉపాధి కోసం గల్ఫ్ దేశాలకు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొందన్నారు.

కాగా 2013లోనే బీజేపీ ఆధ్వర్యంలో ముత్యంపేట చక్కర కర్మగారాన్ని తెరిపించాలని డిమాండ్ చేస్తూ మెట్ పల్లిలో రైతులతో కలిసి పార్టీలకతీతంగా ధర్నా కార్యక్రమం నిర్వహించామని గుర్తు చేశారు. ప్రస్తుతం కర్మాగారం మూతపడడంతో చెరుకు రైతులు దిక్కుతోచని పరిస్థితిని ఎదుర్కొంటున్నారన్నారు. అంతేకాకుండా తెలంగాణ రాష్ట్రానికి రెండు నవోదయ పాఠశాలలను మంజూరు చేయించిన ఘనత నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ దక్కుతుందన్నారు. ఒకటి కోరుట్ల నియోజకవర్గంలో, మరొకటి జక్రాన్ పల్లిలో మంజూరు చేయించామని, కానీ అక్కడి బోధన్ ఎమ్మెల్యే నిర్లక్ష్యం కారణంగా తాత్కాలికంగా నవోదయ పాఠశాలను ఏర్పాటు చేయలేకపోతున్నామని అన్నారు. జక్రాన్ పల్లిలో కాకుండా బోధన్ ఎమ్మెల్యే అవగాహన లేమితో బోధన్ షుగర్ ఫ్యాక్టరీ భూమిని కేటాయించారని, ఈ నిర్లక్ష్యానికి కారణంగా కేంద్ర ప్రభుత్వం తాత్కలికంగా నవోదయ పాఠశాలను ఏర్పాటు చేయడం నిలిపివేసిందన్నారు.




గత, ప్రస్తుత ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగా సుమారు పదివేల మంది కార్మిక, కర్షక కుటుంబాలు రోడ్డున పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాల ఏర్పాటు తాత్కాలికంగా ఆగిపోవడంతో విద్యార్థులు సైతం ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఇప్పటికైనా పాలకులు స్పందించి చెరుకు రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని వెంటనే చక్కర కర్మగారాన్ని తెరిపించాలని,కర్మాకారానికి సంబంధించిన భూములను అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని డిమాండ్ చేశారు.ఇదిలా ఉండగా ఆది నుంచి రైతుల సంక్షేమానికి బీజేపీ ఆధ్వర్యంలో నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ కృషి చేస్తూనే ఉన్నారని గుర్తు చేశారు. ఆయన కృషి మేరకు పసుపు బోర్డును సాధించుకున్నామని, పసుపు రైతుల సంక్షేమానికి పార్టీ కట్టుబడి ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు రాచకొండ యాదగిరి బాబు, ధర్నా కార్యక్రమ కన్వీనర్, రాష్ట్ర నాయకులు ఏలేటి నరేందర్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ చెట్లపల్లి సుఖేందర్ గౌడ్, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ చెట్లపల్లి మీనా - సుఖేందర్ గౌడ్, నరేష్, రాష్ట్ర ఓబీసీ ఉపాధ్యక్షుడు రుద్ర శ్రీనివాస్, బీజేపీ పట్టణ అధ్యక్షుడు బొడ్ల రమేష్, బీజేపీ నాయకులు, రైతు సంఘం నాయకులు బద్దం శ్రీనివాస్ రెడ్డి, గుంటుక సదాశివ్, వడ్డేపల్లి శ్రీనివాస్, పంచిరి విజయ్, రాజ్ పాల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, బింగి వెంకటేష్,దొనికెల నవీన్, డాక్టర్ వెంకట్ రెడ్డి, పీసు రాజేందర్ రెడ్డి, బత్తుల శ్రీనివాస్, బొడ్ల నరేష్, గుగ్గిళ్ళ తుకారం గౌడ్, బొడ్ల ఆనంద్, పన్నాల రాఘవరెడ్డి, బొడ్ల గౌతమ్, జక్కుల జగదీష్, సదాశివ్, మహేష్, బొమ్మెల శంకర్,జుంగల ఆనంద్, రమేష్ యాదవ్, శ్రీనివాస్, సుంచు రణధీర్, రాజారెడ్డి, కొయ్యల లక్ష్మణ్, శ్రీధర్ రెడ్డి, చెట్లపల్లి సాగర్, కలాల సాయిచందు, ఇట్యాల నవీన్, కుదుకల రఘు, కలిగోట శ్రీనివాస్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జొన్నపంటకు మద్దతు ధర కల్పించాలి

## వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడుకు వినతి.

### నంద్యాల జిల్లా రైతుల సమస్యను వివరించిన మంత్రులు ఫరూక్, బిసి, ఎమ్మెల్యేలు బుడ్డా,గౌరు, గిత్తా, భూమా అఖిల ప్రియ



నంద్యాల జిల్లాలో జొన్న పంటు గిట్టుబాటు ధర లేక రైతుల నష్టపోతున్నారని వ్యవసాయ శాఖ మంత్రి కే. అచ్చెన్నాయుడు దృష్టికి నంద్యాల జిల్లా ప్రజా ప్రతినిధులు తీసుకువెళ్లారు.మంగళవారం అసెంబ్లీలో వ్యవసాయ శాఖ మంత్రి కె. అచ్చెన్నాయుడుని రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్, రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి, శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి,ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ, నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్తా జయసూర్య లు కలిశారు. నంద్యాల జిల్లాలో జొన్న పంట సాగు విస్తీర్ణం విస్తారంగా ఉందని పేర్కొన్నారు. క్వింటా జొన్నలకు రూ. 2400 మాత్రమే చెల్లిస్తున్నారని, రూ.3400 కు మద్దతు ధర పెంచి రైతులను ఆదుకోవాలని వ్యవసాయ మంత్రిని మంత్రులు ఫరూక్,బీసీ జనార్దన్ రెడ్డి, ఎమ్మెల్యేలు కోరారు. జొన్న రైతులకు సంబంధించిన సమస్యను పరిష్కరిస్తామని,మంత్రులు, ఎమ్మెల్యేల ప్రతిపాదనపై మంత్రి అచ్చెన్నాయుడు హామీ ఇచ్చి సానుకూలంగా స్పందించారు.

## ఇంటర్ సెకండియర్ ,ఆ ప్రశ్న ఎటెంప్ట్ చేస్తే ఫుల్ మార్క్స్

**హైదరాబాద్, ప్రజాబలం ప్రతినిధి: మార్చి 11**తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్ ఫస్ట్, సెకండ్ ఇయర్ పబ్లిక్ పరీక్షలు జరుగుతున్న సంగతి తెలిసిందే. మార్చి 10న జరిగిన ఇంటర్‌మీడియట్ సెకండ్ ఇయర్ ఇంగ్లిష్ పరీక్ష ప్రశ్నాపత్రంలో ప్రింటింగ్ మిస్టేక్స్ వల్ల అక్షరాలు కనిపించక రాష్ట్రవ్యాప్తంగా పలు కేంద్రాల్లోని విద్యార్థులు అయోమయానికి గురయ్యారు. ఈ క్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు ఫిర్యాదు చేయడంతో ఇంటర్ బోర్డు దిగొచ్చింది. ఇంగ్లిష్ పరీక్షలో 7వ ప్రశ్నకు మార్కులు కలుపుతామని ఇంటర్‌బోర్డు తాజాగా ప్రకటించింది. 4 మార్కుల 7వ ప్రశ్నకు ముద్రణ లోపం వల్ల సరిగా కనిపించకపోవడంతో విద్యార్థులు అయోమయానికి గురయ్యారని, పైచార్టులో ఇచ్చిన శాతాలు స్పష్టంగా ఉన్నా.. వాటిని వివరిస్తూ పక్కన చిన్నబాక్సుల్లో ఇచ్చిన చుక్కలు, గీతలు సరిగా కనిపించలేదు. దీంతో అనేక పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులు ఈ విషయాన్ని ఇన్విజిలేటర్ల దృష్టికి తీసుకెళ్లారు.కొన్ని చోట్ల ఇంటర్‌బోర్డు నుంచి ఎటువంటి సమాచారం రాలేదని, తెలిసిన మేరకు విద్యార్థులను జవాబులు రాయాలని ఇన్విజిలేటర్లు చెప్పారు. జడ్చర్ల తదితర చోట్ల చీఫ్ సూపరింటెండెంట్లకు పరీక్ష రాసిన కొందరు విద్యార్థులు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. దీనిపై సబ్జెక్టు నిపుణులతో చర్చించిన బోర్డు ఆ ప్రశ్నకు సమాధానం రాసేందుకు అటెంప్ట్ చేసిన వారందరికీ 4 మార్కులు ఇవ్వాలని ఇంటర్‌బోర్డు నిర్ణయించింది. ఈ మేరకు ఇంటర్ బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య ఓ ప్రకటన జారీ చేశారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో ముస్లిం మైనార్టీలను విస్మరించింది



**ఖమ్మం ప్రతినిధి మార్చి 10 (ప్రజాబలం)** ఖమ్మం తెలంగాణ రాష్ట్రంలో ముస్లిం మైనార్టీలను కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరిస్తుందని ఖమ్మం పార్లమెంట్ కాంటెస్ట్ అభ్యర్థి మైనార్టీ నేత "షేక్ మహమ్మద్ రసూల్" ఆరోపించారు తెలంగాణలో 14% ముస్లింలు వున్నా ఒక మంత్రి పదవి లేదు,రాష్ట్ర స్థాయి కార్పొరేషన్ చైర్మన్ లేవు ఎమ్మెల్యేలు కోటాలో ఎమ్మెల్సీ పదవికి మరొకసారి ముస్లింలకు అన్యాయం జరిగింది. కాంగ్రెస్ పార్టీలో ఆర్ఎస్ఎస్ భావజాలం ఉన్న వారు ఉండటం వలన ముస్లిం మైనార్టీలకు పదవులు దక్కకుండా చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా తెలంగాణలో ఉన్న ముస్లిం మైనార్టీలు ఆలోచించాలని బిజెపి తొత్తులు కాంగ్రెస్ పార్టీలో పనిచేస్తున్నారని అది గ్రహించాలని అన్నారు. ఇప్పటికైనా ముస్లిం మైనార్టీ నాయకులందరూ ఏకతాటిపైకి రావాలని కోరారు

# మణికొండ కార్యకర్తలకు కవిత ప్రశంస.



**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 11 మార్చి 2025** భారత రాష్ట్ర సమితి రాష్ట్ర నాయకురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మణికొండకు విచ్చేసే సందర్భముగా భారత రాష్ట్ర సమితి మణికొండ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ ఆద్వర్యంలో నాయకులందరూ ఏకీకృత్తమై ల్యాంకో హిల్స్ విద్యుత్ శక్తి ఆఫీసు వద్ద ఆమెను సాధరముగా, సగౌరవంగా స్వాగతం పలుకుతూ గజమాలతో సత్కరించడం జరిగినది. తదనంతరం స్థానిక నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలి అలకాపూర్ టౌన్షిప్ రోడ్ నెంబర్ 13 కు వెళ్ళి శస్త్ర చికిత్స అనంతరం కోలుకుంటున్న సీనియర్ బీ.ఆర్.ఎస్ నాయకుడు గట్టు రామచందర్ రావును వారి నివాసంలో కలిసి పరామర్శించడం జరిగినది. ఇట్టి సందర్భములో ఆమె మాట్లాడుతూ అధికారంలో ఉన్నా లేకున్నా బీ.ఆర్.ఎస్ పార్టీ ప్రతి నాయకుడు ప్రజా సంక్షేమం గురించి ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటారని తెలియ పరుస్తూ, మణికొండలో మరీ ప్రత్యేకించి గుడ్ మార్నింగ్ నినాదంతో ప్రతి రోజూ ప్రజా క్షేత్రంలో ఉంటూ ప్రజల బాగోగులను తెలుసు కొంటూ ప్రాజభిప్రాయ సేకరణ గావిస్తున్నారణి, ఇదే మాదిరిగా ప్రజలతో మమేకమై ఏ ఎన్నికలు జరిగినా గులాబీ జండా రెప రెప లాడిస్తారని ఆశీస్తూ తన మనో సంకల్పాన్ని వ్యక్త



పరిచారు, ఈ సమయంలో భారత రాష్ట్ర సమితి అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ, కుంభగల్ల ధనరాజ్, గుట్టమీది నరేందర్, రూప రెడ్డి, ఉపేందర్నాధ్ రెడ్డి, ముత్తంగి లక్ష్మయ్య, ఏర్పుల శ్రీకాంత్, సంఘం శ్రీకాంత్, కీర్తి లత గౌడ్, విజయ లక్ష్మి, రాజేంద్ర ప్రసాద్, యాలాల కిరణ్, షేక్ ఆరిఫ్, కృష్ణ రాజీ, సుమనళిని, భానుచందర్, కందాడ ప్రవీణ్, బుద్దోల్ బాబు, మహేందర్, కృపాకర్, బొడ్డు శ్రీధర్, శ్రీనివాస్ చారి, శేఖర్, శివ, యుసేన్, తిరుపతి, మోనిష్, ప్రశాంత్, రామాంజనేయులు, రామకృష్ణ రెడ్డి, మధు చందన, బిందు, అనూష, అన్ను, సంధ్య, అన్నపూర్ణ, సాగర్, హరి, ప్రసాద్, రాధిక, ప్రియా, జ్యోతిలు పాల్గొన్నారు.

# రిసెర్చ్ స్కాలర్ గా ఎంపికైన సాయిరాం కు అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే వేముల వీరేశం



**నకిరేకల్ ప్రజాబలం ప్రతినిధి:**నకిరేకల్ పట్టణానికి చెందిన గంజి సాయిరాం తమిళనాడు-చెన్నై నందు గల డాక్టర్ ఎంజీఆర్ ఎడ్యుకేషనల్ అండ్ రిసెర్చ్ ఇనిస్టిట్యూట్ యూనివర్సిటి నందు పి.హెచ్.డి విద్యార్థిగా సోమవారం సాయంత్రం విడుదల చేసిన పలితాల్లో ఎంపికకాబడినందున 'నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం మంగళవారం రోజున నకిరేకల్ పన్నాలగూడెంలోని తన క్యాంప్ కార్యాలయం నందు అభినందించారు. పిజికల్ ఎడ్యుకేషన్ నందు మాస్టర్స్ డిగ్రీ పూర్తి చేసి, పిజికల్ ఎడ్యుకేషన్ విభాగంలో డాక్టర్ ఎంజీఆర్ ఎడ్యుకేషనల్ అండ్ రిసెర్చ్ ఇనిస్టిట్యూట్ యూనివర్సిటి వారు నిర్వహించిన ప్రవేశపరీక్ష మరియు ప్రజంటేషన్ & ఇంటర్వ్యూ నందు ఉత్తమ ప్రతిభ కనబరచి ఎంపిక కావడం మరియు పిజికల్ ఎడ్యుకేషన్ మీద ఉన్న ఆసక్తితో అదే విభాగం నందు ఉన్నత చదువు కొనసాగించడం సంతోషించదగిన విషయం అని ఎమ్మెల్యే తెలిపారు. ఈకార్యక్రమంలో నాయకులు నకిరేకంటి ఏసుపాదం, నరేందర్, సుందర్ తదితరులు పాల్గొన్నారు.



# రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ ను మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్


మార్చి 11: రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ గా బదిలీపై వచ్చిన అంబర్ కిషోర్ ఝూ ఐ.పి.ఎస్., డి.ఐ.జి.ను రామగుండం పోలీస్ కమిషనరేట్ లో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు.

# యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ కు నిధులు మంజూరు కు హర్షం.. మెదక్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హఫీజ్ మోల్సబ్



**మెదక్ ప్రజాబలం ప్రతినిధి:**నియోజకవర్గానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ కి రూ.200కోట్లు నిధులు మంజూరు చేసిన సీఎం రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ మెదక్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హఫీజ్ మోల్సా బ్ కృతజ్ఞతలు చెప్పారు. అదేవిధంగా నిధుల మంజూరుకు కృషి చేసిన మెదక్ ఎంఎల్ఏ మైనం పల్లి రోహిత్ సహకరించిన ఇంచార్జి మంత్రి కొండా సురేఖ, జిల్లా మంత్రి దామోదర్ రాజనర్సింహ కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మేకల రవి, గూడూరి ఆంజనేయులు పాల్గొన్నారు.

# ప్రజావాణి లో గోషామహల్ నియోజకవర్గం సమస్యలపై వినతి పత్రం అందించిన బి.సతీష్‌గౌడ్



GOSHAMAHAL CONSTITUENCY DEVELOPMENT FORUM
Office: 4-7-309, Esamiya Bazar, Hyderabad - 500027, Telangana State

B. SATISH GOUD
CONVENOR
Congress Party Senior Leader
Goshamahal Constituency
Cell: 9885919722 / 9550924104

Date:......................

To
Sri. Anumula Revanth Reddy Garu,
Honourable Chief Minister,
Government of Telangana State,
Hyderabad.

Office of the CHIEF MINISTER — 11 MAR 2025 — Govt. of Telangana, Secrt. Hyderabad

Respected Sir,

Subject :- Goshamahal constituency - 1. Gunfoundry Division 2. Begum Bazar of Jambagh division request for construction of flyover connecting the division.

On behalf of the Goshamahal constituency development forum first of all, we would like to thank you for your efforts for the development of the state.

A few days ago in Goshamahal Constituency, foundation stone of Osmania General Hospital was laid at Goshamahal Stadium. A very good decision is the development of the area. Indirect and direct employment opportunities will also be created and the existing road is likely to be severely disrupted. Another request is to remove the traffic congestion by widening the from M J Market old traffic police station to Begum Bazar Chathri connecting Jambagh Division and begum bazar division. 2.Chadharghat signal from Union Bank of India (Old Andhra Bank) in Gunfoundry Division we have requested that the construction of flyover along with road width should be done to help the development of Goshamahal Constituency. Since last 15 years the development of the constituency is not being seen if the old city turns into a new city, the 6 divisions of the Goshamahal constituency area in a state of disorientation.

Constituency with crores of hopes for the actions taken by the people.

Thanking you

Your's Sincerely
BADDAM SATISH GOUD
Convenor
Goshamahal Constituency Development Forum
Congress Party Senior Leader

Copy to
The Commissioner GHMC
The Collector Hyderabad District.

**గోషామహల్ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి:** మంగళవారంనాడు ప్రజావాణి కార్యక్రమం సందర్బంగా గోషామహల్ నియోజకవర్గం లోని పలు ప్రాంతాలలోని సమస్యలను జీ ఎచ్ ఎమ్ సి కమీషనర్ యలమ్ భర్తీ. గారిని. డిప్యూటీ కమీషనర్ సర్కిల్ 14 గారిని మరియు ట్రాఫిక్ జాయింట్ కమీషనర్ అఫ్ పోలీస్ ట్రాఫిక్ గారిని కలిసి వినతిపత్రం సమర్పించడం జరిగింది.

1.గంఫౌండ్రి డివిజన్ లో ఫుత్ పత్ ల కాబ్జాలను తొలగించి పదాచరులకు ఇబంది కలగకుండా చూడాలని కోరుతూ గంఫౌండ్రి డివిజన్ ఈసమియా బజార్ లో వున్న విక్టరీ ప్లే గ్రౌండ్ ముందు 3 సంవత్సరాలు నుండి ఫుత్ పత్ కబ్జాను ధాని వెనుక వున్న అక్రమ నిర్మాణం లను తొలగించాలని కోరడమైనది.

2.జాంబాగ్ డివిజన్ నోటిఫైడ్ స్లం ప్రభుత్వ స్థలంలో అక్రమ నిర్మణం ను అపి ఆ ప్రాంతంలో ఇండ్లు కోల్పోయే మూసి నిర్వసీతులకు 2 బెడ్ రూమ్ ల నిర్మాణం చేపట్టాలని. మరియు

3. ఓల్డ్ మొజంజహి మార్కెట్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ నుండి బేగం బజార్ ఛత్రి వరకు రోడ్ వెడల్పు చేపట్టి త్వరలో నిర్మాణం చేపట్టే ఉస్మానియా హాస్పిటల్ కు ఎలాంటి ట్రాఫిక్ సమస్య లు లేకుండా ఉండడానికి చర్యలు చెప్పటలని కోరుతూ గౌరవ ముఖ్య మంత్రివర్యులు గారిని కూడా కలిసి రోడ్ వెడల్పు. ఫ్లైఓవర్ నిర్మాణం చెప్పటలని వినతిపత్రం సమర్పింస్తాము తెలుపడం జరిగింది.

4.గంఫౌండ్రి డివిజన్ ఈసమియా బజార్ లో దంపయార్డ్ ప్రాంతంలో బిన్స్ ఏర్పాటు గూర్చి తెలియ చేయడం జరిగింది. ఇ కార్యక్రమం లో బద్దం సతీష్ గౌడ్ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు. నగేష్ గ్రేటర్ హైదరాబాద్ కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్. రాధా క్రిష్ణ గ్రేటర్ హైదరాబాద్ ఎస్ సి సెల్ కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్. చేతన్ కుమార్ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ పాల్గొన్నారు.

# కంటి అద్దాలు అవసరమైన విద్యార్థులకు పంపిణీకి చర్యలు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 11 :** ప్రభుత్వ పాఠశాలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థులలో కంటి అద్దాలు అవసరమైన వారికి పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.మంగళవారం జిల్లా కేంద్రంలోని రాజీవ్నగర్ లో గల కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయంలో 20 మంది విద్యార్థులకు జిల్లా వైద్య-ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ హరీష్ రాజ్, వైద్య అధికారులతో కలిసి కంటి అద్దాలు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలోని 568 పాఠశాలలు ఉండగా ఇందులో 164 రెసిడెన్షియల్ పాఠశాలలలో 8 ఆర్.బి.ఎస్.కె.బృందాల ద్వారా విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి 1 వేయి 274 మంది విద్యార్థులకు కంటి సమస్యలు ఉన్నట్లుగా గుర్తించడం జరిగిందని తెలిపారు. వీరందరికీ కంటి వైద్య నిపుణులు డాక్టర్ యశ్వంత్ రావు, డాక్టర్ చంద్రబాన్, డాక్టర్ శిల్ప శ్రీ, ఆప్తాల్మిక్ అధికారులు శంకర్,భాస్కర్రెడ్డిల ద్వారా ఫిబ్రవరి నెలలో ప్రభుత్వాసుపత్రిలో తిరిగి పరీక్షలు నిర్వహించి అద్దాల కోసం వివరాలు పంపించడం జరిగిందని తెలిపారు.కంటి సమస్యలతో బాధపడుతున్న వారిని బృందాల ద్వారా గుర్తించి కంటి వైద్య నిపుణుల ద్వారా పరీక్షలు చేసి అద్దాలు పంపిణీ చేయడం జరిగిందని, కంటి అద్దాలను తప్పనిసరిగా వినియోగించాలని తెలిపారు.కంటి సమస్యలు రాకుండా ప్రతి ఒక్కరూ ఆహార అలవాట్లు మార్చుకోవాలని,ఏదైనా కంటి సమస్యలు ఉన్నట్లయితే ఆర్.బి.ఎస్.కె. బృందాల ద్వారా గుర్తించి ప్రభుత్వపరంగా చికిత్సలు పొందాలని తెలిపారు. ప్రతి ఆశ్రమ పాఠశాలలు, ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, వాతావరణ మార్పులతో వచ్చే వ్యాధులు, వేసవికాలంలో వడదెబ్బ నుండి తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని, ఓ.ఆర్.ఎస్. ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని తెలిపారు. జిల్లాలోని 1 వేయి 241 మంది విద్యార్థులకు కంటి అద్దాలు అందించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య-ఆరోగ్యశాఖ ఉప వైద్యాధికారి డాక్టర్ అనిత, జిల్లా అంధత్వ నివారణ అధికారి డాక్టర్ యశ్వంతరావు, వైద్యాధికారులు డాక్టర్ ప్రసాద్, డాక్టర్ కృపాబాయి, డాక్టర్ అశోక్, డాక్టర్ శ్వేత, మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, పాఠశాల ప్రిన్సిపల్ స్వప్న, ఉపాధ్యాయులు, వైద్యాధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గవర్నర్ కు ఘన స్వాగతం ములుగు జిల్లాలో కొనసాగుతున్న పర్యటన

**ములుగు ప్రజాబలం ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ములుగు జిల్లా పర్యటన లో భాగంగా మంగళవారం ఉదయం ములుగు జిల్లా కు చేరుకున్నారు. గవర్నర్ రోడ్ మార్గంలో ములుగు జిల్లా కు అండ్ బి గెస్ట్ హౌస్ కు చేరుకున్నరు. రాష్ట్ర గవర్నర్ కు రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఎస్పీ డాక్టర్ పి.శబరిష్, ఐటిడిఏ పి.ఓ. చిత్రా మిశ్రా, డిఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ తదితరులు పూల మొక్కలు అందజేసి సాదర స్వాగతం పలికారు.

# విద్యతో పాటు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ : జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

## అవకాశాలను అందిపుచ్చుకుని విద్యార్థులు చదువులో రాణించాలి

## విద్యార్థులకు కంటి అద్దాలను పంపిణీ చేసిన కలెక్టర్



**రాజన్న సిరిసిల్ల జిల్లా, మార్చి -11(ప్రజాబలం ప్రతినిధి)**ఉత్తమ భోధన అందించడంతో పాటు, విద్యార్థుల ఆరోగ్యం పట్ల రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పేర్కొన్నారు.మంగళవారం సిరిసిల్ల పట్టణంలోని మహాత్మా జ్యోతిబాపూలే బాలికల గురుకుల విద్యాలయాన్ని సందర్శించి, దృష్టి లోపం ఉన్న విద్యార్థులకు కంటి అద్దాలను పంపిణీ చేశారు.జాతీయ అంధత్వ నిర్మూలన కార్యక్రమంలో భాగంగా ఆర్.బి.ఎస్.కె. మొబైల్ హెల్త్ బృందాలు జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లోని విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించగా, జిల్లాలో మొత్తం 2,010 మంది విద్యార్థులు దృష్టి లోపంతో బాధపడుతున్నారని నిర్ధారించారు. ఇందులో ఈరోజు జిల్లా వ్యాప్తంగా 338 కంటి అద్దాలను పంపిణీ చేయడం జరిగిందని, అవసరమైన వారికి శస్త్ర చికిత్సల కోసం హైదరాబాద్ లోని సరోజిని కంటి ఆసుపత్రికి పంపడం జరిగిందని జిల్లా కలెక్టర్ కు జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డా.రజిత వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు తమకు వచ్చే అవకాశాలను సద్వినియోగం చేసుకుని చదువులో ఉన్నతంగా రాణించాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యను అభ్యసిస్తున్న వారి కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించి, మౌలిక సదుపాయాలు కల్పిస్తుందని పేర్కొన్నారు. అనంతరం దృష్టి లోపం ఉన్న విద్యార్థులకు కంటి అద్దాలను అందజేశారు.తదనంతరం విద్యాలయంలోని తరగతి గదులను, కిచెన్, స్టోర్ రూమ్ ను పరిశీలించారు. మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా లేదా అనే వివరాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.ఏమైనా ఇబ్బందులు ఉంటే తనకు తెలియజేయాలని విద్యార్థులకు సూచించారు. ఇంటర్మీడియట్, పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు సన్నద్ధమవుతున్న విద్యార్థులతో మాట్లాడి పరీక్షలు ఎలా రాస్తున్నారు అని అడిగారు. విద్యార్థులతో నిత్యం సాధన చేయించాలని ఉపాధ్యాయులను కలెక్టర్ ఆదేశించారు.కార్యక్రమంలో జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డా.సంపత్, ఆర్.బి.ఎస్.కె. ప్రోగ్రామ్ ఆఫీసర్ డా.నయీం జహా, మెడికల్ ఆఫీసర్ కృష్ణవేణి, తదితరులు ఉన్నారు.

## వివాహ వార్షికోత్సవం సందర్భంగా ముందస్తుగా సేవ చేయడమే భాగ్యంగా విన్నుత శ్రీకారం చుట్టిన తాజా మాజీ సర్పంచ్ బుడ్డ స్వర్ణలత భాగ్యరాజ్. టెన్త్ క్లాస్ స్టూడెంట్స్కు ఎగ్జామ్ ప్యాడ్స్ పంపిణీ.





**దుబ్బాక నియోజకవర్గం మార్చ్ 11 ప్రజాబలం ప్రతినిధి** :-మెదక్ జిల్లాచేగుంట మండలంలో ముఖ్యఅతిథిగా విచ్చేసి స్థానిక తాజా మాజీ సర్పంచ్ బుడ్డ స్వర్ణలతభాగ్యరాజ్ గారు చందాయి పేట గ్రామ ప్రజల ఆశీర్వాదంతోజిల్లా పరిషత్ హై స్కూల్ లో టెన్త్ క్లాస్ స్టూడెంట్స్కు ఎగ్జామ్ ప్యాడ్స్ పంపిణీ చేశారు. విద్యార్థిని విద్యార్థులు ఎగ్జామ్స్ బాగారాసిచందాయిపేటనుజిల్లాలోనిమంచి పేరు తేవాలని ఆకాంక్షిస్తూ టెన్త్ క్లాస్ విద్యార్థుల అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీ. వి. కిషన్ , అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ బుడ్డసంతోషసీనియర్ ఉపాధ్యాయులు అజిత. విట్టల్ రెడ్డి నర్సింలు. సిద్ధి రాములుబంగారయ్య దామోదర్. వీణ, సౌజన్య,స్వప్న, శ్రీనివాస్, రాములు, సలీం,గిరిధర్ ఉపాధ్యాయులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా వ్యవసాయ సాంకేతికత అభివృద్ధికి కేంద్రం చేపట్టిన చర్యలేంటి

### డ్రిప్ ఇరిగేషన్ ప్రోత్సాహక వివరాలేంటి

### లోక్ సభలో ప్రశ్నించిన ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి



**ఖమ్మం ప్రతినిధి మార్చి 11 (ప్రజాబలం)** ఖమ్మం వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా వ్యవసాయ సాంకేతికత అభివృద్ధికి కేంద్రం చేపట్టిన చర్యలేంటి అని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి లోక్ సభలో మంగళవారం ప్రశ్నించారు. డ్రిప్ ఇరిగేషన్ ప్రోత్సాహక వివరాలు, కృషి విజ్ఞాన కేంద్రాలు (కేవీకే) అభివృద్ధి చేయడానికి తీసుకుంటున్న చర్యలు ఏమిటని అడిగారు. దీనికి కేంద్ర వ్యవసాయం, రైతు సంక్షేమ శాఖల సహాయ మంత్రి భగీరధ్ చౌదరి సమాధానమిచ్చారు.

భారత వ్యవసాయ పరిశోధన మండలి, డిపార్ట్మెంట్ ఆఫ్ అగ్రికల్చర్, ఫార్మర్స్ వెల్ఫేర్ (DA&FW) ICAR ద్వారా వాతావరణాన్ని తట్టుకోగల వ్యవసాయ సాంకేతికతలను అభివృద్ధి చేయడానికి మరియు అవుట్-స్కేలింగ్ చేయడానికి ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టింది. తీవ్రమైన వాతావరణ పరిస్థితులను తట్టుకునే పంట రకాలను అభివృద్ధి చేయడం, మారుతున్న వాతావరణానికి అనుగుణంగా సుస్థిర వ్యవసాయం కోసం జాతీయ మిషన్ (NMSA)ని అమలు చేస్తుంది ప్రధాన మంత్రి-రాష్ట్రీయ కృషి వికాస్ యోజన కింద క్రాప్ డైవర్సిఫికేషన్ ప్రోగ్రాం, పంజాబ్ ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలలో ప్రత్యామ్నాయ పంటల విధానానికి చర్యలు చేపడుతున్నాం పొగాకు పండించే రాష్ట్రాలైన ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ తదితర రాష్ట్రాల్లో విస్తరించబడింది.మొత్తం 731 కృషి విజ్ఞాన కేంద్రా (కెవికె) లలో అనేక కార్యక్రమాలు చేపట్టబడ్డాయి NICRA ద్వారా అనేక రాష్ట్రాలు మరియు 5 కేంద్ర పాలిత ప్రాంతాలలో విస్తరించి ఉన్న KVKల ద్వారా ప్రయత్నాలు మరింత ముమ్మరం చేయబడ్డాయి సకాలంలో వ్యవసాయ కార్యకలాపాలను చేపట్టడంలో గ్రామ వాతావరణ ప్రమాద నిర్వహణ కమిటీలు, విత్తన మరియు పశుగ్రాసం బ్యాంకులు మరియు అనుకూల నియామక కేంద్రాలు వంటి గ్రామ స్థాయి సంస్థలను కూడా కలిగి ఉన్నాయి.

# గ్రూప్ 2 పరీక్షల ఫలితాలు విడుదల

**హైదరాబాద్, ప్రజాబలం ప్రతినిధి:మార్చి 11** గ్రూప్ 2 అభ్యర్థుల పరీక్షల ఫలితాలు టీజీపీఎస్సీ మంగళవారం విడుదల చేసింది. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 783 గ్రూప్ 2 పోస్టులు 2024 డిసెంబర్ 15, 16 తేదీలలో పరీక్ష నిర్వహించారు. గ్రూప్ అభ్యర్థుల మార్కులను, జనరల్ ర్యాంకు జాబితాను తాజాగా టీజీపీఎస్సీ ప్రకటించింది. గ్రూప్ 2 పరీక్షకు హాజరైన అభ్యర్థులు అధికారిక వెబ్సైట్లో ఫలితాలు చెక్ చేసుకోవాలని టీజీపీఎస్సీ చైర్మన్ వెంకటేశం సూచించారు. ఎలాంటి హాల్ టికెట్ నెంబర్, పుట్టిన తేదీ వివరాలను ఎంటర్ చేయకుండా అభ్యర్థులు ఫలితాలు చెక్ చేసుకోవచ్చు. గ్రూప్ 2 ఫలితాల కోసం క్లిక్ చేయండి.రిజల్ట్ పేజీ క్లిక్ చేసిన తరువాత ఓపెన్ అయిన పీడీఎఫ్ లో మీ హాల్ టికెట్ నెంబర్ ఎంటర్ చేసి రిజల్ట్ చూసుకోండి. ఒక్కో పేపర్ 150 మార్కులు చొప్పున మొత్తం రెండు రోజులపాటు 4 పేపర్లు నిర్వహించారు. 150 క్వశ్చన్స్ ఉండగా, ఒక్కో ప్రశ్నకు ఒక్కో మార్కు కేటాయించారు. ఇందులో ఎలాంటి నెగటివ్ మార్కింగ్ లేదు. టీజీపీఎస్సీ సోమవారం నాడు గ్రూప్ 1 మెయిన్స్ రాత పరీక్షా ఫలితాలు విడుదల చేసింది. ఫలితాలపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే అభ్యర్థులు రీవెరిఫికేషన్ కోసం దరఖాస్తు చేయాలి. ఆ ప్రాసెస్ పూర్తి అయిన తరువాత 1:2 నిష్పత్తిలో సర్టిఫికెట్ వెరిఫికేషన్ కు ఫలితాలు విడుదల చేయనున్నారు. ఆ ప్రక్రియ సైతం పూర్తయితే గ్రూప్ 2 పోస్టులకు ఎంపికైన వారి తుది జాబితాను టీజీపీఎస్సీ ప్రకటించనుంది. గ్రూప్ 2 ఫలితాలపై అభ్యంతరాలు లాంటివి వస్తే.. అంతా పూర్తిచేసి సర్టిఫికెట్ వెరిఫికేషన్ కోసం మరో రిజల్ట్ విడుదల చేస్తారు. తరువాత గ్రూప్ 2 పోస్టులకు ఎంపికైన వారి తుది జాబితా ప్రకటించనున్నారు. టీజీపీఎస్సీ అధికారిక వెబ్ సైట్తెలంగాణ ఏర్పాటయ్యాక ఒకసారి గ్రూప్ 2 పోస్టులు భర్తీ చేశారు. గత ఏడాది గ్రూప్ 2 నిర్వహించినా పేపర్ల లీకులతో పలు ఎగ్జామ్స్ ఫలితాలు రద్దు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం టీజీపీఎస్సీలో ప్రక్షాళన చేపట్టి గ్రూప్-2 నోటిఫికేషన్ విడుదల చేసింది. గత ఏడాది డిసెంబర్ నెలలో పరీక్ష నిర్వహించి మార్చి 11న మార్కుల వివరాలు, జనరల్ ర్యాంకింగ్స్ రిలీజ్ చేసింది. గ్రూప్ 2 పరీక్ష ద్వారా మున్సిపల్ కమిషనర్, సబ్-రిజిస్ట్రార్, అసిస్టెంట్ రిజిస్ట్రార్, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్, ఏసీటీవో, తహసిల్దార్, మండల పంచాయతీ అధికారి, ప్రొహిబిషన్ ఽ ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్, డిస్ట్రిక్ట్ ప్రొబేషన్ ఆఫీసర్, అసిస్టెంట్ బీసీ డెవలప్మెంట్ ఆఫీసర్, అసిస్టెంట్ డెవలప్మెంట్ ఆఫీసర్, అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్, అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్, అసిస్టెంట్ ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ పోస్టులను భర్తీ చేయనున్నారు.

నెక్స్ట్ గ్రూప్ 3 ఫలితాలు

ఇదివరకే గ్రూప్ 1, గ్రూప్ 2 పరీక్షల మార్కుల జాబితా విడుదల చేసిన టీజీపీఎస్సీ త్వరలో గ్రూప్ 3 ఫలితాలు విడుదల కానున్నాయి. ఈ నెల 20లోపు హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ పోస్టులు, ఎక్స్టెన్షన్ ఆఫీసర్స్ ఎగ్జామ్ మార్కులు, జనరల్ ర్యాంకింగ్స్ వివరాలు టీజీపీఎస్సీ విడుదల చేయనుంది. అభ్యర్థుల నుంచి అభ్యంతరాల ప్రక్రియ కనుక పూర్తయితే సర్టిఫికెట్ వెరిఫికేషన్ కు అభ్యర్థుల జాబితా విడుదల చేస్తారు. ఆ ప్రక్రియ పూర్తయితే ఆయా పోస్టులకు ఎంపికైన అభ్యర్థుల తుది జాబితాను విడుదల చేయనున్నారు.

## ఏపీలో మోడల్ ఎడ్యుకేషన్

విజయవాడ, మార్చి 11 స్పెషల్ నీడ్స్ పిల్లలు ఇంట్లో ఉన్నపుడు తల్లిదండ్రులు అనేక సమస్యలు ఎదుర్కొంటుంటారు, వారి అవసరాలను ఆసరాగా తీసుకొని ప్రైవేటు సంస్థలు కొన్ని రూ.50వేలు కూడా వసూలు చేస్తున్నాయని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి లోకేష్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో యలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ మాట్లాడుతూ... స్పెషల్ నీడ్స్ పిల్లలకు టీచర్ అండ్ స్టూడెంట్ రేషియోను మెయింటైన్ చేయాలని, వారి కాళ్లపై వాళ్లను నిలబట్టడానికి అవకాశం ఏర్పడుతుందన్నారు.ఈ విషయంపై మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం రీహాబిలిటేషన్ కౌన్సిల్ ఏర్పాటుచేసి, 21 రకాల దివ్యాంగుల్లో 9 రకాల వారికి స్పెషల్ ఎడ్యుకేషన్ ఇవ్వాలని నిర్ణయించింది. వీరి కోసం ఏపీలో 679 భవిత సెంటర్లు నిర్వహిస్తున్నాం. ప్రతి సెంటర్ కు ఇద్దరు ఐఈఆర్ ల చొప్పున 1358 మంది టీచర్లు ఉన్నారు. ఈ సెంటర్లలో 41,119 మంది రిజిస్టర్ చేసుకున్నారని' తెలిపారుకేంద్రబడ్జెట్ లో కేటాయించిన నిధుల మేరకు 2025-26కు గాను ప్రతి మున్సిపాలిటీకి ఒక సెంటర్ చొప్పున మరో 125 కొత్త సెంటర్ల కోసం ప్రతిపాదనలు ఉన్నాయని నారా లోకేష్ తెలిపారు. వీటికి 100 శాతం నిధులు మంజూరవుతాయని బలంగా నమ్ముతున్నాం. టీచర్ ? స్టూడెంట్ రేషియో ప్రకారం ప్రైమరీలో 1:10 (10 మంది విద్యార్థులకు ఒక టీచర్), సెకండరీలో 1: 15 (15 మంది విద్యార్థులకు ఒక టీచర్) ఉండాలి. సెకండరీలో ఇంకా రిక్రూట్ మెంట్ చేయాల్సి ఉంది. పిల్లలను, వారి కుటుంబాలను ఆదుకోవాలనే లక్ష్యంతో ఉన్నాం. సభ్యులతో ఒక కమిటీ వేసి కొత్త టెక్నాలజీ, టీచింగ్ పై చర్చించి నిర్ణయం తీసుకుంటామని' మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

# ప్రధానమంత్రి ఇంటర్న్ షిప్ పథకం రెండవ దశ దరఖాస్తులు



**రాజన్న సిరిసిల్ల జిల్లా, మార్చి-11 (ప్రజాబలం ప్రతినిధి)**భారత ప్రభుత్వం, కార్పోరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ అందించే ప్రధానమంత్రి ఇంటర్న్ షిప్ పథకము' రెండవ దశ దరఖాస్తు గడువు ఈనెల 31 వరకు అనగా తేదీ: 31-03-2025 వరకు పొడిగించారు. ఈ సదవకాశాన్ని వినియోగించుకోగలరు.డా.జి. మల్సూర్ పరిశ్రమల శాఖ సంచాలకులు తెలిపారు .ఈ పథకంలోని ముఖ్యాంశాలు ఇంటర్న్ షిప్ కి ఎంపికైన విద్యార్థులకు నెలవారి భత్యం 5000 రూపాయలు, ఒకేసారి 6000 మంజూరు చేయబడతాయి, 12 నెలల ఇంటర్న్ షిప్ కాలవ్యవధిలో కనీసం 6 నెలలు ఉద్యోగ శిక్షణ ఉంటుంది. ఈ ఇంటర్న్ షిప్ ద్వారా వాస్తవ ప్రపంచ అనుభవాన్ని పొందగలుగుతారు , ఉపాధి అవకాశాలను మెరుగుపరచుకుంటారు, ఇప్పటికే దాదాపు 3 లక్షలకు పైగా దరఖాస్తులు సమర్పించబడ్డాయి.ఈ ఇంటర్న్ షిప్ పథకానికి కావలసిన అర్హత ప్రమాణాలు: 21 నుండి 24 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన వారై ఉండాలి. కుటుంబంలో ఎవరూ ప్రభుత్వ ఉద్యోగి ఉండకూడదు, 10%వ్త, 12వ్త%, ఐటిఐ పాలిటెక్నిక్ డిప్లమా, డిగ్రీ పూర్తయి ఉండాలి. గత సంవత్సర కుటుంబ ఆదాయం 8 లక్షల లోపు కలిగి ఉండాలి.

దరఖాస్తు చేయు విధానం: %జూఎఅత్వతీఅంప్త్రఅజూ. ఎఝ. స్త్రశీజ.అఅ% పోర్టల్ సందర్శించి లాగిన్ చేయండి, మీఆసక్తులు ఆధారంగా వివిధ రంగాలలో అవకాశాలను గరిష్టంగా 5 ఇంటర్న్షిప్లను ఎంచుకోండి. క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాత మీ దరఖాస్తులను సమర్పించండి. యువత నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి, వారి భవిష్యత్తును సురక్షితంగా ఉంచుకోవడానికి ఈ సువర్ణ అవకాశాన్ని ఉపయోగించుకోండి.సహాయం కోసం, సంప్రదించండి: 1800 11 6090 (టోల్-ఫ్రీ) లేదా %జూఎఅత్వతీఅంప్త్రఅజూ.ఎఝ.స్త్రశీజ.అఅ% ని సందర్శించండి.ఈ క్రింద అందించిన లింకుల ద్వారా వీడియోల రూపంలో మీరు పూర్తి దరఖాస్తు ప్రక్రియను చాలా వివరంగా పొందవచ్చు:

1. https://www.youtube.com/watch?vRCRUPP wlVo0
2. https://www.youtube.com/watch?vRWrCEpQ6BzNU
3.- https://www.youtube.com/watch?vRtWRODZVbhoE
4.- https://www.youtube.com/watch?vR0VCbbGfEVbA

## తెలంగాణ రాష్ట్ర విద్యుత్ కార్మిక సంఘం నూతన డైరీ ఆవిష్కరణ



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్, మార్చి 11**:తెలంగాణ రాష్ట్ర విద్యుత్ కార్మిక సంఘం (టి.ఆర్.వి.కే.ఎస్) హెచ్ 58 నూతన డైరీ ఆవిష్కరణ కార్యక్రమాన్ని రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ మూషిక నరసయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా మంచిర్యాల సర్కిల్ సూపరింటెంట్ ఇంజనీర్ గంగాధర్, మంచిర్యాల డి.ఇ కైసర్, ఏ డి ఇ లు పాల్గొని డైరీ, క్యాలెండర్, టేబుల్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అతిథులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ అశోక్ రావు, అసిస్టెంట్ సెక్రటరీ సిహెచ్ లక్ష్మణ్, రీజినల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ విజయ్, మంచిర్యాల జిల్లా గౌరవ అధ్యక్షుడు కొంక శ్రీనివాస్, మంచిర్యాల రీజినల్ ప్రెసిడెంట్ కొదురుపాక శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ్ ఆనంద్, రీజినల్ ట్రెజర్. సుధాకర్, మంచిర్యాల డివిజన్ ప్రెసిడెంట్ బి. దామోదర రాజు, మంచిర్యాల డివిజన్ సెక్రటరీ వినోద్, మంచిర్యాల డివిజన్ ట్రెజర్ కృష్ణ, మంచిర్యాల డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పులేటి నరేష్, సెక్రెటరీ మంచిర్యాల సబ్ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉస్మాన్, రూరల్ సబ్ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఓ శ్రీనివాస్, బెల్లంపల్లి డివిజన్ ప్రెసిడెంట్ జాల తిరుపతి, బెల్లంపల్లి డివిజన్ సెక్రెటరీ పైడాకుల తిరుపతి, బెల్లంపల్లి డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం మహేశ్వర్ రెడ్డి, సబ్ డివిజన్ వర్కింగ్ ఆర్గనైజర్ పన్యాల రాజయ్య, సబ్ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆఫీస్ ఖాన్, సబ్ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ జావాజీ మహేష్, మెరుగు మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## టి.ఆర్.వి.కె.ఎస్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీగా ముష్కే నరసయ్య



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ మార్చి 11:**తెలంగాణ రాష్ట్ర విద్యుత్ కార్మిక సంఘం (హెచ్ 58). రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా ముస్కే నరసయ్యను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ముస్కే నరసయ్య మాట్లాడుతూ కార్మికుల సమస్యల పట్ల కార్మికుల హక్కుల కొరకు పోరాటంలో తాను ముందుంటానని ఏలాంటి సమస్య ఉన్న కార్మికుల పక్షాన వెంటే ఉంటానని అన్నారు. నాపై నమ్మకంతో నాకు ఇచ్చిన బాధ్యతను యూనియన్ అభివృద్ధి కొరకు నా వంతుగా పాటుపడతానని అన్నారు. రాష్ట్ర నాయకత్వానికి జిల్లా నాయకత్వానికి డివిజన్ నాయకులు రీజనల్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంచిర్యాలలోని స్నేహ ఫంక్షన్ హాల్లో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎన్నికైన నరసయ్య యూనియన్ నాయకులు శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర విద్యుత్ కార్మిక సంఘం హెచ్ 58 రాష్ట్ర డివిజన్ రీజనల్ నాయకులు పాల్గొన్నారు.

## బేటి బచావో బేటి పడావో ఆశ నోడల్ పర్సన్స్ కు అవగాహన కార్యక్రమం



**రాజన్న సిరిసిల్ల జిల్లా, మార్చి-11 (ప్రజాబలం ప్రతినిధి)**రాజన్న సిరిసిల్ల జిల్లా మంగళవారం రోజున జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్.రజిత ఆధ్వర్యంలో (పీసీపీ ఎన్ డి టి )గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం చట్టరీత్యా నేరం అనే కార్యక్రమం లో భాగంగా బేటి బచావో బేటి పడావో ఆశ నోడల్ పర్సన్స్ కు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయనైనది. ఈ కార్యక్రమం ఉద్దేశించి కౌమార దశలో ఉన్న పిల్లలకు వారి యొక్క ఆరోగ్యం, శారీరక ఎదుగుదల, మానసిక ఆరోగ్యంపై మరియు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి గ్రూప్ మీటింగ్స్ ద్వారా పిల్లలకు, పెద్దలకు అవగాహన కల్పించాలని. ఈ సందర్భంగా ఆశ నోడల్ పర్సన్స్ కు సూచిస్తూ ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డెమో రాజ్ కుమార్, సిహెచ్ ఓ శాంత, హెచ్ ఈ బాలయ్య, డీడియం కార్తీక్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సూపర్వైజర్లు పాల్గొన్నారు.



## పోసానికి బెయిల్ మంజూరు

కర్నూలు సినీ నటుడు పోసాని కృష్ణమురళికి కర్నూలు కోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఆదోని కేసుకు సంబంధించి న్యాయస్థానం ఈ బెయిల్ ఇచ్చింది. ఇప్పటివరకు ఆయనకు మూడు కేసుల్లో బెయిల్ లభించింది. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి లోకేశ్పై అనుచిత వ్యాఖ్యలు చేశారన్న ఆరోపణలతో పోసానిని పోలీసులు అరెస్ట్ చేసి జైలుకు పంపిన విషయం తెలిసిందే.

## రామగుండం పోలీస్ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన ఐపిఎస్ అంబర్ కిషోర్ ఝా




**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 11 :** రామగుండం పోలీస్ కమిషనరేట్ నూతన కమిషనర్ గా అంబర్ కిషోర్ ఝా ఐపిఎస్., డిఐజి గారు ఈరోజు బాధ్యతలు స్వీకరించారు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు రామగుండం పోలీస్ కమిషనరేట్ కమీషనర్ గా బాధ్యతలు చేపట్టిన శ్రీ అంబర్ కిషోర్ ఝా ఐపిఎస్.,డి ఐ జి పోలీస్ కమీషనరేట్ చేరుకొని సాయుధ పోలీసులు వందనం స్వీకరించారు. అనంతరం పోలీస్ కమిషనరేట్ కార్యాలయమునకు చేరుకున్న నూతన పోలీస్ కమిషనర్ గారు పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్.,ఐజినుండి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్ ఐపిఎస్.పెద్దపల్లి డీసీపీ కర్ణాకర్ మరియు పోలీస్ కమిషనరేట్ కు చెందిన ఇతర పోలీస్ అధికారులు నూతన పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా గారిని మర్యాదపూర్వకంగా కలుసుకోని పుష్పగుచ్చాలను అందజేసి అభినందనలు తెలియజేసారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ...రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం 24 గంటల పాటు పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. సత్ప్రవర్తన, మంచి నడవడిక కలిగిన వారికీ, ప్రజలకు ఫ్రెండ్లీ పోలీసింగ్ అమలు చేయడంతోపాటు చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తాము.నూతన టెక్నాలజీని నేరాల నియంత్రణకు కృషి చేస్తాము.ల్యాండ్ మాఫియా,డ్రగ్స్,గంజాయి రవాణా పట్ల ఉక్కు పాదం మోపుతాం.కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జోన్ ల ప్రజల సహకారంతో ముందుకెళ్తాము.పోలీస్ స్టేషన్లకు వచ్చే ప్రజల సమస్యలను త్వరిత గతిన పరిష్కరిస్తూ,చట్ట పరిది లో కామన్ మెన్ కు న్యాయం జరిగేలా చూస్తామని , ఏవైన ఇబ్బందులు ఎదురైతే నేరుగా అందుబాటులో వున్న డీసీపీలతో పాటు తనను కూడా నేరుగా కలువ వచ్చని వారికీ అండగా పనిచేస్తాం అన్నారు.2009 ఐపిఎస్ బ్యాచ్ కు చెందిన అంబర్ కిషోర్ ఝా 2011 లో మొదటగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎ.ఎస్పీగాను 2012 వరంగల్ ఓఎస్ డి గా, అదనపు ఎస్పీగా పనిచేయడంతో పాటు 2014లో వరంగల్ ఎస్పీగా పనిచేసి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం భద్రాద్రి కొత్తగూడెం తొలి ఎస్పీగా బాధ్యతలు చేపట్టారు. అలాగే 2018లో హైదరాబాద్ సౌత్ జోన్ డిసిపిగాను ఇదే సంవత్సరంలో కేంద్ర సర్వీసుల్లో విధులు నిర్వహించారు.గతేడాది ఫిబ్రవరిలో డీఐజీగా పదోన్నతి పొంది రాచకొండ జాయింట్ సీపీగా పనిచేశారు.అనంతరం వరంగల్ సీపీగా పనిచేశారు. ప్రస్తుతం రామగుండం పోలీస్ కమీషనర్ గా నియమించబడ్డారు.నూతన సిపిని మర్యాదపూర్వకంగా అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి. రాజు,మంచిర్యాల డీసీపీ ఏ.భాస్కర్ ఐపిఎస్., పెద్దపల్లి డీసీపీ పి . కరుణకార్ , పెద్దపల్లి, మంచిర్యాల జోన్ ఎసిపిలు, ఇన్స్పెక్టర్లు,ఏ ఆర్ ఏసీపీ లు,ఆర్.ఐలు ఇతర విభాగాలకు చెందిన అధికారులు సిబ్బంది ఉన్నారు.

## జోగిపేట సివిల్ కోర్టులో జాతీయ లోక్ అదాలత్ 446 కేసుల పరిష్కారం



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి, మార్చి 11,( ప్రజాబలం )** అందోల్ జోగిపేట, జాతీయ న్యాయ అధికారి, సేవా సంస్థ ఆదేశం మేరకు, నిర్వహించిన, జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో, సంగారెడ్డి జిల్లా, జోగిపేట సివిల్ కోర్టులో న్యాయమూర్తి ధనలక్ష్మి, ఆధ్వర్యంలో, ఇరువర్గాల ఒప్పందంతో, 446, కేసుల పరిష్కారం జరిగిందని, కోర్టు అధికారులు తెలిపారు, జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో, భార్యాభర్తల, భూతగదాల, చెక్ బౌన్స్, సివిల్ కేసులు, పోలీస్ కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల పరిష్కారం జరిగిందని, ఇరువార్గాల ఒప్పందంతో అంగీకరించిన వారికి, న్యాయమూర్తి ధనలక్ష్మి,ఒప్పంద ధ్రువపత్రాలు అందజేశారు, జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో, న్యాయవాదులు, ఎస్, కృష్ణారెడ్డి, ఎస్, నారాయణరెడ్డి, అల్లే శ్రీకాంత్. వర్మ. వెంకటకృష్ణ, మల్లేశం, షేంషేర్ బేగ్, తదితరులు పాల్గొన్నారు.

## గడ్డం రమేష్ కు గౌరవ డాక్టరేట్ ప్రధానం



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ మార్చి 11** ప్రముఖ సీనియర్ కళాకారుడు ఫిమేల్ వాయిస్ సింగర్ గడ్డం రమేష్ కు గుడ్ న్యూస్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ (యు ఎస్ ఏ) గౌరవ డాక్టరేట్ ప్రధానం చేశారు. గడ్డం రమేష్ అందరిలా కాకుండా ప్రాథమిక విద్య స్థాయినుండి ఆడ గొంతుతో పాటలు పాడుతూ జానకమ్మ, సుశీలమ్మ, చిత్రను అనుకరిస్తూ పాటలు పాడేవాడు. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఎన్నో ప్రోగ్రామ్స్ ద్వారా ప్రజలని అలరింప చేస్తూ పలు సేవకార్యక్రమ్మాల్లో తన వంతు సహాయ సహకారాలను అందిస్తన్నందుకుగాను వారి ప్రతిభను గుర్తించి గుడ్ న్యూస్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ న్యూయార్క్ యు ఎస్ ఏ యూనివర్సిటీ ఆధ్వర్యంలో హైదరాబాద్ గన్ ఫౌండ్రీ సూర్య లేక్స్ కాంప్లెక్స్ లో నిర్వహించిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక శాఖ సారధి చైర్మన్ శ్రీమతి వెన్నెల, యూనివర్సిటీ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్ మిస్ యూనివర్స్ సృజన ల చేతులమీదుగా గడ్డం రమేష్ కు గౌరవ డాక్టరేటు ప్రధానం చేశారు. వారికి డాక్టరేట్ రావడం పట్ల కళాకారులు ఆయనకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ గౌరవ డాక్టరేట్ రావడం చాలా సంతోషంగా ఉందని, అలాగే సమాజంలో నాకు మరింత బాధ్యత పెరిగిందన్నారు. కళాకారుడుగా జీవించడం బ్రతకడం నా అదృష్టం అన్నారు.

## లిఫ్ట్ ప్రమాదంలో తోట గంగారామ్



**రాజన్న సిరిసిల్ల జిల్లా మార్చి 11 (ప్రజాబలం సిరిసిల్ల నియోజకవర్గం ప్రతినిధి)** 17వ పోలిస్ బెటాలియన్ సర్దాపూర్ లో కమాండెంట్ గా విధులు నిర్వర్తిస్తున్న తోట గంగారామ్ ప్రమాదవశాత్తు లిఫ్ట్ ప్రమాదంలో సోమవారం రోజున మరణించారు.ప్రమాదవశాత్తు మరణించిన 17 వ బెటాలియన్ కమాండెంట్ గంగారామ్ పార్థివదేహానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించిన జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఏఎస్పి చంద్రయ్య , డిఎస్పి చంద్రశేఖరరెడ్డి 1 వ బెటాలియన్ కమాండెంట్ మురళీకృష్ణ, 3వ బెటాలియన్ కామండెంట్ జమీల్ ఫాష 17వ బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ సాంబశివరావు, రాందాస్,బెటాలియన్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆ ఆలోచన లేదు

**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి: మార్చి 11** తెలంగాణలోని పాలమూరు- రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించే అంశంపై కేంద్రం క్లారిటీ ఇచ్చింది. పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించడం కేంద్ర ప్రభుత్వ పరిశీలనలోనే లేదని జల శక్తి శాఖ సహాయ మంత్రి రాజు భూషణ్ చౌదరి తెలిపారు. రాజ్యసభలో కాంగ్రెస్ ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ సోమవారం అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి రాజ్ భూషణ్ చౌదరి ఇలా బదులిచ్చారు.

గత ఏడాది ప్రతిపాదన తిప్పి పంపిన కేంద్రం..పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి జాతీయ హోదా కల్పించాలని తెలంగాణ ప్రభుత్వం కేంద్రాన్ని కోరింది. అయితే ఈ ప్రాజెక్టు అంతరాష్ట్ర కృష్ణా జల వివాదం ట్రైబ్యునల్ ప్రతిపాదిత విధివిధానాల్లో చేర్చారు. కనుక నీటి వినియోగంతో ముడిపడి ఉన్న ఈ అంశం కోర్టుల పరిధిలోకి వెళ్ళింది. దాంతో పాలమూరు- రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు లెక్కలు చేపట్టడం వీలు కాదు. ఈ కారణాలతో ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించాలన్న తెలంగాణ ప్రభుత్వ ప్రతిపాదనను 2024 డిసెంబర్ లోనే తిప్పి పంపించాం' అని కేంద్రమంత్రి రాజభూషణ్ చౌదరి స్పష్టం చేశారు.

మూసి భవనాలపై కేంద్రం క్లారిటీ

తెలంగాణ ప్రభుత్వం మూసీ నది ప్రాజెక్టును చేపట్టింది. దాంతో మూసి నది పరివాహక ప్రాంతంలోని చారిత్రక భవనాలతో లోక్సభలో నాగర్కర్నూల్ ఎంపీ మల్లు రవి ప్రశ్న అడిగారు. మూసి పరివాహక ప్రాంతంలోనీ చారిత్రక భవనాలు ఆర్కియా లాజికల్ సర్వే ఆఫ్ ఇండియా పరిధిలో లేవని కేంద్రమంత్రి గజేంద్ర సింగ్ శేఖావత్ స్పష్టం చేశారు. పురానాపూల్, పురాతన ద్వారం, చార్మినార్, కార్వాన్ టోలి మసీదు, బాద్ ఏ సాహి అశుర్ ఖానా, పురానాపూల్ మియా మిస్కు మసీదు, కోటి ఉమెన్స్ కాలేజీ బ్రిటిష్ రెసిడెన్సీలు తెలంగాణ ప్రభుత్వ వారసత్వ విభాగం పరిధిలోకి వస్తాయి' అని కేంద్ర పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ తెలిపారు.

## ఓవర్ స్పీడ్ తో మరో ఇంజినీరింగ్ విద్యార్థి బలి

**రంగారెడ్డి ప్రజాబలం ప్రతినిధి:**అతి వేగం ఒక విద్యార్థి ప్రాణం తీసింది. నార్సింగి మూవీ టవర్ వద్ద ఘటన జరిగింది. కారు విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టింది. కారులో ప్రయాణిస్తున్న ఒక్కరు మృతి చెందారు. ఐదుగురికి తీవ్ర గాయాలు అయ్యాయి. కారులో ప్రయాణిస్తున్న విద్యార్థులంతా సిబిఐటి కళాశాలకు చెందినవారు. బీటెక్ మొదటి సంవత్సరం చదువుతున్నారు. మితిమీరిన వేగమే ప్రమాదానికి కారణం అని పోలీసులు అంటున్నారు. క్షతగాత్రులను చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు. వీరంతా గండిపేట్ కళాశాల నుండి హైదరాబాద్ వెళుతుండగా ప్రమాదం జరిగింది.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com